కవిరాజ్ ఎస్. ఎస్. సేన్ వారి
"సిద్ధ మకరధ్వజ"
ఎల్లప్పుడూ వాడండి.
అకాలమైనవార్ధక్యమును, సర్వరోగములను నివారించుటకు, స్వస్థత చేకూర్చుటకు దక్కినది లేదనికి. దేహముల బలహీనత, నిస్సత్తువ, బుద్ధి మాంద్యం, వివిధ రోగములకు దివ్యౌషధమని చెప్పుచున్నది
కవిరాజ్
ఎస్.ఎస్.సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1,19, లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా-1

ఆంధ్రపత్రిక

300796

RESEARCH CHEMICAL LABORATORIES · MADRAS-4 · BANGALORE-3
ఐరిస్ సిరాలు ఫౌన్ టెన్ కలములకు చాల మంచివి.
రిసర్చ్ కెమికల్ లేబరేటరీస్, మద్రాసు-4, బెంగుళూరు-3.

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 348 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO బుధవారం 26-3-1958 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

ప్రాథమికోపాధ్యాయులజీతాలుకొంత పెంచాలనిప్రభుత్వసంకల్పం

అస్సాం సరిహద్దుపై పక్కన పాకిస్తాన్ సైన్యాల కాల్పులు

రెండురోజులక్రితం జరిగిన ఒడంబడిక ఉల్లంఘన

కరీంగంజ్ (అస్సాం), మార్చి 24: తూర్పు పాకిస్తాన్‌లోని సిల్హెట్ జిల్లాలో భాంగావద్దగల పాకిస్తాన్ సైన్యాలు, అస్సాం సరిహద్దునఒక భారత గ్రామానికి చెందిన బజారు మీద, తపాలా కార్యాలయంమీద నిన్న కాల్పులు సాగించారు.

ఈ కాల్పులకు ప్రజలు భయపడి అదరాబాదరా ఇళ్ళల్లోకి పరుగెత్తుకొని పోయారు.

పాకిస్తాన్ సైనికులు కాలుగంటల సేపు నిర్విరామంగా కాల్పులు జరిపారు. కచార్ (భారత దేశం), సిల్హెట్ (పాకిస్తాన్), యీ రెండు సరిహద్దు జిల్లాల డిప్యూటీ కమిషనర్లు, పోలీసు సూపరింటెండెంట్ల మధ్య నిన్నటి ఒడంబడిక జరిగిన రెండురోజులకే యీ సంఘటన జరిగింది.

మరోచోట కూడా కాల్పులు

ఇక్కడికి 10 మైళ్ళ దూరంలో బాదాపుని పద్దగూడా యీ ఉదయం పాకిస్తానీ సైనికులు, భారత భూభాగంపై కాల్పులు జరిపినట్లు అక్కడినుంచి అందిన మరో వార్తను బట్టి తెలుస్తున్నది. వీటికి ప్రతిగా భారత సైనికులు ఎదురు కాల్పులు సాగించారు. ఇందులో ఎవరైనా మరణించిందీ లేనిది, తెలియటంలేదు.

భారత విమానసంస్థ కొన్న 'వైకౌంట్లు'

పదేళ్లదాకా బాగా పనిచేస్తాయి

న్యూఢిల్లీ, మార్చి 24: ఇండియన్ ఎయిర్ లైన్స్ సంస్థ కొన్న వైకౌంటు విమానాలు పది సంవత్సరాల దాకా బాగా పనిచేస్తాయని, పౌర వైమానిక శాఖమంత్రి శ్రీ హుమాయూన్ కబీర్, లోక్‌సభలో శ్రీ కోయిండిఅల్వా ప్రశ్నకు జవాబు చెప్పారు.

ఉత్పత్తిదారులు అన్ని రకాల విమానాలను ఎగరకుండా, నిలిపివేయవలసిన వార్త పరిశీలించాలని యింకా శ్రీ కబీర్ రాయ్‌కి మంత్రి సలహా ఇచ్చారు.

ఉపయోగించి పాడైన భాగాలు తీసివేసి కొత్తభాగాలను అమర్చుటంతోపాటు, వైకౌంట్ విమానాలను ఆపుచేయాలని, గత జనవరిలో ఉత్పత్తిదారులు తీసుకొన్న నిర్ణయం భారతదేశం కొన్న విమానాలకు వర్తించదని వివరించారు.

మొదటిజట్టు అయిదు వైకౌంట్ విమానాల ఖరీదును పూర్తిగా చెల్లించివేశామనీ, రెండవజట్టు కొన్న అయిదువిమానాలకు, సగం ఖరీదును జమకట్టామనీ శ్రీ కబీర్ వెల్లడించారు.

అమెరికా విమాన ప్రమాదం

12 గురి మృతి

మియామిఫ్లోరిడా, మార్చి 25:— మియామి విమానాశ్రయం నించి పెరూకు బోయే ఒక అమెరికా ప్రయాణీకుల విమానం బయలుదేరిన కొంటలే నిప్పంటుకొని కాలిపోయింది. ఈ ప్రమాదంలో 12 గురు చనిపోయారనీ 12 గురు ప్రాణాలతో బయటపడ్డారనీ తెలుస్తున్నది. ఇది బ్రానిఫ్ విమాన సంస్థకు చెందిన విమానం. చుట్టూ కొన్ని మైళ్ళదూరం వరకు కాలిపోతున్న ఈ విమానం మంటలు కనిపించాయని ఈ విమానం ప్రమాదం కళ్ళారా చూచిన వారు చెప్పారు.

కేంద్రం తన వాటా భరిస్తే త్వరలో అమలు: విద్యామంత్రి ప్రకటన

తెలంగాణా కళాశాలలకు ఇతోధికంగా ధనసహాయం చేయడానికి అంగీకారం

వాల్తేరులో స్నాతకోత్సవమందిరనిర్మాణానికి రు 1 లక్షకేటాయింపు

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

హైదరాబాదు, మార్చి 25: ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల వేతనాలను సాధ్యమైనంత ఎక్కువచెయ్యాలని ప్రభుత్వం అభిలషిస్తోందని ఇవ్వాళ్ళ శాసనసభలో విద్యాశాఖమంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు చెప్పారు. అదనంగా అయ్యే ఖర్చులో తన వాటాను భరించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తే, 1957-58 లో మంజూరుచేసిన అదనపు కరువుభత్యం కాక, 1958-59 లో ప్రాథమిక పాఠశాలలూ, సెకండరీ పాఠశాలల్లోని తక్కువ వేతనాల ఉపాధ్యాయుల వేతనాలను తాత్కాలికంగా కొంత పెంచుదామని రాష్ట్రప్రభుత్వం అనుకుంటోందనికూడా విద్యాశాఖమంత్రి చెప్పారు.

విద్యాశాఖపద్దుల రు 12,08.62,000, పురావస్తుశాఖ పద్దు వరు 8,40,000 మంజూరు చెయ వలసినదిగా సభను కోరుతూ విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు ఇట్లా ప్రకటించారు: "కళాశాలలకు ధనసహాయంఇచ్చేసందర్భంలో ఆంధ్రప్రాంతంలో అమలులో వున్న నిబంధనల సౌకర్యాన్ని తెలంగాణా కళాశాలలకుకూడా వర్తింపచేసే సంగతిని పరిశీలించేందుకు ఒక సంఘాన్ని ప్రభుత్వం నియమించింది. ఆ సంఘం చేసిన సిఫార్సులప్రకారం తెలంగాణాలోని కళాశాలలకు ఇప్పటికంటే ఎక్కువ ధనసహాయం లభిస్తుంది; ఆ సిఫార్సులను ప్రభుత్వంఆమోదించింది. సవరించిన ఈ ధనసహాయ నిబంధనలు 1958 ఏప్రిల్ మొదటితేదీనుంచి అమలులోకి వస్తవి. వాటి ప్రకారం ఆంధ్రప్రాంతంలోని కళాశాలల కూడిరిగానే తెలంగాణాలోని కళాశాలలుగూడా భావనాలూ, సరికరాలవంటివాటికోసమని ప్రభుత్వంనుంచి ధనసహాయం పొందే అవకాశం ఉంటుంది."

వాల్తేరులో స్నాతకోత్సవ మందిరానికి రు 1 లక్ష

"వాల్తేరులో ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ మందిరం నిర్మాణానికి వచ్చేయేటి బడ్జెట్‌లో రు 1 లక్ష కేటాయించాము. ఆ డబ్బును సహాయంగా ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఇస్తాము. అభివనం నిర్మాణానికి మొత్తం రు 5 లక్షలు అవుతుందని అందువ."

వృత్తివిద్యాశిక్షణ

"ఆనంతపురం, కాకినాడలలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో వృత్తివిద్యా శిక్షణ పూర్వతరగతు (ప్రీ ప్రొఫెషనల్ కోర్సెస్)లను ప్రారంభించాలో 120 మంది విద్యార్థులకు ఏర్పాటుచెయ్యాలని ప్రభుత్వం సంకల్పించింది. కాకినాడ ఇంజనీరింగు కళాశాలలో వచ్చేయేడు టెలీ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ శిక్షణకూడా యేర్పాటవుతుంది."

తణుకు పాలిటెక్నిక్

"తణుకులో ఒకటి, పనివారిలో సంస్థల నిర్వహణలో మరొకటి పాలిటెక్నిక్ శిక్షణాకేంద్రాలను ఏర్పాటు చేసే సంగతి ఆలోచనలో ఉన్నది. మచిలీపట్నంలో పాలిటెక్నిక్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసే సంగతిని ప్రభుత్వం శీఘ్రంగా ఆలోచిస్తోంది. వచ్చేయేడు వరంగల్లులో పారిశ్రామిక శిక్షణా కేంద్రం ఒకదానిని ఏర్పాటుచేసే సంకల్పంకూడా ప్రభుత్వానికి ఉన్నది. మొత్తం అన్ని సాంకేతిక విద్యాశిక్షణా కేంద్రాలలోనూ కలిసి శిక్షణపొందే విద్యార్థుల సంఖ్యను ఇంకా 800 దాకా పెంచాలని ప్రభుత్వం అనుకుంటోంది."

పాఠ్యగ్రంథాల ప్రచురణ జాతీయీకరణ

"ప్రారంభిక కృషిగా 1958-59 నుంచీ ప్రాథమిక పాఠశాలల్లోని అయిదవ తరగతి తెలుగువాచకం ప్రచురణను ప్రభుత్వం జాతీయం చేసింది. మూడు విశ్వవిద్యాలయాల ప్రాంతాలలోనూ మూడు కాలాయిదో తరగతి తెలుగు వాచకాలు ఉంటవి. అందుకు ప్రత్యేకంగా నియమించిన గ్రంథకర్తల సంఘాలు మూడు-ఆ వాచకాలను రచించినవి. రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లోని అయిదవతరగతి విద్యార్థుల కోసం మొత్తం రెండులక్షల పదివేల అయిదో తరగతి తెలుగువాచకాలు కర్నూలు

(5 వ పేజీ చూడుడు)

దక్షిణాసకూడా కాంగ్రెసులో సోషలిస్టువర్గాల స్థాపన

--మాలవీయా వెల్లడి

బొంబాయి, మార్చి 24: అఖిల భారత పాయిలో కాంగ్రెసు పక్షాన్ని ఇతోధికంగా కళకళలాడేటం చెయ్యడానికి కాంగ్రెసులో ఏర్పాటు చేసిన సోషలిస్టువర్గం క్రమంగా స్థిరపడుతున్నదని దక్షిణ రాష్ట్రాలలోకూడా కాంగ్రెసులో సోషలిస్టువర్గం బ్యాపకీ తాము కృషిచేయగలమని భారత ప్రభుత్వం గమల, మూసాకాళలో మంత్రి శ్రీ కె. జి. మాలవీయ ఈ వేళ పి. టి. ఐ. విలేఖరితో అన్నారు.

శ్రీ మాలవీయ కాంగ్రెసులో సోషలిస్టు వర్గ స్థాపకులలో ప్రముఖులు

కాంగ్రెసుపక్షం కాలానికి అనుగుణంగా మార్పు చెందకపోతే కాంగ్రెసుపక్షం చెయ్యవలసిన పని. మరొకరు చెయ్యవలసి ఉంటుందని శ్రీ కె. డి. మాలవీయ అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి, భారతప్రభుత్వ ప్రణాళికలశాఖ ఉపమంత్రి శ్రీ యస్. యన్. మిశ్రా, మరికొందరు ఉత్తరప్రదేశ్ పార్లమెంటు సభ్యులు ఈ సోషలిస్టువర్గ స్థాపకులలో ప్రముఖులని తెలుస్తున్నది.

కాంగ్రెసులో ముఖ్యత్వం లేవదీయడం సోషలిస్టువర్గ లక్ష్యంకాదనీ, సోషలిస్టు సమాజ వ్యవస్థ స్థాపనలో పూర్తిగా ప్రజాస్వామ్యకారం పంపాదించడమే, కాంగ్రెసు పక్షాన్ని ఇతోధికంగా కళకళలాడేటంగా చెయ్యడము సోషలిస్టువర్గ లక్ష్యాలనీ శ్రీ మాలవీయ అన్నారు.

సోషలిస్టు సమాజ స్థాపన కాంగ్రెసు పక్షం లక్ష్యమనీ, దినికోసం సోషలిస్టు సమాజ లక్ష్యాలు ఆదరణలో పెట్టటానికి కాంగ్రెసు ఒక నిర్దిష్ట ధోరణిలో పని చెయ్యడం చాలా అవసరమనీ, వచ్చే నెలలో జెమాలాదూన్‌లో సోషలిస్టువర్గం చేటి పక్షస్థలపై ఒక గోష్ఠి ఏర్పాటు చెయ్యగలదనీ ఆయన అన్నారు.

బొంబాయిలోఉన్న రెండు నెలల లోను శ్రీ మాలవీయ ఇక్కడి కొందరు ప్రముఖ కాంగ్రెసు నాయకులను కలుసుకొని, బొంబాయి ప్రాంతంలో సోషలిస్టువర్గ వ్యాప్తికి గురించి చర్చలు సాగించారు. తాము సాగించిన సంప్రతింపులు చాలా ప్రోత్సాహకరంగా ఉన్నాయనీ శ్రీ మాలవీయ అన్నారు.

తాయ్ బియ్యం

బాంకాక్, మార్చి 24: భారతదేశం తిరిగి తాయ్‌లాండ్ నుంచి బియ్యం కొనవచ్చునని, తాయ్‌లాండ్ ఆర్థిక వ్యవహారాలశాఖ ప్రధాన ఉద్యోగి ఒకరు చెప్పారు. భారతదేశం యిక్కడినుంచి బియ్యం తెప్పించుకొని కొన్ని సంవత్సరాలైంది. ఇక్కడి భారతరాయబారి శ్రీ మోహన్ హాల్, సెలవు నుంచి రావలంగా వే. తాయ్ బియ్యం కొనుగోలుకు చర్చలు తీసుకోవచ్చునని, వివరించారు.

ప్రణాళిక సంఘ వైఫల్యం

అనధికార సభ్యుల "అధికార దాహం" అని గాడ్గిల్ విమర్శ

అహమ్మదాబాద్, మార్చి 24: జాతీయ ప్రణాళికా సంఘం ఏమీ సాధించలేకపోవడానికి కారణం ఈసంఘంలోని అనధికార సభ్యుల అధికార దాహమని ప్రముఖ ఆర్థికశాస్త్రవేత్త డాక్టర్ డి. ఆర్. గాడ్గిల్ తెలిపారు.

ప్రభుత్వంతో కలిసి పనిచేయడం దృష్ట్యా ప్రణాళికాసంఘం నిర్వహించవలసిన పాత్రను విశదంగా విమర్శిస్తూ, ప్రణాళికాసంఘం తన విధ్యుక్త కర్తవ్యాల నిర్వహణలో సంపూర్ణంగా విఫలమైందని డా॥ గాడ్గిల్ చెప్పారు.

లాస్కీ రాజకీయశాస్త్ర పరిషత్తు యాజమాన్యావ లాస్కీ స్మారకోపన్యాసం ఇచ్చిన ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఈ పరిస్థితికి బాధ్యులైనవంతత్వరగా దక్కబరచడం పై భారతదేశ భవిష్యత్తు ఆధారపడిఉంది.

"ప్రణాళికాసంఘం పాంకేతికంగాను, ఇతర విభాగాలుగాను తన పరిశీలన చేసినతరువాత ప్రయోజనకరమైన విధంగా వివరాలతో కూడిన ప్రణాళికలను రూపొందించలేక పోయింది; కార్యక్రమాల నిర్వహణకు డబ్బు కేటాయించే విషయంలో తన సిద్ధాంతాలను సైతం రూపొందించలేక పోయింది; పాలనపరి ప్రణాళికలు తయారుచేసి, ఏయే కార్యక్రమాలకు ఎంతిత్చాయ్యేదీ నిర్ణయించి, అభివృద్ధిని పరిశీలించడంలో విఫలమైంది; పక్రమమైన విధానాలు అనుసరించేటట్లు మాడడంలో తన పలహాల నీయలేకపోయింది. కొన్ని సందర్భాల్లో అనుచితమైన తప్పు విధానాలు అనుసరించడానికి కూడా కారణమింది."

ద్వితీయ ప్రణాళిక విషయంలో ప్రణాళికా సంఘానికి సలహా ఇచ్చే సంఘంలో డా॥ గాడ్గిల్ పక్షపాతుడుగా ఉన్నారు. ప్రధానమంత్రి, ఆర్థికమంత్రి కూడా ప్రణాళికా సంఘంనుంచి వైదొలగాలని ఆయన సూచించారు. 55 సంవత్సరాలలోపు వయస్సు గలిగిన వారిని మాత్రమే ప్రణాళికా సంఘంలో సభ్యులుగా నియమించాలని ఆయన సూచించారు.

ప్రణాళికా సంఘం తన అధికారాలకుమించి, సంబంధంలేని విషయాలలో జోక్యం చేసికొనడం ఈ సంఘ వైఫల్యానికి ప్రధాన కారణాలలో ఒకటని కూడా శ్రీ గాడ్గిల్ పేర్కొన్నారు. కేవలం సలహా సంఘంగా మాత్రమే పని చేయవలసిన ప్రణాళికా సంఘం తన పరిధి అధ్వర్యానికి సంబంధించని వ్యవహారాలలో సైతం ప్రభుత్వ నిర్వహణ రూపొందించే సంఘంగా మార్పు చెందిందని ఆయన అన్నారు.

దామోదర ప్రాజెక్టు పని ఖర్చుకు తగ్గట్టుగా లేదు

సరైనపద్ధతి, దూరదృష్టి లోపం: ఖర్చుల తనిఖీసంఘ విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 24: "సరయిన ప్రణాళిక, దూరదృష్టి అనేవి ఉండిఉన్నట్టయితే దామోదరలోయ ప్రాజెక్టు పని ఇప్పటికంటే త్వరగా జరిగిఉండేది; ఖర్చు ఇంత పెరిగి ఉండేదికాదు." అని ప్రభుత్వ ఖర్చుల తనిఖీ సంఘం (పార్లమెంటు ఏర్పాటుచేసినది) లోక్‌సభకు సమర్పించిన మూడవ నివేదికలో సూచించింది.

ఈ ప్రాజెక్టు పనుల ఖర్చులు రు 7925 లక్షలని 1951లో అంచనా వేసి 1957 లో రు 10292 లక్షలకు పెంచారు. కాని, పనులలో ఒక్క వైపా మొదట నిర్ణయించిన లేదీనాటికి పూర్తి కాలేదని ఖర్చుల అజమాయిషీ సంఘం (పబ్లిక్ అకౌంట్స్) నివేదికలో ఉన్నది.

సంఘం నివేదికను ఆ సంఘం అధ్యక్షుడు శ్రీ టి. ఎస్. సింగ్ సభకు అందజేశారు. ఇంత పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం సందర్భంలో ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణం అనుభవంనుంచి కొన్ని గుణపాఠాలు నేర్చుకోవాలని శ్రీ సింగ్ అన్నారు. పని ప్రారంభం కాకముందే అందనాలూ, పథక వివరాలన్నీ—చాలా ముందుగా తయారుకావడం అవసరమన్నారు. అంచనాలను పదే పదే సవరించడంవలనే వాటివల్ల పొగ్గు మొంటుకు ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో గల పెత్తనానికి చెదురు వస్తుందన్నారు.

1954-55, 1955-56 సంవత్సరాలలో దామోదరలోయ ప్రాజెక్టు పనికి అయిన ఖర్చుల ప్రాతిపదికపై ఈ నివేదికను తయారుచేశారు.

వరదను నిరోధించడం, నీటి పారుదల సౌకర్యాలను ఎక్కువ చెయ్యడము, విద్యుచ్ఛక్తిని తయారు చెయ్యడం, ఈ ప్రాజెక్టు లక్ష్యాలు కాగా వరదను నిరోధించే పని లో కొంతమాత్రం ఇంతవరకూ పూర్తి అయినదని నివేదికలో ఉన్నది. ఆ తరువాతి నీటి పారుదల సౌకర్యాలను ఎక్కువ చేసేందుకు ఈ ప్రాజెక్టువల్ల ఒనగూడిన సౌకర్యాన్ని నివేదికలో చర్చించి పని అంతంతమాత్రంగా జరిగిందని చెప్పే వీలు కనిపించదని ఖర్చుల అజమాయిషీ సంఘం తన నివేదికలో అభిప్రాయమిచ్చింది.

దామోదరలోయ ప్రాజెక్టునిర్మాణం చివరిదశలో వున్నా, ఇంతవరకూ జరిగిన ఖర్చుకు తగ్గంతిగా ఉత్పత్తి పెరగలేదని అన్నారు. ప్రాజెక్టు నిర్వహణ మండలి ఖర్చులు తగ్గించేందుకు చేసిన సూచనలను పాటిస్తారని ఈ సంఘం ఆశిస్తోంది.

అటుతరువాతి ప్రాజెక్టు పనులలో కొన్నింటిని పూర్తిచేసే గడువును పొడిగించవన్న సంగతిని ప్రస్తావించి మొదట నిర్ణయించుకునే గడువులోగా పనిని పూర్తిచేయడం సాధ్యంకాకపోతే, ప్రజలకు అవసరంగా అశలు కలిగించే ప్రమాదం లేకుండా అసలు ఫలానా గడువులు పని పూర్తిఅవుతుంది అని ప్రకటించకుండా ఉంటే నే బాగుంటుందని యీ సంఘం సూచించింది.

అన్ని సంగతులను బాగా ఆలోచించిన తరువాతనే దామోదరలోయ ప్రాజెక్టు నిర్వహణ మండలికి సంబంధించిన సమస్యన్ని సమగ్రంగా సవరించవలసినదిగా ప్రభుత్వానికి సూచించారు. ప్రాజెక్టు నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. నిర్మాణం పూర్తిఅయి, నిర్వహణ దశకు వచ్చిన తరువాతనే దీన్ని సవరించే సంగతి వస్తుందన్నారు.

పనికాలాను అమలు జరపడంలో కాలయాపన, ఖర్చులను పెంచివంటి సంగతులను ప్రస్తావించి ఇటువంటి పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం సందర్భంలో మామూలుగా జరిగే చిన్న చిన్న ఆలస్యాల సంగతియే అర్థంచేసుకోవచ్చు గానీ, అత్యవసరంగా కావలసి వచ్చే పరిజ్ఞానం తగినంతగా సమకూర్చుకోక పోవడంవల్ల జరిగే ఆలస్యం మాత్రం క్షంతవ్యం కాదన్నారు.

నిర్మాణం పనిలో డబ్బు దుర్వినియోగమవుతుందని నివారించే సందర్భాలను నివేదికలో ఉపన్యసించారు.

ఎస్కేరకాల వస్తువులు ఎన్నెన్ని కొనాలో ముందు సరిగా తెలుసుకోకుండానే అనవసరంగా చాలా సరంజామా కొన్న సందర్భాలు చాలా కనిపించిన వన్నారు.

అధికారి కార్యకర్తలకు కంట్రాక్టర్లకు ఒప్పందాలు చేసుకోకుండానే పనిని కంట్రాక్టర్లకు ఇంజనీర్లు ఒప్పచెప్పే పద్ధతిని ప్రోత్సహించరాదనీ, అట్లాపనిని ఇవ్వవద్దని పంటనే ఇంజనీర్లకు ఆదేశించ వలసినదిగా నివేదికలో సూచించారు.

కాంచీ-పాట్నా మల్లింపుతోడ్పు నిర్మాణం అందవా పరియిన దవునా కాదా- వమ్మదగినదవునాకాదా అని ఆలోచించకుండా ఆరోడ్డు నిర్మాణం పనికి ప్రాజెక్టు నిర్వహణమండలివారికి గింది.

దానికి అదనంగా రు 1173 వేల ఖర్చుపెట వలసినది. ఈ పనిని లీహోర్లు ప్రభుత్వమే చేయిస్తే ఈ అవసరపడ్డ ఖర్చు వచ్చి ఉండేదికాదని నివేదికలో ఉన్నది. అసలు ఈపని మొదటి అంచనాలను తయారుచేసిన వారి మీదనే ఈ బాధ్యతను పెటవలసినదిగా ఈ సంఘం సూచించింది.

ప్రాజెక్టు నిర్మాణం పని దాదాపు పూర్తికావచ్చింది కనుక దామోదరలోయ ప్రాజెక్టు కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని కలకత్తా నుంచి లోయలో ఒక ప్రాంతానికి తరలించాలి. ప్రధాన కార్యాలయం భవనం నిర్మించేందుకని రాంచీలో కొన్న స్థలాన్ని అమ్మివేయవలసినదిగా కూడా ఈ సంఘం సిఫార్సుచేసింది.

హైదరాబాదులో కేంద్ర ఇంజనీరింగ్ కళాశాల

న్యూఢిల్లీ, మార్చి 24: ప్రాంతానికి రెండు వంతున దేశంలోని నాలుగు ప్రాంతాలలోను ఎనిమిది ఇంజనీరింగ్ కాలేజీలను ఏర్పాటు చేసే కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక పథకాన్ని అఖిల భారత సాంకేతిక విద్యామండలి పరిశీలిస్తుంది. ఈ ఎనిమిదింటిలోను ఒక కాలేజీని హైదరాబాదులో నెలకొల్పుతారు. ఈ మండలి 11 వ సమావేశాన్ని కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి డాక్టర్ మనో మోహన్ దాస్ నేడు ప్రారంభించారు.

దేశంలో సాంకేతిక విద్యాభివృద్ధి ప్రతిపాదనలనుగురించి ఈ మండలి పరిశీలిస్తుంది. దీనిలో భారత ప్రభుత్వ ప్రత్యేక పథకంకూడా ఉంది. ఈ పథకంప్రకారం దక్షిణ ప్రాంతంలో హైదరాబాదు, మంగళూరులలోను, తూర్పు ప్రాంతంలో దుర్గాపూర్, జంషెడ్‌పూర్ లలోను, పశ్చిమ ప్రాంతంలో నాగపూర్, భోపాల్‌లలోను, ఉత్తర ప్రాంతంలో ఢిల్లీ, అలహాబాద్ లలోను నెలకొల్పుతారు. వీటిలో న్యూమెనంతివరకూ దేశంలోని వివిధ ప్రాంతాలలోని విద్యార్థులను చేర్చుకొంటారు. ఈ ఎనిమిదింటిలోను మొత్తం ఏడాదికి రెండువేల మంది వంతున విద్యార్థులను చేర్చుకొంటారు ఈ కాలేజీలు కాకదేశంలో 27 పాలిటెక్నిక్స్‌ను కూడా నెలకొల్పుతారు-వీటిలో 4020 మందికి ప్రవేశం ఉంటుంది ప్రస్తుత ప్రణాళిక వ్యవధిలో సాంకేతిక విద్యకు సంబంధించిన డిగ్రీకోర్సులలో 11 వేల మందికి డిప్లొమా కోర్సులకు 23,700 మందికి అవకాశంకల్పించేందుకువీలుగా ఈ పథకాన్ని రూపొందించారు.

ప్రతి ఇంజనీరింగ్ కళాశాలలోను 250 మందివిద్యార్థులను చేర్చుకొంటారు. పాలిటెక్నిక్స్‌కు సంబంధించి, ఆయా రాష్ట్రాలలోని పరిస్థితిని బట్టి నిర్ణయం జరుగుతుంది.

ఈసమావేశాన్ని ప్రారంభిస్తూ సాంకేతిక విద్యలో ఈ సంవత్సరం సాధించిన ఫలితాలను ఉపమంత్రి వివరించారు. ప్రస్తుతంఉన్న 19 కాలేజీలలోను ఏర్పాటు పాలిటెక్నిక్స్‌లోను అమలు చేయదలచిన అభివృద్ధి పథకం వల్ల డిగ్రీ కోర్సులలో 2585 మందికీ, డిప్లొమాకోర్సులలో 4885 మందికీ అధికంగా ప్రవేశం ఉంటుందన్నారు.

16 గురు ప్రయాణికులతో భారతవిమానం అదృశ్యం

న్యూఢిల్లీ, మార్చి 24: భారతవిమాన సంస్థకు సంబంధించిన ఒక డకోటా విమానం సంగతి ఏమైనదీ తెలియలేదు. ఈ వేళ ఒంటిగంట కిది ప్రయాణం నుంచి అదృశ్యమైపోయి బయలుదేరింది. దీనిని వెదకడానికి భారత విమానసంస్థకు సంబంధించిన రెండు విమానాలు, నేపాల్ రాజు మహేంద్రకు సంబంధించిన మరొక విమానము బయలుదేరివెళ్లాయి ఇవి దక్షిణ నేపాల్ ప్రాంతాలలో అరణ్యాలలో డకోటా విమానం కోసం అన్వేషణను ప్రారంభించాయి.

ఈ విమానంలో 16 గురు ప్రయాణీకులున్నారు. ఈ వేళ పాయంత్రం 5 గంటలదాకా ఇది భాట్మాండూ చేరుకోలేదు. ప్రమాదం జరిగి ఈ విమానము భాట్మాండూ చేరుకోవడానికి 25 నిమిషాలు చాలును.

కేవలం కూడా ఈ విమానం కోసము అన్వేషణ ఇలాగే కొనసాగుతుందని ఢిల్లీలో విమాన యాత్రానికి సంబంధించిన సంస్థ అధికారు లీవేళ రాత్రి ప్రకటించారు.

ఈ అన్వేషణలో శీఘ్రదానికి భారత విమానసంస్థకు సంబంధించిన ఇంకొక విమానం కేవు ఉదయానికి భాట్మాండూ వెళ్ళుతున్నది.

కనబడని డకోటా విమానం 10 నిమిషాలలో భాట్మాండు చేరుకోవే సమయం వరకు, దాని సంకేతాలు భాట్మాండులో వినిపించాయి. అటుపిమ్మట మరి డకోటా సంకేతాలు వినిపించలేదు.

సరిగా ఆ సమయంలో అది సమారు 5 వేల అడుగుల మీదలు గి వేల అడుగుల వరకు ఎగుల పర్వత శిఖరాల పై భాగంలో ప్రయాణం చేస్తున్నది.

నేపాల్‌లో పెద్ద వర్షాలు అధికారులు చేసిన మీద అన్వేషణ సాగించడ

(5 వ పేజీ చూడుడు)

నిరాయుధసమస్య

కమ్యూనిస్టులు మనస్ఫూర్తిగా చర్చిస్తేనే సాధ్యమని డల్లెస్

వాషింగ్టన్, మార్చి 24: ఆయుధీకరణను పరిమితిలోనికి తీసుకువచ్చేందుకు, ఉద్రేక పరిస్థితికి కారణాలయ్యే ప్రాథమిక రాజకీయ సమస్యల పరిష్కారానికీ అమెరికా కృషి చేస్తోందని సెనేట్ విదేశాంగవ్యవహార సంఘం ఎదుట శ్రీ ఐసెన్‌హోవర్ విదేశ సహాయ కార్యక్రమాన్ని సమర్థిస్తూ అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డల్లెస్ తెలిపారు. ఈ లక్ష్యాలవల్ల కమ్యూనిస్టులు మనస్ఫూర్తిగా సంప్రదింపులు జరిపితే అభివృద్ధిని సాధించవచ్చునని, ఇందువల్ల ఆయుధ నిర్మాణంపై ఖర్చును చాలావరకు తగ్గించవచ్చునని కూడా ఆయన అన్నారు.

అమెరికా వ్యాపారంలో సూర్యాస్తమయం ఏర్పడి, దేశంలో చేయవలసింది ఎంతో ఉన్న ప్రస్తుత పరిస్థితులలో విదేశాలకు సహాయం పేరిట డబ్బును ధారబోయడం జరుగుతోందని విమర్శ బయలుదేరిందనీ, కాని ఇది 'ధారపోసే' కార్యక్రమం కాక, తిమిదేశాలకి అవసరమైన శాంతి, అవసరాలు పరిరక్షణకు చేస్తున్న జాతీయత్యాగంలో అత్యంత ప్రధానమైన భాగమనీ శ్రీ డల్లెస్ అన్నారు.

"ఈ సహాయ కార్యక్రమాన్ని విడనాడితే కోటాది ప్రజలుగల సమారు 12 దేశాలను కమ్యూనిజానికి అప్పగించవలసివస్తుంది. మన జాతీయ భద్రతకు, శాంతికి ప్రధానమైన స్థావరాలను వదలుకోవలసి వస్తుంది; అమెరికా, ఇతర దేశాల ఆర్థికంలోని అత్యంత ప్రధాన ద్రవ్యపాదన మార్గాలను, మన శ్రేయస్సు ఆధారపడి ఉన్న వాణిజ్యాన్నీ కోల్పోవలసివస్తుంది" అన్నారు డల్లెస్.

దేశంలో అదనంగా రోడ్లు, పాఠశాలలు, ప్రాజక్టులు మొదలైన వాటి అవసరం ఉన్నదికాని మనకు శాంతి స్వాతంత్ర్యాలు కలిగేందుకుఅవకాశం ఇచ్చే స్వేచ్ఛా ప్రపంచాన్ని నిర్లక్ష్యంగా చూస్తే మనకు కలిగేలాభం అతి స్వల్పంగాను, నష్టం అధికంగాను ఉంటుందన్నారాయన.

వచ్చే జూలైనుండి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరంలో విశేషమైన, ఆకస్మిక సహాయాలని మొత్తం ఐసెన్‌హోవర్ 3,942,100,000 డాలర్లు కోరారు. ఈ సహాయం లేకపోతే శాంతికి భంగం కలుగుతుందనీ, కమ్యూనిస్టులు అమెరికాను చుట్టుముట్టుతారనీ శ్రీ డల్లెస్ అన్నారు. దురాక్రమణను ప్రతిఘటించడం మాత్రమే కాక, ప్రపంచం అంతటా రక్షణ ఆర్థిక, రాజకీయ ఎత్తులను కూడా అమెరికా ఎదుర్కోవలసి ఉందన్నారు. పలు పరాజయాలలో మి ప్రజలలో సహకరించడం, వారి ఆర్థికాభివృద్ధి, స్వాతంత్ర్య కాంక్షలను

(4 వ పేజీ చూడుడు)

సుమత్రాలో పోరాటం

పిమెటాంగ్ సియంతర్ ప్రభుత్వ సైన్యాల కైవసం

సింగపూర్, మార్చి 24: పిమెటాంగ్ సియంతర్ చుట్టూ తీవ్రమైన పోరాటం సాగుతున్నదని తిరుగుబాటు దారులకు చెందిన పాడాంగ్ రేడియో నేడు ప్రకటించినది.

పిమెటాంగ్ సియంతర్ పట్టణాన్ని తన సైన్యాలు వశపరచుకొని దక్షిణ దిశగా చాలాదూరం పురోగమించిన దని ఇండోనీసియా ప్రభుత్వం ప్రకటించినది.

కేంద్ర సుమత్రా తూర్పు ప్రాంతంలో జరిగిన యుద్ధంలో ప్రభుత్వ సైనికులు 200 మంది హతులైనారని, తిరుగుబాటు దారులు 50 మంది మాత్రమే మృతిచెందారని కూడా పాడాంగ్ రేడియో ప్రకటించినది.

తిరుగుబాటుదారుల పరిస్థితి 'నిరాశమంగా' ఉన్నదని ఇండోనీసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాందియో చెప్పారు. ఆయన ప్రకటనను ఇండోనీసియా రేడియో ప్రసారంచేసినది.

తిరుగుబాటు దారుల అసత్య ప్రచారానికి కేంద్ర సుమత్రా ప్రజలుకాని, విదేశాలుకాని మోసపోలేదని కూడా డాక్టరు సుబాందియో చెప్పారు.

ప్రభుత్వ సైన్యాలకు ఖైదీలుగా చిక్కిన తిరుగుబాటుదారులు చాల నిరుత్సాహంగా ఉన్నారని, ఏలక్ష్యం కొరకు పోరాడుతున్నారో వారికి తెలియదని కేంద్ర ప్రభుత్వ పదాతి బలాధికారుల ప్రతినిధి ఒకరు చెప్పారు.

పాడాంగ్ నుంచి విదేశీయులను ఇతర ప్రాంతాలకు పంపివేయడానికి తిరుగుబాటు దారుల ప్రభుత్వం, ఇండోనీసియా రెడ్‌క్రాస్ ప్రతినిధివర్గం ఏర్పాటు చేశారని పాడాంగ్ రేడియో బల్లడించినది.

"వ్యాపారస్తులుగా సింగపూర్ లో ప్రవేశించి, తిరువాత యుద్ధం గురించి ప్రచారాలు చేసే వారిపై సింగపూర్ ప్రభుత్వం కర్రలు జరపా"లని సింగపూర్ లోని ఇండోనీసియన్ కౌన్సిల్ జనరల్ శ్రీ అహ్మద్ సటవగారా ఈ రోజున పత్రికా విలేఖరులలో చెప్పారు.

తాటస్థ్యం వహిస్తున్నట్లు సింగపూర్ ప్రభుత్వంచేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ "సింగపూర్ ప్రభుత్వ వైఖరి గురించి మాట్లాడేటప్పుడు 'తాటస్థ్యం' అనేమాటను ఉపయోగించ వనికూడా అయిన అన్నారు.

సుమత్రా తూర్పు సముద్రతీరం వైపు లోపా, పాకాన్ బ్రహ్మాలకు మధ్యగా బాగాన్ సియాపియాపి పట్టణ ప్రభుత్వ సైన్యాలు దిగి ముందుకు చొచ్చుకొని వస్తున్నట్లు పాడాంగ్ రేడియో నేటిరాత్రి ప్రకటించినది.

నూనె సంస్థలు

జకార్తా, మార్చి 24: ప్రభుత్వ సైన్యాలు ఈ నెలలో తిరిగి వశపరచుకొన్న కేంద్రసుమత్రాపట్టణం పాకాన్ బ్రహ్మా చుట్టూ ఉన్న నూనె గనులలో అమెరికనుల యాజమాన్యంలో ఉన్న కాల్‌టెక్స్, స్టాన్‌డర్డ్ వాక్యూమ్ నూనె సంస్థలు తిరిగి నూనె ఉత్పత్తి ప్రారంభించినవని ఇండోనీసియా ప్రభుత్వం నేడు వెల్లడి చేసినది.

ఆ రెండు సంస్థలు ఆ ప్రాంతం నుంచి క్రిందటి ఆదివారం నాటలలో నూనె సరఫరా చేసినవని కూడా ప్రభుత్వం ప్రకటించినది.

తిరుగుబాటుదారుల కతిమ్మి కాల్పుల మూలంగా ప్రభుత్వ సాగరబలానికి చెందిన రెండు యుద్ధ నౌకలు మునిగిపోయినవంటూ విదేశాల రేడియో కేంద్రాలు చేసిన ప్రకటనలను నౌకాబలాధికారులు ఈ రోజున ఖండించారు.

కేరళలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం

విశ్వ విద్యాలయ సెనెట్ ఎన్నికలో

త్రివేండ్రం, మార్చి 24: త్రివేండ్రం జిల్లా పంచాయతీ సభ్యుల నియోజకవర్గంనుంచి కేరళ విశ్వ విద్యాలయ సెనెట్‌కు జరిగిన ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ టి. బాలకృష్ణమీనన్, ఒక కమ్యూనిస్టు అభ్యర్థిని, యింకా అనేక మంది స్వతంత్రులను ఓడించారు.

శ్రీ బాలకృష్ణమీనన్‌కు 465 వోట్లు రాగా, కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ రామన్ పట్టి వారియర్‌కు 141 వోట్లు వచ్చాయి.

రాష్ట్ర వార్తలు

కర్నూలు

జనాబ్ అబుల్ హాక్ మృతికి సంతాప సూచకంగా ఈ నెల 16-వ సభ జరిగింది. శ్రీయుతులు సి. యం. రామయ్య, ఉప్పెపల్లి గిడయ్య, యస్. రాములింగయ్య, యం. హుసేనప్ప, మహబూబ్‌ఖాన్ ప్రసంగించారు.

* * *

శ్రీ పలకటూరి నారాయణ మృతికి సంతాపసూచకంగా ఈ నెల 14 వ తేదీన శాలలన్నీ మూసివేశారు. బహిరంగ సభలో శ్రీయుతులు యం. శేషన్న, పైడికొండల గంగాధరరావు, కనికి మల్లప్ప, ఎ. సి. రంగన్న, ఎ. హుసేన్ప్ప మాట్లాడారు.

విజయవాడ

గోదావరీ కళ్ అధ్యాపకుల బాలల దినోత్సవం జరిగింది. అటల పోటీలు నిర్వహించారు. యం. సత్యనారాయణ క్లబ్ లక్ష్యాలు తెలిపారు. శ్రీమతి వసంత రామకృష్ణ బహుమతులు పంచారు. శ్రీ నందిలాల్ పరీక్షిత్ వందన మర్పించారు.

శ్రీ పాట్టిశ్రీరాములు జయంత్యుత్సవం ఆంధ్రప్రదేశ్ హోమియో వైద్యసంఘ ఆధ్వర్యాన జరిగింది. శ్రీ ఫణిభూషణరావు అధ్యక్షతవహించారు. శ్రీయుతులు తుర్లపాటి వెంకటకుటుంబరావు, కె. వేమనరెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రసంగించారు. శ్రీ బి. మారినారాయణ వందన మర్పించారు.

* * *

శ్రీ పలకటూరి నారాయణ సంతాప సభ శ్రీ కవిరాజమోహన్ అధ్యక్షతన జరిగినది. శ్రీయుతులు పి. దేవకాంతే, యం. యస్. చక్రవర్తి, ఎ. నాగభూషణం, శ్రీ రాం నారాయణాచార్యులు మాట్లాడారు. శ్రీ కె. వి. దుర్గారావు వందనమర్పించారు.

నెల్లూరు

శ్రీ పాట్టి శ్రీరాములు జయంతి సభలో శ్రీయుతులు అప్పల అంజనేయులు పి. పెందలయ్య, ప్రసాదరావు, మాట్లాడారు.

రాజమండ్రి

శ్రీ పలకటూరి నారాయణ మృతికి సంతాపసూచకంగా 14 తేదీన శాలలు మూసివేశారు. శ్రీ పొన్నాడ వెంట్రావు అధ్యక్షతన వహించారు. శ్రీయుతులు ముచ్చిపల్లి నారాయణ గొల్ల పదాశివరావు, తాడిమళ్ళ రాజారావు, చామకూర శ్రీనివాసరావు, మద్దూరు జగన్నాథం, కొరుపాడ అప్పలస్వామి, కొరుపోలు ముత్యాలు, ఏడిద బంగారయ్య, కోదూరి గౌరీనాథం, అలజంగి రామకృష్ణ, ప్రసంగించారు. శ్రీ పి. పోతురాజు పద్యాలు పఠించారు.

మంగళగిరి

జిల్లా యాత్రిక సంఘ ఆధ్వర్యాన శ్రీ కాల సంకర్షణీయ మహా మృత్యుంజయ రుద్రయాగము ముగిసినది. గీతాపారాయణాలు, హరికథా కాలక్షేపాలు, అన్నదానం, జరిగినవి. శ్రీ సత్యసందర్శనానందయోగి ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

* * *

శ్రీ పలకటూరి నారాయణ సంతాప సభ శ్రీ కాండ ఆదిశేషు అధ్యక్షతన జరిగింది. శ్రీ అన్నం ఆదినారాయణ ప్రభృతులుపన్యసించారు.

* * *

ఆంధ్రరాష్ట్ర సహకార సంఘ మంగళగిరి కేంద్రం చేనేత పారిశ్రామికుల సంఘ సర్వసభ్య సమావేశం యిటీవల శ్రీ జొన్నాడుల పటాభిరామయ్య అధ్యక్షతన జరిగినది. ఈ దినుప కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షులు శ్రీ పెండెం నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు శ్రీ గుద్దంటి భద్రయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ సోనుల వెంకటేశ్వరరావు, కోశాధికారి శ్రీ అవ్వారి కృష్ణమూర్తి, కార్యవర్గ సభ్యులు, శ్రీయుతులు, బిట్రా రామకృష్ణ, శిరందాసు వెంకటేశ్వర్లు, కేశినం ప్రకాశరావు, పి. గోపాలం, పి. చిన్నప్ప.

కొడాలి

మండల కాంగ్రెసు సంఘం ఈ నెల 16-వ సమావేశమై ఏప్రిల్ నుంచి కొడాలికి జాతీయ విస్తరణ కేంద్రం ప్రారంభించాలనీ, కోరుతూ తీర్మానించారు.

భీమవరం

శ్రీ. వి. శ్రీ కారుమూరి వరసింహమూర్తి చిత్రపటాన్ని శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఈ నెల 16-వ తారీఖు, బియ్యం, వర్తక సంఘ భవనంలో ఆవిష్కరించారు. శ్రీ కమ్మిలి అప్పారావు అధ్యక్షతన వహించారు. శ్రీ చెరుకువాడ వెంకట సుబ్బారావు, శ్రీ మద్దిసుదర్శనం ప్రసంగిస్తూ శ్రీ నరసింహమూర్తి ప్రతిభా విశేషాలను పంస్మరించారు. శ్రీ సుంకర ముసలయ్య వందన మర్పించారు.

అలుగురాజుపాలెం

ప్రాథమిక పాఠశాల భవనానికి శ్రీ ఆనవోలు కృష్ణవర్ధనరావు శంకుస్థాపన చేశారు. శ్రీ కొప్పురి వెంకయ్య భవన నిర్మాణానికి గ్రామస్థులు సహకారం అర్థించారు. శ్రీ ఎం. వెంకటేశ్వర్లు వందనమర్పించారు.

పెడన

శ్రీ పాట్టి శ్రీరాముల జయంతి ఈ నెల 16 న జరిగింది. శ్రీయుతులు వీరాకోటయ్య, బి. బసవయ్య, ఎర్రాకోటి శ్వరరావు, లక్ష్మీ పెరుమాళు, మహమ్మద్ హుస్సేన్, మాట్లాడారు.

కడప

జాతీయ ముస్లిం కాశ్మీర్ సంఘటన ఈ నెల 9 న ఏర్పాటయింది. అధ్యక్షులు: జనాబ్ మహమ్మద్ అజంతుల్లా, ఉపాధ్యక్షులు: యస్. ఫకీరుద్దీన్‌గారు, కార్యదర్శి: యస్. బాషా మొహిద్దీన్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం, సభ్యులు: యస్. యస్. గౌసమియా, యస్. మస్తాన్, సి. ఆర్. రజాక్, యస్. కె. బాషా, వి. అబుల్ కరీం పాషాబ్, యస్. మహమ్మద్ హుస్సేన్, కాసుమియా, సి. యస్. రసూల్, సి. ఎ. రసూల్, యస్. ఎ. పఠాన్ గారలు.

బాపట్ల

కోటరీబ్ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులు: శ్రీ కె. సత్యనారాయణ, ఉపాధ్యక్షులు: శ్రీ పి. సుబ్రహ్మణ్యం, కార్యదర్శి: శ్రీ కె. బి. శర్మ, సహాయకార్యదర్శి: శ్రీ పెలగుండి దక్షిణామూర్తి, కోశాధికారి: శ్రీ యం. వి. రామమూర్తి, సభ్యులు: శ్రీయుతులు పి. వెంకటేశ్వరావు, యం. రామేశం, వి. నారాయణరావు.

బందరు

అభ్యుదయ నాట్యమండలి వారు హాస్యనటుడు శ్రీ కె. ల్లా కుల రంగారావును సన్మానించారు. సన్మానసభకు శ్రీ పి. వెంకటేశ్వర్లు అధ్యక్షతవహించారు. శ్రీ రంగారావుకు అభ్యుదయ నాట్యమండలివారు సువర్ణ పతకమును, రజతపాత్రను, కాశ్మీరు శాలువను బహూకరించారు. అభినందనలు, కళాకారులు, నాటక సమాజముల వారు శ్రీ రంగారావుగారికి శుభాకాంక్షలు చదివారు.

శ్రీ వి. రామారావు, కె. వి. యస్. శాస్త్రి, విడియాల చంద్రశేఖరరావు, శ్రీమతి రాధాబాయిగార్లు, శ్రీ రంగారావుగారి ఏకపాత్రాభినయం గూర్చి ప్రసంగించారు. సన్మాన పభాంతరం కుమారి సుశీల బృందం గానసభ చేశారు.

కల్యాణదుర్గం

విజయకళా సమితి ఆధ్వర్యాన సారస్వతసభ జరిగింది. శ్రీ బెళ్లారి శ్రీనివాసమూర్తి అధ్యక్షతన వహించారు. దైవప్రార్థనానంతరం సంపత్ రాఘవాచార్యులు గారిని బెళ్ళారివారు పరిచయంచేస్తూ, ఆటు ప్రాచీనసాహిత్యంలో ఇటు నవ్యసాహిత్యంలో మూడు సిద్ధహస్తులనీ, రాయలసీమలోని ప్రసిద్ధాంధ్ర కవయితలు కొద్దిమందిలో సంపత్తుగారొక్కరనీ, ఉన్నారు. శ్రీ సంపత్తు ఉపన్యసిస్తూ, నుడికారాలు పొమెతలు సేకరించే నిమిత్తం తమ్ము ఆంధ్రప్రభుత్వం ప్రత్యేకోద్యోగిగా నియమించిందనీ, ఆంధ్రదేశం జాల్లుమూలలూ పర్యటనం చేస్తున్నామనీ తెలియపరచారు. శ్రీ రత్నగిరి పద్మనాభన్ వందన సమర్పణం చేశారు.

యలమంచిలి

రైల్వేస్టేషనుకు నూతనముగా నెల కొల్పిన విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం 15 ఉదయం మండలి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆకెళ్ళ శ్రీహరి జరిపారు. వేదోక్తంగా పూజలుచేశారు.

మన్యప్రాంతాలలో కుటీర పరిశ్రమలు

చర్ల ఐ. ఎల్. టి. డి. కార్మికుల వినతి

చర్ల, మార్చి 20: మన్యప్రాంతాలలో నిరుద్యోగులుగా ఉన్న కార్మికులకు పనులు కల్పించేవిధి తిం కుటీర పరిశ్రమలను నెలకొల్పాలనీ, వైద్య, విద్యాసౌకర్యాలు ఇతోధికంగా లభింపచెయ్యాలనీ ఐ. ఎల్. టి. డి. కంపెనీ కార్మికసంఘం ఇటీవల ప్రభుత్వాన్ని కోరింది.

నుహాసభకు శ్రీ జి. ఎస్. బాలాజీదాసు అధ్యక్షత వహించారు. కాదన సభ్యుడు శ్రీ మహమ్మద్ తవాకిల్ ప్రారంభోపన్యాసం చేశారు. సభాధ్యక్షుడు తమప్రసంగంలో ఆంధ్రప్రాంతంలో కనీసం ఒక్క పిగరెట్లు ఫ్యాక్టరీ అయినా లేకపోవటంవల్ల ఉత్పత్తి అయిన పొగాకంతా ఎగుమతి చేయవలసి వస్తోందనీ, రైతులు తమ సరుకుకు తగిన విక్రయ వసతులు లేక నష్టపోవలసి వస్తోందనీ చెప్పారు. కంపెనీలో పనిచేసే కార్మికులంతా తమ హక్కులను రక్షించుకోవటంతో పాటు ప్రజల సమస్యలపై శ్రద్ధచూపాలనీ ఆయన సలహా చెప్పారు. శ్రీ టి. వి. ఆర్. చంద్రం మాట్లాడుతూ ద్వితీయ ప్రణాళికలో మన్యప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలకు అధిక ప్రాముఖ్యం ఇవ్వటం అవసరమన్నారు. సంఘ కార్యదర్శి శ్రీ బి. చంద్రరావు వార్షిక నివేదిక సమర్పించారు.

నూతన కార్యవర్గానికి శ్రీ బి. చంద్రరావు అధ్యక్షుడుగాను, శ్రీ బి. ఎస్. రామయ్య కార్యదర్శిగాను, శ్రీమతి బి. సీతమ్మ కోశాధికారిణిగాను ఎన్నికయ్యారు. (స్వ. వి.)

కందిమల్లయ పల్లెలో గురుపూజ,

కందిమల్లయ పల్లె, మార్చి 22: వచ్చేనెల 26 నుండి 31 వరకు శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన గురుపూజా ఉత్సవాలు వేదాంతి ఉపన్యాసాలు, భజన కాలక్షేపాలు ఇక్కడి మఠంలో జరుగుతాయని శ్రీ డి. పోతులూరయ్యాచార్యులు తెలుపుతున్నారు.

భద్రాద్రి రాముని కల్యాణోత్సవం

టిక్కెట్టు పెట్టాలని నిర్ణయం

భద్రాచలం, మార్చి 22: శ్రీరామనవమి ఉత్సవాలకు దేశం నలుమూలల నుంచీ వచ్చే యాత్రీకులకు కల్యాణ మండపంలో ప్రవేశం కల్పించటానికి టిక్కెట్టు పెట్టాలని ఆలయ నిర్వహణ సంఘం నిశ్చయించింది.

కల్యాణమండపం ప్రాంతంలో రెండు వరుసలలో యాత్రీకులు నిల్చు నేందుకు అవకాశం కల్పించి, మొదటి వరుసలో నిల్చునేవారిపద్ద టిక్కెట్టు ఒకటింటికి రు 10 చొప్పువా, రెండవ వరుసలో నిల్చునేవారిపద్ద రు 5 చొప్పున వసూలు చెయ్యాలనీ, ఈ విధంగా వసూలైన ధనాన్ని ఆలయ అభివృద్ధికి వినియోగించాలనీ సంఘం తీర్మానించింది. పై రెండు వరుసలలో కాక, బయట నుంచు సేవారు అసలు డబ్బు చెల్లింద వసరంలేదు.

ఖమ్మం మెట్టుజిల్లా కలెక్టరు శ్రీ ధర్మరాజ్ (ఆలయ నిర్వహణసంఘం అధ్యక్షుడు), శ్రీయుతులు కె. వి. ఎస్. నూర్యనారాయణ, టి. వి. జి. ఆర్. కృష్ణమూర్తి, ఎస్. వి. వి. నరసింహం, కె. జనార్దనం ప్రభృతులతో కలసి కల్యాణమండపం ప్రాంతంలోని ఏర్పాటను తిలకించారు.

ఉత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డికూడా వస్తారని తెలిసింది. (స్వ. వి.)

భద్రాచలంవద్ద బీడీ ఫ్యాక్టరీ

ఐ. ఎల్. టి. డి. కార్మిక సంఘం కోరిక

భద్రాచలం, మార్చి 18: ఈ ప్రాంతంలో నిరుద్యోగుల సంఖ్యను తగ్గించటానికి బీడీ ఫ్యాక్టరీ ఒకటి, అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ ఒకటి నెలకొల్పాలని పట్టణ ఐ. ఎల్. టి. డి. కార్మిక సంఘం నిన్న సమావేశమై ప్రభుత్వాన్ని అర్థించింది.

సమావేశానికి కాసనసభ సభ్యుడు శ్రీ మహమ్మద్ తవాకిల్ అధ్యక్షతవహించారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ వి. సుబ్బారావు సభికులకు స్వాగతం చెప్పారు. కార్యదర్శి ఐ. ఎల్. టి. డి. కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ జి. ఎస్. బాలాజీదాసు, కొత్తగూడెం గని కార్మిక నాయకుడు శ్రీ పి. సత్యనారాయణ ప్రత్యేక ఆహ్వానంపై వచ్చారు. శ్రీ వి. చంద్రరావు, కార్మికులు ఎదుర్కొనవలసివస్తున్న సమస్యలను వివరించారు.

కొగాకు పరిశ్రమలోపనిచేసే స్త్రీలు సంవత్సరంలో 10 మాసాలు నిరుద్యోగులుగా ఉండవలసి వస్తున్నందున ఎనిమిది సంక్షేమ శాఖ ద్వారా చేతివృత్తులను కల్పించాలనీ, పొగాకు పండించే రైతులకు ఆర్థిక సహాయం చేయటంతో పాటు మిగిలిపోయిన పొగాకును విక్రయించుకోగలిగే పద్ధతులు చెయ్యాలని, కూనవరం - వెంకటాపురం రోడ్డుకు అడ్డంగా వారే వాగులపై వంతెనలు నిర్మించాలనీ సమావేశం విజ్ఞప్తిచేసింది. పొగాకు పరిశ్రమలో పనిచేసే కార్మికులకు మన్యప్రాంత భత్యం ఇప్పించాలనీ, సంవత్సరంలో కొద్దికాలం (సీజనులో) పనిచేసే కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ పథకాన్ని కలిగించాలనీ, మన్యప్రాంతంలో పుల్లరి పనులు రద్దుచెయ్యాలనీ, హరిజనులకు ఇండ్లస్థలాలు మంజూరు చెయ్యాలనీకూడా తీర్మానించటమైనది.

సంఘ నూతన కార్యవర్గానికి శ్రీ తవాకిల్ అధ్యక్షుడుగాను, శ్రీ జి. దాసీదు ఉపాధ్యక్షుడుగాను, శ్రీ వి. చంద్రరావు కార్యదర్శిగాను, శ్రీమతి జి. వరలక్ష్మి కోశాధికారిణిగాను మరో 21 మంది సభ్యులుగాను ఎన్నికయ్యారు.

సమావేశానికి కాసన సభ్యులు శ్రీ మతి వాణీరమణారావు సందేశం పంపారు.

గోపాల పట్నం హత్యానేరం

ముద్దాయిలకు జీవితఖైదు

యలమంచిలి, మార్చి 21: గోపాలపట్టణం గ్రామంలో గత ఆగస్టు 5 న తిగుమలరాజు, ఉప్పాకరాజు దంతులూరి అప్పలరాజు, లను హత్యచేసిన నేరానికి శింధుడు అనే ముద్దాయికి యావజ్జీవఖైదు విధిస్తూ జిల్లా సెషన్సు జడ్జి తీర్పునిచ్చారు. ముద్దాయి కుమారుడు రెండవనిందితుడు అయిన కొండలరాయుడును విడుదల చేశారు.

జగన్నాథపురంలో గత సంవత్సరం 25 న కొప్పన రామయ్యమ్మ అనే స్త్రీని హత్యచేసిన నేరానికి ముద్దాయి నానే పల్లి బాబ్జికి యావజ్జీవఖైదు విధించారు. రెండవ నిందితుడు కొప్పాన కొండయ్యను విడుదలచేశారు. (స్వ. వి.)

భీమవరంలో కలరా:7 గురి మరణం

భీమవరం, మార్చి 21: పట్టణంలో కలరా వ్యాధి 20 మందికి సోకగా 7 గురు మరణించారు. మశూచి కూడా కొందరికి సోకుతున్నది. (స్వ. వి.)

బర్మానుంచి తెప్పించిన బియ్యం

అమ్మకంలో ప్రభుత్వానికి రు. 8 కొట్లు నష్టం

న్యూఢిల్లీ, మార్చి 24: బర్మానుంచి దిగుమతి చేసుకున్న బియ్యాన్ని తక్కువ ధరలకు అమ్మివేయడంవల్ల ప్రభుత్వానికి రు. 8 కోట్లు నష్టం వచ్చిందని ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ ఈ వేళ లోక్ సభలో శ్రీ డి. సి. శర్మప్రశ్నకు సమాధానంగా తెల్పారు.

1956-57 లోను, 57-58 లోను కలిపి భారతప్రభుత్వం బర్మానుంచి 827 వేల టన్నుల బియ్యం దిగుమతి చేసుకున్నది. ఈ సరుకులో 685 వేల టన్నులు అప్పటికే అమ్మివేయటం జరిగింది.

శ్రీయుతులు మహావీర్ త్యాగి, ఎన్. జి. రంగా, సేఠ్ గోవింద్ దాస్ వేసిన మరికొన్ని ప్రశ్నలకు ఆహారశాఖా మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ సమాధానాలు చెబుతూ, ఐదు సంవత్సరాల వ్యవధిలో బర్మానుంచి 20 లక్షల టన్నుల బియ్యం తెప్పించుకోటానికి ఏర్పాట్లు జరిగాయనీ, ఇతర దేశాలలో కంటే తక్కువ ధరలకు ఈ సరుకు లభిస్తోందనీ చెప్పారు.

మాస్కో నగరంలో శ్రీ హామర్ షెల్డ్

కృష్చేవ్‌తో సంప్రదింపులు

మాస్కో, మార్చి 24: పోలియుట్ కమ్యూనిస్టు పార్టీకార్యదర్శి శ్రీ నికితా క్రుష్చేవ్‌తో సమితి కార్యదర్శి శ్రీ హామర్ షెల్డ్ నేడు గంటన్నరకు పైగా సంప్రదింపులు జరిపారు. శ్రీ క్రుష్చేవ్‌తో మాట్లాడిన విషయాలను గురించి పత్రికా ప్రతినిధులకు బల్లడించేందుకు ఆయన నిరాకరించారు. ఈ సంప్రదింపు. అనంతరం సంయుక్త ప్రకటన వెలువడుతుందా అన్న ప్రశ్నకు వెలువడదని శ్రీ హామర్ షెల్డ్ సమాధానం ఇచ్చారు. రేపటి తమ కార్యక్రమం కూడా తమకు తెలియదన్నారాయన. ఈ రాత్రి బోల్షోయ్ నృత్యరూపక ప్రదర్శనాన్ని సమితి కార్యదర్శి చూస్తారు.

ప్రత్తిఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

మిస్సాజ్, మార్చి 24: ఇక్కడి ఒక ప్రత్తిఫ్యాక్టరీలో రాత్రి ఒంటిగంట ప్రాంతంలో బ్రహ్మాండమైన అగ్ని ప్రమాదం సంభవించింది: ఢిల్లీ, రోటక్, హిస్సార్ నుంచి అగ్నిమాపక దళాలువచ్చి యీ మంటలను ఆర్పివేయటానికి కృషిసాగిస్తున్నాయి. జనవనం సంభవించినట్లు లేదుగాని, గుటలుగుటలుగాఉన్న బోలెడంత ప్రత్తి కాలిపోయింది.

ప్రమాద కారణము, ఏమైందీ, ఎంత నష్టము సంభవించిందీ యింకా తెలియలేదు.

దేశంలో దాదాపు 110 పట్టణాలపేర్ల మార్పు

న్యూఢిల్లీ, మార్చి 24: పట్టణాల పేర్లు మార్చడానికి 1958 ఆగస్టులో నిశ్చయించిన తరువాత ఇంతవరకు దేశంలో దాదాపు 110 పట్టణాలపేర్లు మార్చడం జరిగినదని నేడు ఇక్కడి అధికారిత్యా ప్రకటించారు.

ఆయా రాష్ట్రాలలో పేర్లు మార్చిన పట్టణాలసంఖ్య ఈ దిగువ సూచించిన విధంగా ఉన్నది:

ఉత్తర ప్రదేశ్—29. మద్రాసు—15. ఆంధ్రప్రదేశ్—9. మైసూరు—9. పశ్చిమ బెంగాల్—4. బీహార్—1. ఒరిస్సా—1. పంజాబ్—16. మధ్య ప్రదేశ్—11. రాజస్థాన్—9. బొంబాయి—4. అస్సాం—2. హిమాచల్ ప్రదేశ్—1.

వాటిలో సుప్రసిద్ధమైన పట్టణాలు ఇవి (ప్రాంతపేర్లు బ్రాకెట్టులో ఉన్నవి): విశాఖపట్టణం (వైజాగపటాం). గ్వాలియర్ (గర్ద్). తిరుచిరాపల్లి (టిచినోపాలి). చిత్రదుర్గ (చితల్ దుర్గ్) కృష్ణగిర్ (దేవోరియా). తంజావూరు (టాన్‌జోర్). చితోర్‌ఘర్ (చితోర్). జామ్‌నగర్ (నవనగర్). వారణాసి (కాశీ). కాన్‌పూర్ (కానపూర్).

పట్టణాలపేర్లు మార్చడంలో ఆయా పట్టణాలకు పూర్వం ఉన్న ప్రాముఖ్యం పోయిన తరువాత వాడుకలోంచి పోయిన పాత్రపేరు పునరుద్ధరించాలనే సూత్రాన్ని అనుసరించడం జరిగినది. ఉదాహరణకు ప్రాచీన పట్టణమైన గంధర్వపూర్ భిధిలాలపై నిర్మించిన 'గంధావల్' గ్రామానికి ఆ ప్రాంత పేరు పెట్టమని మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి భారత ప్రభుత్వం సూచించినది.

ప్రజలకు సుపరిచితమైన పేర్లు మార్చకూడదనే సూత్రాన్ని కూడా ప్రభుత్వం పాటించినది.

చారిత్రకమైన పట్టణాల పేర్లు భావదృష్ట్యాకాని, ఇతర కారణాల చేతకాని బాధ్యమైనంతవరకు మార్చకుండా దూడడానికి ప్రభుత్వం ప్రయత్నించినది.

బొంబాయి మార్కెటు

బొంబాయి, మార్చి 25:

కండి 100 తులాలు	194-13-0
బంగారం తులం	111-10-0
సవరను	71-12-0

ఆకాశవాణి

గురువారం, మార్చి 27

హైదరాబాద్

(405.4 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్ 7 తె. వా. 7-15 పి. గోపాలకృష్ణ 5 7-45 క. వా. 8 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీత పాఠం 8-45 ప్రాంతీయ సుగమ్ సంగీత్.

మ॥ 12-30 లాగ్రీ 12-50 మ. వా. 1 మహిళా మండలి (మద్రాసునుంచి రిలే) 1-30 వాద్య సంగీతం 1-50 తె. వా. 2 సుగమ్ సంగీత్ 2-10 ఉ. వా. 2-20 సుగమ్ సంగీత్.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 గ్రామసీమ 7 తె. వా. 7-15 గ్రామసీమ 7-30 రాజాజీ కథాకథలు: ప్రసంగం 7-45 రాగం తానం పల్లవి 8-30 ఆకాశవాణి వార్తాసమీక్ష (ఆంగ్లం) 8-40 ఆంధ్రప్రదేశ్ జానపదగీతాలు (హైదరాబాదునుంచి రిలే) 8-45 విరామ సంగీతం 9 ఆం. వా. 9-15 శిల్పాధికారం (ఆంగ్ల ప్రసంగం) 9.30 సాంఘికాభివృద్ధి పథకాలు: రూపకం (హైదరాబాదునుంచి రిలే) 10 పి. వి. వి. జానారాయణస్వామి 10-30 వాతావరణసూచన ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

(819.1, మీటర్లు)

ఉ॥ 6-30 స్వాగతం 6-55 కార్యక్రమవివరణ (తమిళం) 7 తుదిప్పాడల్ గళ్ 7-10 విరామసంగీతం 7-15 తమిళ వా 7-30 యం. యస్. లక్ష్మి

మ॥ 1 మహిళామండలి 1-30 గీతమంజరి 1-40 హిందీ వా 1-50 గీతమాలిక 2 తమిళ్ వా

సా॥ 5-30 ఎస్. కె. దొరస్వామి పిళ్ళై: నాదస్వరం 6-05 ప్రాంతీయ వార్తలు (తమిళం) 6-15 ఎం. ఎస్. లక్ష్మి 6-45 ఎం. ఆర్. మీనాక్షి సుందరం 7-15 తి. వా. 7-30 తమిళ ప్రసంగం 7-40 విభవి 8-30 ఆకాశవాణి రికార్డులు 8-40 విభవి 8-45 రాగప్రదర్శిని 9-30 అఖిలభారత రూపకకార్యక్రమం (తమిళం) 10 ఎభవి 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)

(211.8, 41.82 మీటర్లు)

ఉ॥ 6-50 ఎభవి 7 తె. వా. 7-15 వాద్యసంగీతం 7-30 ఎభవి 8 ఆం. వా.

(211.8, 81.28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 ప్రసారసమాప్తి 1 గీతమాలిక 1-30 ఆం. వా. 1-40 గీతమంజరి 1-50 తె. వా.

(211.8, 49.80 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానికప్రకటనలు 6 ఆం. వా. 6-5 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థులకార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 జంట్రసమ్మేళనం 7-45 రాగం, తానం, పల్లవి, 8 ఎస్. రాజం 8-30 ఆకాశవాణి వార్తాసమీక్ష (ఆంగ్లం) 8-40 ఆంధ్రప్రదేశ్ జానపదగీతాలు (హైదరాబాదునుంచి రిలే) 8-45 విరామ సంగీతం 9 ఆం. వా. 9-15 శిల్పాధికారం (ఆంగ్ల ప్రసంగం) 9.30 సాంఘికాభివృద్ధి పథకాలు: రూపకం (హైదరాబాదునుంచి రిలే) 10 పి. వి. వి. జానారాయణస్వామి 10-30 వాతావరణసూచన ప్రసారసమాప్తి.

గుంటూరుజిల్లా రెడ్డిమహాజన సంఘం

టెక్కలి, మార్చి 20: గంజాం జిల్లా రెడ్డిమహాజనసంఘ సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ బి. ఎం. రెడ్డి అధ్యక్షతను జరిగింది.

సమావేశానికి ధర్మపురం, బరంపురం, ఇచ్ఛాపురం, సోంపేట, టెక్కలి తాలూకాలనుంచి దాదాపు 500 మంది ప్రతినిధులు హాజరయ్యారు. శ్రీయుతులు ఎ. నీలాద్రిరావురెడ్డి, పి. సింహాద్రిరెడ్డి, బి. కృష్ణారెడ్డి, ఎ. రామరాజారెడ్డి మొదలైనవారు ప్రసంగించారు.

గత 30 ఏళ్ళుగా "గంజాం జిల్లా రెడ్డి మహాజనసంఘం"గా వ్యవహరిస్తున్న ఈ సంఘాన్ని ఇకమీదట "గంజాం-శ్రీకాకుళం జిల్లాల రెడ్డిమహాజనపుర్య

తెలంగాణా ప్రాంతంలో మోటారుబండ్లపై పన్ను

ఆంధ్రలోఉన్న స్థాయికి ఎక్కువ చెయ్యాలని ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, మార్చి 25: ఆంధ్రప్రాంతంలోని పన్నుల స్థాయికి పెంచడానికి వీలుగా తెలంగాణా ప్రాంతంలో మోటారుబండ్లపై పన్ను ఎక్కువచెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించిందని శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి నిన్న చెప్పారు.

తెలంగాణాలో ఇప్పుడు అమలులో ఉన్న మోటారుబండ్ల పన్నులతోపోల్చితే ఆంధ్రప్రాంతంలోనిపన్నులు చాలా ఎక్కువ అని శ్రీ వి. విశ్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి వివరించారు. ఈ రెండు ప్రాంతాలలోనూ రెండు రకాల ప్రకారం మోటారుబండ్లపై పన్నులు వసూలు చేస్తున్నారు. ఆ రకాల సమన్వయం జరిగేదాకా ఈ తేడా అనులలో ఉంటుంది.

రోడ్డు రవాణాశాఖ రు 1475 వేలు లాభం

1956 నవంబరు మొదటి తేదినుంచి 1957 మార్చి ఆఖరుదాకా ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాశాఖకు రు 14,75,409 నికరలాభం వచ్చిందని శ్రీ వి. కూర్మయ్య ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు. 1956-57 లో మోటారుబండ్ల పన్ను పద్దున ఆంధ్రప్రాంతంలో రు 81,21,9[illegible] అవిభక్త హైదరాబాదు రాష్ట్రంలో రు 12,50,700 ఆదాయం వచ్చిందన్నారు.

నారాయణ్ ఖేడ్ నుంచి హైదరాబాదుకు ఇప్పుడున్న బస్సులు ప్రయాణీకుల అవసరాలకు చాలడంలేదు. కనుక ఆ మార్గంలో ఇంకొన్ని బస్సులను నడిపించే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా అని శ్రీ కొంతయ్య అడుగగా ఆ మార్గంలో రోడ్డు రవాణాశాఖ ఆధ్వర్యాన ఇప్పుడు రెండు బస్సులు ఉన్నవనీ, అవి చాలవనీ అనుకొంటున్నామనీ, ఒకవేళ ఇంకా ఎక్కువ బస్సులు అవసరమైతే రోడ్డు రవాణా సంస్థ అందుకు తగిన ఏర్పాట్లుచేస్తుందనీ ముఖ్యమంత్రి చెప్పారు.

1958 జనవరి 11-వ తేదీ నుంచి రోడ్డు రవాణా నిర్వహణశాఖ రోడ్డు రవాణా నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలోకి మారిందనీ, దానికి ఎంత పెట్టుబడి కేటాయింప వలసిందీ భారత ప్రభుత్వంతో సంప్రదించి నిర్ణయిస్తామనీ శ్రీ ఎ.యల్లమందా రెడ్డికి ముఖ్యమంత్రి చెప్పారు.

ఖమ్మం, వరంగల్లు జిల్లాల్లో అనుమతులున్న ఆయుధాలు

ఖమ్మం,వరంగల్లుజిల్లాల్లో తుపాకులు దగ్గరఉంచుకోడానికి అనుమతులున్నవారు 7483మందిఉన్నారని అంతరంగిక వ్యవహారాల శాఖామంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి చెప్పారు. ఇట్లా ఆయుధాల అనుమతులున్నవారిలో ఎక్కువమంది వర్తకులూ, ప్రభుత్వోద్యోగులూ, ఇద్దరు మహిళలకు కూడా ఈ అనుమతులు ఉన్నవి.

నిజాం సాగరం పెద్దకాలవ మరమ్మతు

నిజాంసాగరం పెద్దకాలవ మరమ్మతు పనికి రు 54 లక్షల అంచనా తయారైనదని నీటి పారుదల శాఖామంత్రి శ్రీ కె. వి. నరసింగరావు చెప్పారు. ఈ కాలవ కింద మొత్తము 3 లక్షల 9 వేల ఎకరాలు పారుకావలసి ఉండగా ఇంతవరకూ 1 లక్ష 79 వేల ఎకరాలు సాగులోకి వచ్చినవి.

రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ప్రజలు తిమంతేట తాము బిరాబాలిచ్చే పద్ధతిలో రు229కోట్లు సమకూర్చుకోగలం అని అనుకుంటున్నామని ప్రణాళికల శాఖామంత్రి శ్రీ వల్లూరు బసవరాజు చెప్పారు.

నూడూరులో ఒకజీ, కిందరాబాదులో మరొకటి మొత్తం రెండు గనుల తవ్వకం శిక్షణకేంద్రాలు ఏర్పాటైనవని విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు చెప్పారు.

కొత్తగూడెంలో తగిన భవనాలు దొరుకగానే కిందరాబాదులో ఇప్పుడున్న కేంద్రాన్ని కొత్తగూడెంకు మార్చుతారు.

రాష్ట్రంలో వేరుశనగ

31 లక్షల ఎకరాలలో 99½ లక్షల టన్నులపంట

హైదరాబాదు, మార్చి 19: ఆంధ్రప్రదేశ్‌లో 1957-58 లో 31,00,500 ఎకరాలలో వేరుశనగ పండించినట్లు అంచనా. అయితే నిరుడుకంటే 21 వేల ఎకరాలు తగ్గింది. కర్నూలు, నెల్లూరు, జిల్లాలలో పప్పులేక చాలా తక్కువ పండిందని తెలుస్తున్నది. మొత్తం 995100 టన్నుల వేరుశనగకాయ లభించి ఉంటుందని భావిస్తున్నారు. కడపజిల్లాలో ఈ పంట బాగా దెబ్బతిన్నట్లు తెలిసింది.

తుంగభద్ర ప్రాజెక్టు అయకట్టు

ఈ ఏడు మైసూరులో 25 వేల ఎకరాల సాగు

బెంగుళూరు, మార్చి 24: ఈ సంవత్సరం తుంగభద్ర నీటిపారుదల ప్రణాళికకింద సుమారు 20, 25 వేల ఎకరాల భూమి పల్లపు సాగుకిందికి రాగలదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ఈ వేళ ఇక్కడ మైసూరు రాష్ట్రశాసన వృద్ధి సంఘం ద్వితీయ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. చిట్టచివరికి తుంగభద్ర నీటి పారుదల ప్రణాళికకింద బళ్లారి, రాయదూరు జిల్లాలలో దరిదాపుగా ఒక లక్ష ఎకరాల భూము పల్లపు సాగుకిందికి రాగలదనీ దీనివల్ల రాష్ట్రంలో ఆహార సమస్య చాలా వరకు పరిష్కారం కాగలదనీ ఆయన అన్నారు.

మైసూరు రాష్ట్రంలో ఆహార పరిస్థితి అంతగా పాడుగా లేదంటూ శ్రీ నిజలింగప్ప అన్నారు:

"మైసూరు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో ప్రజల ఆహార ధాన్యాలయిన రాగులు బాగా ఉత్పత్తికాలేదు. ఈ విదేశాలకు బియ్యం దిగుమతిచెయ్యడంకూడా చాలా కష్టంగా ఉన్నది. రాష్ట్రంలో ఇతర ప్రాంతాలనించీ, ఆంధ్ర ప్రాంతాలనించీ కావలసినన్ని బియ్యం ఈ ప్రాంతాలకు దిగుమతి చేసకోగలమని ఆశిస్తున్నాము.

"తుంగభద్ర నీటి పారుదల ప్రణాళిక క్రింద రాష్ట్రంలో కొన్నిచోట తగినన్ని నీటి పారుదల సౌకర్యాలు ఏర్పడలేదు. చిన్న చిన్న కాలవలు త్రవ్వి నీటిమూలంగా ఈ కొరత తీర్చవలెనని ఆశిస్తున్నాము." అన్నారాయన.

యుగోస్లావియాలో ఎన్నికలు

అధ్యక్షుడు టిటో తదితర ప్రముఖనాయకుల ఎన్నిక

బెల్గ్రేడ్, మార్చి 24: యుగోస్లావియా ఎన్నికలలో అధ్యక్షుడు టిటో ఇతర ప్రముఖ నాయకులంతా ఎన్నికయ్యారు. బెల్గ్రేడ్‌లోని కుకరిచా మండలం నుండి శ్రీ టిటో ఎన్నికయ్యారు. ఈయనకు అనుకూలంగా 99.8% ఓటులు వచ్చాయి. వ్యతిరేకంగా 246ఓట్లు వచ్చాయి. ప్రథమ ఎన్నికలఫలితాన్నిబట్టి యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీకి క్రిందటిసారి ఎన్నికలలోకన్నా కొంచెంగా అధికంగా ఓటులు వచ్చాయని తేలింది. 1953 లో దేశం మొత్తంమీద 89% ఓట్లురాగా, ఇప్పుడు 90% కు అధికంగా వచ్చాయి. పార్లమెంటుకు (ప్రజాశాసన సభ) 301 మంది ప్రతినిధులను, రిపబ్లిక్ (రాష్ట్ర) శాసన సభలకు 810 ఎన్నుకున్నారు.

అగ్నేయాసియా దేశాల్లో రాష్ట్రపతి పర్యటించరు

న్యూఢిల్లీ, మార్చి 24: రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, వియత్నామ్, కాంబోడియాలతో పాటు, కొన్ని ఆగ్నేయాసియా దేశాల్లో పర్యటిస్తారన్నవార్తలను అధికారులు యివాళ ఖండించారు.

ప్రస్తుతానికి అలాంటి ఆలోచన ఏదీ లేదని వీరు తెలిపారు.

ప్రాథమిక ఉపాధ్యాయుల జీతం

100 ఉండాలని మద్రాసు ప్రభుత్వానికి విజ్ఞప్తి

కోయంబత్తూరు, మార్చి 24: ప్రాథమికపాఠశాల ఉపాధ్యాయుల ప్రారంభ జీతాన్ని (బేసిక్ పే) వందరూపాయలు ఉండేటట్లు నిర్ణయించాలని, 88 పురపాలక సంఘ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు నిన్న సమావేశమై రాష్ట్రప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

'కొరికల దినాన్ని' పురస్కరించుకొని జరిగిన యీ సమావేశంలో, ఉద్యోగకొలాన్నిబట్టి, జీతప్రమాణాలను నిర్ణయించాలనీ, పదవీ విరమణ వయస్సును 60 కి పెంచాలనికూడా తీర్మానించారు.

ఉపాధ్యాయులకు పింఛనుమంజూరు చేస్తూ, ప్రభుత్వం ఉత్తరువు చేసినప్పటికీ పదవీవిరమణచేసిన ఒక్క ఉపాధ్యాయునికిగూడా యింతవరకు పింఛను యివ్వలేదని వీరు తెలియజేశారు.

'ఆర్నుగం మరణవిచారణ త్వరగా పూర్తిచేయాలి'

మాజిస్ట్రేట్‌కు సబ్‌ఇన్‌స్పెక్టర్ అర్జీ

మదరాసు, మార్చి 24: కోడంబాకం పోలీసుస్టేషన్‌లో ఆర్నుగం మరణ విచారణను పోలీసు స్టాండింగ్ వుత్తర్వు 157 లో ఉద్దేశించినట్లు జరిపించాలనీ, విచారణను శీఘ్రంగా ముగించాలనీ కోరుతూ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ రాజంగం ఇవ్వాళ విచారణ జరుపుతున్న మాజిస్ట్రేటుకు అర్జీ పెట్టుకున్నారు.

విచారణ జరుగుతున్న పద్ధతిని ఆక్షేపించవలసిన అవసరం అర్జీదారునికి వుండినట్లు కనబడలేదని న్యాయవాది కృష్ణమూర్తి చెప్పారు.

పత్రికలకు, ప్రేక్షకులకు ప్రవేశం వుండకూడదని అర్జీదారుని కోరికయని కోర్టువారవగా "ప్రజలలో విచారణ న్యాయంగా, నిష్పక్షపాతంగా జరుగుతోందనే అభిప్రాయంవుంది. మళ్లీ పత్రికా మరొక్కసారి పలుఅభిప్రాయాలకు అవకాశం ఏర్పడుతుంది" అని న్యాయవాది అన్నారు.

విచారణ పత్రికలలో పడటం మీకు ఇష్టంలేదాయని రాజంగంను మాజిస్ట్రేటు అడిగారు.

విచారణను త్వరగా ముగించకోరుతున్నానని రాజంగం అన్నారు:

కోర్టు: దాదాపు విచారణ ముగిసింది. పోలీసు ఉద్యోగులు, డాక్టర్లమూర్తి విచారించవలసివుంది. సాక్షుల విచారణ పూర్తిఅయినట్లే. పత్రికలలో ప్రచురించటం మీకు ఇష్టంలేదా?

రాజంగం: నాకు అభ్యంతరంలేదు.

కోర్టు: త్వరగా ముగించమంటారు?

రాజంగం: అంతే.

కోర్టు: అవసరం ఎక్కడజరిగిందో చెప్పగలరా? ప్రతిరోజూ విచారణ జరుపుతున్నాను. పాయంత్రం 6 గంటల వరకు కూర్చుంటున్నాను. భోజనానికి గంటకూడా తీసుకోవటంలేదే. అనవసర జాప్యం ఏమీజరగటంలేదు. త్వరలోనే ఇది ముగుస్తుంది.

పాలమనిషి సాక్ష్యం

తరువాత సాక్షుల విచారణజరిగింది. త్యాగరాయనగర్‌లోని పాలవాడు పట్టుగం సాక్ష్యంఇస్తూ ఫిబ్రవరి 18 వ తేదీ ఉదయం 8.30 లకు ఆర్నుగం, మరుగైన కోడంబాకం పోలీసుస్టేషన్‌కు ప్రక్కనఉన్న కూర్చొని వుండటం చూచానన్నాడు.

"ఆర్నుగంతో మాట్లాడాలనుకున్నాను. కాని అతను మౌనంగా వున్నందున పిలుపడలేదు. నన్ను వెళ్లిపొమ్మని సంజ్ఞచేశాడు. వెళ్లిపోయాను. ఆర్నుగాన్ని పోలీసులు పట్టుకున్నారని తెలిసి కోడంబాకం స్టేషన్‌కు వెళ్ళాను. స్టేషన్‌నుండి వెళ్ళిపోయేముందు ఆర్నుగానికి ఇడ్లీ, కరకరలు తెచ్చిఇచ్చాను." అనికూడా పట్టుగం చెప్పాడు.

కట్టెలవ్యాపారస్థుని సాక్ష్యం

కోడంబాకంలో కట్టెల వ్యాపారం చేసే మునుస్వామి నాడార్ ఇట్లా చెప్పాడు: "పోలీసు స్టేషన్‌కు దగ్గరగా వున్న కట్టెల దుకాణం నాది. ఫిబ్రవరి 20 తేదీరాత్రి 11 గంటలవేళ నేరవిభాగ సబ్ ఇన్‌స్పెక్టరు రాజంగం 'డాకరును పిలవండి' అని అరవటం విన్నాను. అప్పుడు నేను నా దుకాణంలో కూర్చొనివున్నాను. కేక విని నేను స్టేషన్‌లోపలికి వెళ్ళాను. మా దుకాణానికి, స్టేషన్‌కు దడే అడ్డం. పోలీసు సామానుకోట్లో సేలమీదపడి పడుకుతూవున్న ఆర్నుగం కనిపించాడు. సబ్ ఇన్‌స్పెక్టరు మృతుని చేతికి తాళం చేతులను అందించాడు. మృతుని నోట కొళ్ళను కట్టకూడా కనిపించాయి. ఇంకా ఇతరగాయాలు ఏమీలేవు.

ఫిబ్రవరి 21 ఉదయం 5.30 లకు ఒక పోలీసువచ్చి నన్ను సబ్ ఇన్‌స్పెక్టరు రమ్మంటున్నారని చెప్పాడు. స్టేషన్‌వద్ద అలవందార్ (గ్రామణి, శిష్ట, మరికొందరు వున్నారు. మాజిస్ట్రేటుకు ఫిబ్రవరి 20 తేదీరాత్రి నేనుచూసిందంతా చెప్పాను. సబ్-ఇన్‌స్పెక్టర్లు రాజంగం, వటరాజన్‌లను ఎరుగున్నాను.

ఫిబ్రవరి 20 తేదీరాత్రి పోలీసు స్టేషన్‌వద్ద గోవిందరాజులు, మరో ఇద్దరు మనుషులు సాదాదుస్తులలో వున్నవారిని చూచాను. అర్ధరాత్రి పాడుబడ్డ విద్యుద్దీపం వెలుగుతూ నేవుంది. అవ్వాళ నేనుచూసిన గోవిందరాజులు స్టేంకీపరు గోవిందరాజులు కాదు.

కోర్టువారా న్యాయవాది అడిగిన ప్రశ్నకు సమాధానంగా తాను, పోలీసు కానిస్టేబుళ్ళు ఎప్పుడూ మరుగైన అంబారాకు తీసుకొనివెళ్ళలేదని సాక్షి చెప్పాడు.

అంతితో మరల విచారణ 26 తేదీన జరుగుతుందని న్యాయమూర్తి ప్రకటించాడు.

నదీలోయ ప్రాజెక్టుల నిర్మాణం

రాష్ట్రాలకు పాటిల్ హితవు

న్యూఢిల్లీ, మార్చి 24: సంయుక్తంగా నదీలోయ ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకొన్న రాష్ట్రాలు "ఒండొంటితో కలిసి పనిచేసే నేర్పు అలవరచుకోవా" లని భారతప్రభుత్వ నీటిపారుదల విద్యుచ్ఛక్తికాళ్ళ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఈరోజున లోక్‌సభలో చెప్పారు.

భక్రానంగల్ నుంచి రాజస్థాన్‌కు విద్యుచ్ఛక్తి లభించకపోవడాన్ని శ్రీ హెచ్. సి. మధుర్ (కాంగ్రెసు-రాజస్థాన్) చర్చకు తీసుకొనివచ్చారు. చర్చలో పాల్గొంటూ శ్రీ పాటిల్ ఇలా చెప్పారు: "రాష్ట్రప్రభుత్వాలు ఒండొంటితోకలిసిపనిచేయడం ఎలాగో నేర్చుకొనలేదు. రాష్ట్రాలు నేర్చుకోవలసిన మొదటి పాఠం ఇదే. నేను రాష్ట్రప్రభుత్వాలనువిమర్శించడంలేదు కాని రాష్ట్రాలు సంయుక్తంగా ఏమైనా చేయడానికి పూనుకొన్నటయితే సహకారం ద్వారానే ఫలితాలు సాధించగలమన్నది అని నేర్చుకొనవలసిన మొదటి పాఠం. రాష్ట్రాలు అలాచేయకపోతే దానికి భారతప్రభుత్వం బాధ్యత వహించలేదు. ప్రతి రాష్ట్రప్రభుత్వము ప్రతిపందర్భంలోను ఒకవిధంగా వ్యవహరించాలని శాసించే స్థితిలో కేంద్రంలేదు.

"భక్రానంగల్ నుంచి కనీసం 1,500 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి అయినా రాజస్థాన్‌కు లభించకపోవడం శోచనీయం. ఇది మొదటనే చేసిఉండవలసినది. ప్రభుత్వంతనవిధంగా నన్ని పరిశీలిస్తున్నది. రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాలు విద్యుచ్ఛక్తి పరఫరాగురించి లోగడఒప్పందం జరుపుకొన్నవి. కాని విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి వలసిన ఏర్పాట్లు ఉభయ రాష్ట్రాల లోను జరుగలేదు. ఉత్కంఠకరత, ఇతర కారణాలుకూడా దానికి తోడ్పడినవి. ఏమైనా కనీసం ఆమాత్రం విద్యుచ్ఛక్తి అయినా రాజస్థానకు సరఫరా చేయడంలో ఆలస్యం ఏవిధంగాను సమర్థింపదగినదానికి వీలు లేదని." ఈ శాఖ నిర్వహణకు పూనుకొన్నది లగాయతు ఈ విషయమై ఉభయరాష్ట్రాల ప్రభుత్వాలలోను ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నట్లు శ్రీ పాటిల్ చెప్పారు.

భక్రానంగల్ మండలి

భక్రానంగల్ మండలి పనిచేసే విధానాన్ని విమర్శిస్తూ ఆ మండలి ఏ రాష్ట్రప్రభుత్వానికి అయినా లోబడి పనిచేస్తున్నదా లేక కేంద్రానికి లోబడి పనిచేస్తున్నదా అని శ్రీ మధుర్ ప్రశ్నించారు. రాజస్థాన్ కోరికలను మండలి తోసిపుచ్చినది. విద్యుచ్ఛక్తి సరఫరా లేకపోవడంచేత రాజస్థాన్ పారిశ్రామికాభివృద్ధి కుంటుబడినది. రాజస్థాన్‌కు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి వలసిన ఏర్పాట్లు ట్రాన్స్‌మిషన్ టవర్స్ మున్నగునాటి నిర్మాణంకూడా పంజాబ్ ప్రభుత్వం చేయలేదని శ్రీ మధుర్ విమర్శించారు.

'ఆల్జీరియాదినం' ఈ 30 న జరపాలని భారత కాంగ్రెస్ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 24: ఈనెల 30 న దేశవ్యాప్తంగా ఆల్జీరియా దినాన్ని జరపాలని భారత జాతీయ కాంగ్రెస్ నిర్ణయించింది. ఆలోజన సభలు, సమావేశాలు ఊరేగింపులు ఏర్పాటుచేస్తారు.

శ్రీ గోపాలరెడ్డికి రాష్ట్రప్రభుత్వం వీడ్కోలు

ఆంధ్ర అవసరాలు విస్మరించవద్దని ప్రతిపక్షనాయకుల విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 24: వివిధాలనే మైనా వుంటే వాటన్నింటినీ విస్మరించి సమైక్యంగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేయవలసినదిగా కాంగ్రెసు వారికి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్రప్రభుత్వ ఆర్థిక వ్యవహారాలశాఖ సహాయ మంత్రిగా నియమితులైన సందర్భంలో డాక్టరు గోపాలరెడ్డి దంపతుల గౌరవార్థం రాష్ట్రప్రభుత్వం నేటి సాయంకాలం వీడ్కోలు విందు చేసింది.

గవర్నరు శ్రీ భీమ్‌సేన్ సచార్, రాష్ట్రమంత్రులూ, సభాపతి శ్రీ కాళేశ్వరరావు, ప్రభుత్వ కార్యదర్శులూ, తదితర అధికార అనధికార ప్రముఖులు విందుకు వచ్చారు.

కాంగ్రెసు వాదిగానూ, అవిభక్త మదరాసు రాష్ట్రంలో మంత్రిగానూ, ఆంధ్ర లోనూ, ఆంధ్రప్రదేశ్ లోనూ, శ్రీ గోపాలరెడ్డి చేసిన సేవకు అనుగుణంగా, కేంద్రప్రభుత్వంలో సహాయ మంత్రిగా ఆయన నియమితులు కావడం చాలా సమంజసంగా వున్నదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

రాష్ట్రం అవసరాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తెచ్చి, కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో రాష్ట్రానికి న్యాయంగా రావలసిన వాటా ఇప్పించేందుకు కృషి అపూర్వ అవకాశం డాక్టరు గోపాలరెడ్డికి లభించిందని శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు.

కేంద్ర ప్రభుత్వంలో కూడా డా॥ గోపాలరెడ్డి అవతికొలంలోనే పెక్కి రాగలరవడంలో అనుమాన మేమీ లేదని నేషనలిస్టు పక్షం నాయకుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణంరాజు అన్నారు.

తన విధులను సక్రమంగా నెరవేర్చడం ద్వారా మిత్రులు తనపైవుంచిన విశ్వాసానికి తగినవాడినని ఋజువు చేసుకోడానికి యత్నిస్తానని సభ్యుల వీడ్కోలుకు కృతజ్ఞతతెలుపుతూ డాక్టరు గోపాలరెడ్డి అన్నారు. వివిధాలనే మైనా వుంటే వాటన్నింటినీ విస్మరించి రాష్ట్రాభివృద్ధికి సమైక్యంగా కృషి చేయవలసినదిగా కాంగ్రెసువారు అందరికీ విజ్ఞప్తి చేశారు.

కాంబోడియా ఎన్నికలు

సిహనౌక్ సోషలిస్టు పక్షానికి ఘన విజయం

పారిస్, మార్చి 24: కాంబోడియాలో జరిగిన ఎన్నికల్లో శ్రీ సిహనౌక్ నడుపుతున్న సంఘమ్ (సోషలిస్టు) పక్షానికి బ్రహ్మాండమైన విజయం లభించిందని, వాంటెన్‌నుంచి యిక్కడికి అందిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

మొత్తం 61 నియోజక వర్గాలలోను 40 నియోజక వర్గాల ఫలితాలు యీ ఉదయానికల్లా బహిర్గతం కాగా నూటికి 80 నుంచి 95 మంది వోటర్లదాకా సంఘమ్ పక్షాన్ని సమర్థించినట్లు తెలిసింది.

దక్షిణకాంబోడియాలోని కాంపట్ లో, సంఘమ్ పక్ష అభ్యర్థి నూటికి 88 వోట్లను గెల్చుకున్నారు. ఆ ప్రాంతం, దేశం అంతటిలోకి కమ్యూనిస్టులకు బలీయమైన స్థానంగా భావిస్తూ వచ్చారు.

సిహనౌక్ రాజుమారుడు గత రెండున్నర సంవత్సరాలుగా దేశవ్యాపముగా నడిపించిన ప్రచారం మూలంగా యిప్పుడు యింత బ్రహ్మాండమైన విజయం సిద్ధించిందని అనుకుంటున్నారు. వీరు, ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరిస్తారని తెలుస్తున్నది.

విశాఖ పురపాలక అధ్యక్షుడు

అవిశ్వాసతీర్మానం ఓటమి

విశాఖపట్టణం, మార్చి 24: పురపాలక అధ్యక్షునిపై ప్రతిపాదించిన విశ్వాసరాహిత్య తీర్మానం ఓడిపోయినట్లు ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఆర్. డి. ఒ. శ్రీ యం. ఎ. వాకీం ప్రకటించారు. మొత్తం 36 మంది సభ్యులలో 20 మంది గైర్ హాజరుకాగా 16 మంది మాత్రమే సమావేశమై తీర్మానం ఆమోదించినందున తీర్మానం ఓడిపోయినట్లు ప్రకటించారు. పురపాలక చటం ప్రకారం సభ్యులలో 8/5 వంతు ఓటుచేయాలి.

అసలు సమావేశం ఏర్పరచమని కోరినవారు 24 మంది. కాని వచ్చినవారు 16 మంది. తీర్మానాన్ని శ్రీ యం. ఎ. రెడ్డి ప్రతిపాదించగా, శ్రీయుతులు బి. నాగులు, పి. ఎర్రాలీరావు, వై. విజయకుమార్, యస్. సూర్యారావు, యస్. అచ్చిరాజు, బలపరుస్తూ ప్రసంగించారు. (వ్య. వి.)

పోలీసులతో 2వేల నిర్వాసుల కలహం

80మందికి గాయాలు

బర్వాన్, మార్చి 24: రెండు వేల మంది పైచిలుకు నిర్వాసులు, ప్రదర్శనలు జరుపుతూ జిల్లామేజస్ట్రేటుకార్యాలయంలోకి బలవంతంగా ప్రవేశించే ఉద్దేశ్యంతో పోలీసులతో తలపడినప్పుడు, 80మంది పైచిలుకు గాయపడ్డారు. వీరిలో చాలామంది పోలీసులు గూడా ఉన్నారు.

తూర్పు బెంగాల్ నుంచి వచ్చిన నిర్వాసులకు పశ్చిమబెంగాల్‌లోనే పునరావాససౌకర్యాలు ఏర్పాటు చేయాలంటూ, వారంరోజులుగా ఒక ఉద్యమము నడుస్తున్నది.

ఈ ప్రదర్శనలు జరిపిన వారిలో చాలామంది దూరాభారం నుంచి గూడా వచ్చారు. వీరిలో అయిదు వందలమంది పైచిలుకు స్త్రీలు.

80 మంది పోలీసులు, 15 మంది నిర్వాసులు తీవ్రంగా గాయపడటంతో ఆస్పత్రిలో చేర్చారు. స్వల్పంగా గాయపడ్డ వారికి ప్రథమ చికిత్స జరిపి పంపివేశారు.

గుంపు, ఇటుకముక్కలు రాళ్లు విసరటానికి తెలపడినందువల్ల, వారిని చెదరగొట్టటానికి పోలీసులు, ముందు కాస్త వాయువును, తరువాత లాఠీ ప్రయోగము జరిపారు.

ఇంతకుముందు యీనిర్వాసులు, మండలేండలో పటణాధిపుల్లో ఊరగి, మధ్యాహ్నం రెండుగంటలకు కేజస్ట్రేటు కార్యాలయానికి చేరుకున్నారు. నిర్వాసుల పునరావాసం విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ, కేజస్ట్రేటు కార్యాలయంలోకి చొరబడటానికి పెనుగులాడారు.

ఈ ఘర్షణలో కొందరు స్త్రీలు స్పృహతప్పి పడిపోయారు.

12 మంది స్త్రీలతోసహా మొత్తం 51 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ప్రకటన

మద్రాసు హార్బరులో 1957, డాక్ లేబర్ రిజిస్ట్రేషన్ రూల్సుప్రకారం తమతమ ఫరములద్వారా రిజిస్ట్రేషన్ దరఖాస్తులు దాఖలు చెసికొనుటకు ఆఖరు తేదీ 1-3-58 నుండి 15-4-58 తేదీ వరకు పొడిగింపబడినది. కావున సక్రమముగా భర్తీచేసిపంపబడు దరఖాస్తులు 15-4-58 తేదీవరకు అంగీకరింపబడునని తెలుపడమైనది. సెక్రటరీ,

మద్రాసు డాక్ లేబర్ బోర్డు,
22, వార్ఫు లీడ్ రోడ్, మద్రాసు-1.

ప్రతిరోజూ వియవని "శిరోనాశనం" పారికవల్ల తెల్లబడిన శిరోజములు క్రమేపీ దాం కాలమునకు మరల నల్లబడునని చెప్పబడి యున్నది, కాని దానికి ఎంతో విలువ కాలమును మనళ్ళంతిన్నికావాలి.

2 విధములుగా శిరోజముల తెలుపుపోవును...



ఈ నవయుగంలో, విడువకుండా ప్రతిరోజూ "లోమ" ను వాడుట, తెల్ల శిరోజమును నలుపు జేయునట్టి అతి రూఢియైన, అతి సురక్షితమైన, బహుసులభమైన, విధానము.

లోమ ఇప్పుడు ప్రత్యేకముగా తయారు చేయబడినట్టి చౌరనిరోధక మూతగలసీసాలో దొరుకుచున్నది.

లోమ

సోల్ ఏజెంట్లు: ఎమ్. ఎమ్. ఖంభాట్ వాలా, అహమదాబాద్-1.

MPS-TEL ఏజెంట్లు: సి. నరోత్తమ్ అండ్ కొ., మంగల్‌దాస్ రోడ్డు, బొంబాయి-2. టెలిఫోన్ నం. 30375

ఎరుమతి వివరముల కన్నింటికి మెసర్సు ఎం. ఎం. ఖంభాట్ వాల, అహమదాబాద్-1 వారిని సంప్రదించండి.

అయుర్వేద వైద్యానికి ప్రభుత్వ ప్రోత్సాహం

అదనపు పద్దులలో డబ్బు కేటాయింపు

హైదరాబాదు, మార్చి 25: ఆయుర్వేద వైద్యంలో పరిశోధనలకూ, ఓషధుల క్షేత్రాన్ని పెంచడానికి 1957-58 బడ్జెట్ అదనపు పద్దులలో ప్రభుత్వం డబ్బు కేటాయించింది.

ఆయుర్వేద వైద్యపరిశోధనల పథకానికి సాలుసరి ఖర్చుగా రు 60 వేలు, ఓషధుల క్షేత్రానికి రు 10 వేలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

నాగార్జున సాగరం కాలవలతవ్వకం పనిమీద ప్రత్యేకమండలం ఏర్పాటుకు లాంఛనంగా రు 100 అదనపు పద్దులలో కేటాయించారు. నాగార్జున సాగరం ప్రాజెక్టు ఆయకట్టులో భూసార పరిశీలన పథకానికీ, యంత్రాలను కొనడంవంటివాటికికూడా లాంఛనంగా డబ్బు కేటాయించారు. [ఈ అదనపు పద్దుల వివరాలు కొంతవరకూ నిన్న నే ప్రకటించాము. మిగతా అంశాలు నేడు ప్రకటిస్తున్నాము.]

గోదావరినదిపై నిర్మించదలచిన ఒక ప్రాజెక్టు పరిశీలనకు లాంఛనంగా 100 కేటాయించారు.

1957 ఏప్రిల్ లో జరిగిన భద్రాచలం పడవ ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు ధనసహాయం ఇచ్చేందుకు కూడా అదనపు పద్దులలో లాంఛనంగా డబ్బు కేటాయించారు; ఇంతవరకూ 18 కుటుంబాలకు రు 11,700 పరిహారంగా ప్రభుత్వం ఇచ్చింది.

ఋణం చెల్లింపుకు రు 16 కోట్లు

ప్రజల ఋణం చెల్లింపుకు (చార్జీ) రు 16 కోట్లు అదనపు పద్దులలో ఏర్పాటు చేశారు.

రిజర్వుబ్యాంకునుంచి తీసుకోవలసిన దానికంటే ఎక్కువ సొమ్ము దాదాపు ఈసంవత్సరమంతా (1957) ప్రభుత్వం తీసుకొంటూ వచ్చింది. పైగా జరుగుబాటుకు రిజర్వుబ్యాంకునుంచి రు 1050 లక్షలు తీసుకున్నారు. ఈపగున భారతప్రభుత్వం కూడా రాష్ట్రప్రభుత్వానికి రు 7 కోట్లు ఇచ్చింది. భారతప్రభుత్వమూ, రిజర్వుబ్యాంకూ ఇచ్చిన డబ్బు చెల్లించేందుకు అదనపు పద్దులలో పైవివరించిన సొమ్ము కేటాయించారు.

రు 200 లోపు వేతనాల ఉద్యోగులకు మంజూరు చేసిన అదనపు కరువు భత్యం సొమ్ము ఇవ్వడానికి కావలసిన డబ్బు, ఎగువ సభ ఏర్పాట్లకు కావలసిన రు 70 వేలు కూడా అదనపు పద్దులలో కేటాయించారు.

శ్రీమతి వెనుమర్తి కామేశ్వరమ్మ వితరణం

మంగండు, మార్చి 25: శ్రీ వెనుమర్తి వెంకట సూర్యనారాయణ భార్య శ్రీమతి కామేశ్వరమ్మ, పాఠశాల భవన నిర్మాణానికి రు 7,000 విరాళంగా ఇచ్చారు. విరాళమిచ్చిన 2 కోణాల అవంతిరం అమె స్వగ్రామాలయింది. స్థానిక యువజన సమితి మహిళామండలి, గ్రామప

గంటల పంచాంగం

శ్రీ విలంబనామ సం॥ చైత్ర శు॥ షష్ఠి 1958 సం॥ మార్చి 26 బుధవారం
బు॥ షష్ఠి రా 4-19 రోహిణి రా 2-6
వర్జ్యం 17-29 ల 19-12 కు.
శు॥ సప్తమి మార్చి 27 గురువారం
శు॥ సప్తమి రా 4-50 మృగ రా 8-16
వ్యాం 7-58 ల 9-39 కు.

ఆంధ్రపత్రిక

ఒడుదేయని యెదురీదిన
పరవర యప్రయత్న తన మనంబున కగు దా
పొందుటకు నది సేయుటకిన
పరాయణము పరమరర్మపథముల నెల్లన్
(మహాభారతము)

శ్రీ విలంబనామ సం॥ చైత్ర శు॥ షష్ఠి
బుధవారం

ఆంధ్ర రేవుల అభివృద్ధి

కాకినాడను పెద్ద రేవుగా గుర్తించి, అందుకు తగినట్లుగా రేవును అభివృద్ధి చేయడానికి నిర్ణయమైనట్లు, ఆ ప్రకారం రేవు విస్తరణ కార్యక్రమం దురుకుగా సాగుతూ వున్నట్లు ఆంధ్రప్రదేశ్ రహదారుల శాఖామంత్రి శ్రీ మందుముల నరసింగరావుగారు శాసనసభలో చెప్పడించారు. చిన్న రేవుల అభివృద్ధి కార్యక్రమాన్ని కొంతకాలం వాయిదా వేయక తప్పదని శ్రీ నరసింగరావు సూచించారు. బందరు రేవును తోడుదేసే పని ఎంత వరకు పూర్తిఅయిందో, మంత్రి వివరించలేదుగాని, భారత నౌకాదళం అధ్యర్యాన సముద్ర జల పరిశీలనలు సాగుతూ వున్నట్లు వారు ప్రకటించారు. నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్టణం రేవును చాలా అభివృద్ధి చేయవచ్చునని నిపుణులు అభిప్రాయపడినట్లు, ఈ రేవు అభివృద్ధి పనిని త్వరలో ప్రారంభించాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించినట్లు శ్రీ నరసింగరావు తెలియజేశారు.

మద్రాసు, కలత్తా రేవుల మధ్య తూర్పుకోస్తాలో విశాఖపట్నం తప్ప చెప్పుకోతగ్గ మరొక రేవు పట్నం లేదు. ఆంధ్ర కోస్తా అంతటికీ విశాఖపట్నం రేవు ఒక్కటే వున్నది. బందరు, కాకినాడ రేవులలో ఎగుమతి, దిగుమతులు జరుగుతూ వున్నప్పటికీనీ, విశాఖపట్నం రేవు ఒక్కటే ఎగుమతి, దిగుమతి రద్దీని ఎక్కువగా భరించవలసి వుంటున్నది. ఆంధ్ర రాష్ట్రానికి దీర్ఘకోస్తా వున్నప్పటికిని సరుకుల రవాణా హెచ్చుగా భూమార్గానే జరుగవలసి వుంటున్నది. రాష్ట్రంలోనే ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి రవాణా అయ్యే సరుకును కూడా సముద్ర మార్గంగా పంపే అవకాశం వున్నప్పటికీనీ రేవులు అభివృద్ధి కానందున ఇంత దీర్ఘకోస్తా వుండికూడా ప్రయోజనం లేకుండా వున్నది. నెల్లూరుజిల్లాలోని కృష్ణాపట్టణం రేవు, శ్రీకాకుళం జిల్లాలోని బారువ చిన్న రేవులుగా అయినా వృద్ధిఅయినట్లయితే, సరుకు రవాణా రైళ్లపై ఇప్పుడుంటున్న వొత్తిడి చాలావరకు తగ్గిపోవచ్చును. కాకినాడ రేవును పెద్దరేవుగా పరిగణించి పెద్ద నౌకలు రాకపోకలకు సదుపాయాలు ఏర్పడితే రాష్ట్రపు ఎగుమతి, దిగుమతి వ్యాపారం అభివృద్ధి కావచ్చును. కోస్తా వ్యాపారం వృద్ధికావడానికి కూడా అవకాశం వుంటుంది.

రేవుల అభివృద్ధివల్ల రాష్ట్ర వ్యాపారం వృద్ధికావడమే గాక కోస్తా వ్యాపార నిర్వహణకు అవసరమైన నౌకానిర్మాణ పరిశ్రమ కూడా వృద్ధికావడానికి అవకాశం వున్నది. ఆంధ్రలో రేవుపట్నాలు, రాష్ట్రం అంతటికీ అనుకూలమైన ప్రాంతాల్లో లేనందువల్ల కొత్తపరిశ్రమల స్థాపనకు, వ్యాపార విస్తరణకు పరిస్థితులు అంత అనుకూలంగా లేవు. రవాణా సౌకర్యాలు తక్కువ కావడంవల్ల వస్తువుల ధరలు ఎక్కువగా వుంటవి. కాకినాడ రేవు అభివృద్ధి పూర్తి కావడంతో రాష్ట్రవాణిజ్య చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభం కాగలదు. అభివృద్ధి చెందిన కాకినాడ రేవు రాష్ట్రానికి పూర్తిగా ప్రయోజనపడేందుకు రైలుమార్గాల విస్తరణ కూడా అవసరం. రైలుమార్గాల విస్తరణ, రహదారుల అభివృద్ధి లేనిది రేవుల అభివృద్ధి నిష్ప్రయోజనం.

నిరాయుధీకరణ: శ్రీ డల్లెస్ వివరణ

[1 వ పుట తరువాయి]

సహాయం చేయడం అమెరికా కర్తవ్యమన్నారు. అంతర్జాతీయ కమ్యూనిజం దురాక్రమణ భావాలను అదుపులో పెట్టవలసి ఉన్నదనీ, పరస్పర రక్షిత కార్యక్రమాలు, తగిన ధనం లేకపోతే ఈ విధానాలను నిర్వహించడం స్వాయం కాదనీ అన్నారు.

సంఘం ఆడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, జర్మనీలోని సైన్యాల పునర్వ్యవస్థీకరణకు రాజకీయాలకు సంబంధం లేదన్నారు.

ఆసియా మేలుకే భారత్‌కు సహాయం

డల్లెస్ వివరణ

భారతదేశాన్ని కమ్యూనిజం ఆవరిస్తే, ఆసియాలో భారతదేశంకన్నా ఆందోళన చెందే స్వేచ్ఛా రాజ్యం లేదనీ, ఇలా జరిగితే పూర్వార్ధగోళంలోని స్వాతంత్ర్యానికి దెబ్బ అనీ, దీనిని నివారించ కమ్యూనిస్టులు అక్రమించడంతో పోల్చవచ్చునని శ్రీ డల్లెస్ అన్నారు.

"భారతదేశానికి ఒక సంస్కృతి ఉంది, ఈ ప్రాంతంలో ప్రాబల్యం, గౌరవం ఉన్నాయి. ఇవన్నీ కమ్యూనిస్టుల ఆధీనమైతే, ఆసియాలో నిత్కృష్ట స్వేచ్ఛా రాజ్యాలకు అత్యంత ప్రమాదం కలుగుతుంది. ఇందువల్ల స్వాతంత్ర్య పరిరక్షణకు, అభివృద్ధికి భారత ప్రభుత్వం చేస్తున్న కృషికి మనం సహాయం చేస్తే కేవలం ఒక్క భారతదేశానికే కాక, ప్రతివారికీ, సహాయం చేసినట్లే అవుతుంది" అన్నారు.

స్వతంత్ర విధానాల నవలంబించే దేశాలకన్నా తమకధిక సహాయం చెందాలని కొన్ని తటస్థ నాటమి రాజ్యాలు చేసిన వాదానికి సమాధానమిస్తూ, అమెరికా కేవలం ఆయా దేశాల విధానాలను బట్టికాక, మనకందరకూ ముఖ్యమైన ప్రాంతాలలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు అవకాశం ఉండేటట్లుగా ఈ సహాయం జరుగుతుందన్నారు.

భారతదేశానికి, ఇతర వెనుకబడిన దేశాలకూ అధికంగా ఆర్థిక సహాయం చేయాలని సెనేట్ సభ్యుడు జాన్ కెనడీ తెలిపారు. భారతదేశం విషయంలో కాంగ్రెసు ఔదార్యంగా వ్యవహరించలేదంటూ, భారతదేశ ద్వితీయ ప్రణాళిక నిర్వహణకిచ్చిన 22½ కోట్ల డాలర్ల ఋణం పరిశీలిస్తున్నారు. ఆ మెరికా, కెనడా, జర్మనీలు కలిసి ఇవ్వవలసిన సహాయానికి మించి భారతదేశానికి సహాయం అవసరం ఉందనీ, జర్మనీ భారత్ కు ఋణం ఇచ్చినా దీనివల్ల ఫలితం అంతగా ఉంటుందని భావించడంలేదనీ కూడా ఆయన అన్నారు.

వెనుకబడిన దేశాలు తమ అభివృద్ధికి తామే అధికంగా కృషిచేయవలసి ఉందని డల్లెస్ సమాధానం చెప్పారు. విదేశాలనుండి వచ్చే ఏ సహాయమైనా ఆ దేశ విదేశ మారక ద్రవ్య అవసరాలు తీర్చి, కొంత ప్రోత్సాహం కలుగజేయడానికేనని, మనం సహాయం చేసున్న డాలర సంఖ్యను తీసికొని వ్యక్తిగతంగా ఎంత వచ్చింది లెక్కకట్టకూడదనీ, మనం తగినంత సహాయం చేసి కార్యక్రమాన్ని అవలంబించామనీ ఆయన అన్నారు.

భారతదేశంలోని దారిద్ర్య నిర్మూలనకు చాలాకాలం పడుతుందనీ, ఈ విషయంలో తొందరపడిచేసే పని విఫలం కావొచ్చుననీ డల్లెస్ అన్నారు. దీనికి కారణాలలో ఒకటినిరక్షరాస్యత. భారతదేశాన్ని పారిశ్రామిక రంగంగా మార్చడానికి అవసరమైన విద్య ఆ దేశంలో లేదనీ, అభివృద్ధి మనం ఇస్తే డాలర్లపై, ఆ దేశ ఇతర వనరులపై ముఖ్యంగా ఆధారపడి ఉండనీకూడా ఆయన అన్నారు.

భారతదేశ పెట్టుబడి: గాంధీజీ కార్యక్రమ విశిష్టత

రిచర్డ్ బి. గ్రెగ్

భారతదేశ పెట్టుబడి అవసరంద్వారా గాంధీజీ కార్యక్రమ విశిష్టత ఏమిటి? పెట్టుబడిపెట్టుబడికోసం కొరకు దీని అవసరం ప్రజల కివసరమైన వస్తువులను ఉత్పత్తిచేయడానికే. పెట్టుబడి సమస్య ప్రాథమికంగా కర్షకుల సైతిక వర్తనపై ఆధారపడివుంది. కర్షకులలో సైతిక ప్రమాణం పెంపొందడం పెట్టుబడి ద్రవ్యం అధికం కావడంతో సమానం.

భారతదేశంలోని గ్రామాలలో 82 కోట్లనుండి 90 లక్షలమంది పరకూ నివసిస్తున్నారు. దేశంలోని జనాభాలో ఇది నూటికి 83 వంతులు. వీరికి కావలసిన ఆహార వస్తువుల పరిస్థితిలో తగినంతగా అభివృద్ధి కనిపించకపోతే ప్రజలు దుస్థితి, చేజాల మార్గంలో పడవడానికి, కమ్యూనిజం అవలంబించడానికి సిద్ధం అవుతారు. లభ్యమైన పెట్టుబడినంతా పరిశ్రమలకు వినియోగిస్తే, భారీపరిశ్రమలకే అది అధికంగా ఉపయోగపడుతుంది కాని ప్రజల అవసరవస్తువుల ఉత్పత్తికి వినియోగం కాదు. దీనిఫలితం ఏమంటే వినిమయదారుల ప్రమాణం పెరిగే అవకాశం వుండదు. ప్రస్తుతం భారతదేశంలోని రైతులు, ఇతరులలో అత్యధిక సంఖ్యాకులు కమ్యూనిజంకు విముఖులుగావున్నారు. ఈ దేశంలో నిర్వ్యవసాయం వల్ల ప్రస్తుత జనాభాకే ఆహారసమస్య తీరడంలేదు. ప్రతి ఏడాదీ దేశజనాభా 45 లక్షలవంతున అభివృద్ధి అవుతోంది. ఇందువల్ల ప్రజలుకమ్యూనిజాన్ని అవలంబించవచ్చు. కాని కమ్యూనిజం మాత్రం ఆహారసమస్యను పరిష్కరించగలదన్న ధీమా ఏమీ లేదు. ఇందుకు రష్యాయే ఉదాహరణ.

భవిష్యత్తును గురించి ఆశించేందుకు కర్షకులకు తగిన పరిస్థితులు ఉండాలి. ఇదివరలోని ప్రభుత్వాలు, భూస్వాములు మొదలైనవారంతా వారిని చాలా కాలంపాటు దోచుకున్నారు. ఒక్క అభివృద్ధిని మాత్రమేకాక, ఆ అభివృద్ధి తమ శక్తిసామర్థ్యాలకు లోబడి ఉన్నదని ప్రజలు గుర్తించేటట్లు చేయాలి. ఇతరమైన అన్నివిధానాలకన్నా గాంధీజీ విధానానికి ఇక్కడే ప్రాశస్త్యం. గ్రామీణ ప్రజలలోని దారిద్ర్యం, అజ్ఞానాగోగ్యం, ఆత్మవిశ్వాసం లేమి, ప్రభుత్వంపై అనుమానం మొదలైన వాటిని నగరప్రజల కృషిలో తోలగించడం అవసరం. రైతులు తమకు తామే సహాయం చేసికొనే కొన్ని విధానాలను అనుసరించాలి. వారు స్వశక్తి ఆధారంగానే అభివృద్ధిపొందాలి.

ఈ పరిస్థితిలో చేతితో త్రిప్పే యంత్రాలకు, పరికరాలకు మూలధనం గాను, సైతికంగాను చేటికి ప్రాబల్యం ఉంది. కాని దీనిని పారిశ్రామికవాదులు గుర్తించలేకపోతున్నారు. అన్ని దేశాలలోని పరిపాలకులు సూక్ష్మబుద్ధితో, వివేకంగా వ్యవహరిస్తారు. వీరిలో ఇంచుమించు అందరూ తమ పిల్లలకు గుర్రాలపై స్వారీ నేర్పుతారు. వారికి తరచు గుర్రాలపై స్వారీచేయడం, గుర్రం ప్రదర్శనలకు వెళ్లడం, బోలో ఆడడం అలవాటు. వారు అన్నిరకాల ఆటలూ ఆడుతూ, తమ పిల్లలను ఆటలలో ప్రవేశపెడతారు. ఇతరులకు లేని సౌకర్యాలు తమ పిల్లలకున్నాయని చెప్పకోవడానికీ, ఇతరులనుండి వేరు చేయడానికీ వారు ఈ పనులు చేయడం లేదు. కరీరాన్ని-ముఖ్యంగా చేతులను-ఉపయోగించడంవల్ల ఆత్మవిశ్వాసం, ధైర్యం, వుత్సాహం, ఆత్మగౌరవం అనేవి ఏర్పడతాయనే వీరు అలా చేస్తున్నారు. ఈ గుణాలను చిన్నతనంలోనే అలవడజేయడం ముఖ్యమనీ, క్రమంగా ఇవి వీరిలో ప్రబలితాయనీ వారు గుర్తించారు. ప్రజాస్వామ్య అభివృద్ధికి ఈ గుణాలు ఎంతో ముఖ్యం. ఈ గుణాలు బలీయంగా ఉండికర్షకులు స్వయంకృషిద్వారా అభివృద్ధిని సాధిస్తూంటే- ఆ దేశంలో కమ్యూనిజం వచ్చే అవకాశం ఉండదు. భారతదేశంలోని కర్షకులకు ఈ గుణాలను అలవరచడం చాలా ముఖ్యం.

నిరాశా నిస్పృహలతో ఉన్న వారిని మానసిక చికిత్సకోసం పంపే ఆసుపత్రులలో, వారిచేత వడ్రంగం, నేత, కుమ్మరిపని మొదలైన చేతి పనులు చేయిస్తారు. ఈ కార్యక్రమం వల్ల వారు తమ నిరాశను పోగొట్టుకొని, ఆత్మవిశ్వాసం, ధైర్యం, ఆశలేచ్చుకొంటారు. అంటే ఈ పనులవల్ల వారి వ్యాధి నయమైందన్నమాట.

భారతదేశంలోని కర్షకులలో చాలామందిఇలాంటిమానసిక దౌర్బల్యాలతోను, ఉద్రేక పరిస్థితిలోనూ ఉన్నారు. అందువల్ల కూలిన వస్తువులను ఉత్పత్తి చేసే కార్యక్రమం వారికి అవసరం. ఇందువల్లవీరు తమ నిరాశను త్యజించి, ఆత్మగౌరవం విశ్వాసం, ధైర్యం, ఆశ మొదలైన గుణాలకు అలవడితారు. గాంధీజీ కార్యక్రమాన్ని దీనితో ఆచరిస్తే ఈ సైతిక మానసిక ఫలితాలను కలుగజేయడమే కాక, నిరుద్యోగ సమస్య చాలవరకుపరిష్కారంకావడం గ్రామాలలో ఆరోగ్యం అధికం హరోత్పత్తి జరుగుతాయి. భారతదేశ ప్రధాన సమస్య పట్టణ, గృహ నిర్మాణ సమస్యలు, నగరాలలో అధు నాతన సౌకర్యాల ఏర్పాటు కాదు. ఈదేశ ప్రథమ అవసరం-ఆహారాన్ని అధికంగా ఉత్పత్తిచేయడమే.

భారతదేశ రైతులకు మంచి నైపుణ్యం, వ్యవసాయ విధానాలు తెలియవలసిన అవసరం ఉంది. వారే, దానికి ముందువారిలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, ఆశ, ఆత్మగౌరవం, కలుగచేయాలి. ఈవిజ్ఞానాంతమను మరింత దోచుకొనేపనన్నా గంకాదనే గ్రహింపును కూడా కలుగచేయాలి. వారిని దోచుకోవడం జరగదని కేవలంమాటలతో వాగ్దానంఇస్తేచాలదు; చేతిలో చూపాలి.

రైతులలో సైతికప్రమాణం పెంపొందడంవల్ల గాంధీజీ కార్యక్రమంద్వారా అధికహరోత్పత్తి జరగను. ఈ కార్యక్రమం పెంటనివినియోగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. ప్రస్తుతం ఈ పెంటను దుర్వినియోగం చేస్తున్నారు. కాని దీనివల్ల మంచిపంటపండుతుంది. పైగా గ్రామాలలో తయారయ్యే పెంటకు ఖర్చుకూడా ఉండదు. రసాయనిక ఎరువులమాదిరిగా పెంటను రైళ్లలో తీసుకురావలసిన అవసరం లేదు. దేశాన్ని పారిశ్రామికం చేయడంకన్నా గాంధీజీ కార్యక్రమ నిర్వహణకు తక్కువ వ్యయం ఔతుంది; అంతేకాక భారతదేశ సంస్కృతినీ, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి ఉత్తమమైన సాధనం.

మహాభారతం: రష్యన్ అనువాదం

[ఓ. వొల్కోవా]

మహాభారతం నూటయాభై సంవత్సరాలక్రిందట, పదునెనిమిదో శతాబ్దం అంత్యదశలో, రష్యన్ పాఠకలోకం దృష్టిని ఆకర్షించింది. ప్రసిద్ధ రష్యన్ పరిశోధకుడు, రచయిత, పత్రికా రచయితా అయిన యన్. నోవికోవ్, విల్కిన్స్ ఆంగ్లానువాదాన్ని బట్టి, రష్యన్ భాషలోకి తర్జుమాచేసిన 'భగవద్గీత', 1788 లో వచ్చింది. రష్యన్ భాషలోకి తొలిగా అవుపూపం కనపడిన ఒక విశిష్ట కళా స్వయాంశంలో వ్యక్తమైన అసాధారణ విశ్వపరిశీలన దృష్టి, ఆ రచనలోని గాంభీర్యం, సౌందర్యం ప్రజాదృష్టిని వెంటనే ఆకర్షించాయి.

తరవాత పందొమ్మిదో శతాబ్దంలో సంస్కృత మహాభారతంనుంచేతన్నగా రష్యన్ భాషలోకి ఉపాఖ్యానాల అనువాదాలు రావడం ప్రారంభించాయి. మహాభారతం అరణ్యపర్వంలో నలోపాఖ్యానంలోని ప్రథమ ప్రకరణాన్ని, సంస్కృతంలో విశిష్ట పాండిత్యం సంపాదించిన పి. పెత్రోవ్ చేసిన అనువాదాన్ని 1835 లో 'బెలిస్కోవ్' అనే పత్రిక ప్రచురించింది. ఆ రచయితే, అరణ్యపర్వంలోని 'ద్రౌపది అపహరణ' వృత్తాంతాన్ని అనువాదం చెయ్యగా, అది 1841 లో 'ఒతెచెస్త్వెన్నాజపిస్కీ' అనే పత్రికలో ప్రచురించబడింది. భారతసాహిత్యంలో పండితశ్రేష్ఠుడైన కె. కొసోవిచ్ అనువాదంచేసిన ఆదిపర్వంలోని సుందోపసుందుల వృత్తాంతాన్ని 'మెస్కిస్త్వెన్నిన్' అనే పత్రిక 1844లో ప్రచురించింది. ఇదే వృత్తాంతానికి యన్. బెర్ 1851 లో రష్యన్ పద్యానువాదంచేశారు. ఆ సంవత్సరమే నలదమయంతుల ప్రణయ వృత్తాంతాన్ని కె. కొసోవిచ్, అతని సోదరుడు ఐ. కోసోవిచ్ పూర్తిగా అనువదించి ప్రచురించారు.

'నలోపాఖ్యానం'లోని కవితా విశిష్టత, అపురూపమైన భారతీయ చరిత్రలోని రమణీయమైన రూపచిత్రణ, సంతోమ్మిదో శతాబ్దంలో కవిశ్రేష్ఠుడైన విర్గిలోవస్కీ దృష్టిని ఆకర్షించాయి. నలదమయంతుల గాథను ఆయన చేసిన అనువాదం ప్రశస్త కళాఖండంగా రూపొందింది. రష్యన్ ప్రజల ఆదరణ పొందింది. అది రష్యన్ సాహిత్య నిధులలో ఉత్తమ కళాఖండమైంది. కె. కొసోవిచ్, ఐ. మినయేవ్, యన్. ఓలెన్‌బర్ మొదలైన అనేక మంది రష్యన్ పాండిత్య పరిశోధకులు మహాభారతాన్ని పఠించారు.

నూతన ఘట్టం

అక్టోబర్ విప్లవం అనంతరం రష్యన్ ప్రజానీకానికి భారతజాతిపట్ల, భారతీయ సంస్కృతి చరిత్రలపట్ల, స్వాతంత్ర్యం కోసం భారతదేశం సాగించిన సమరంపట్ల అభిమానం ఇనుమడించింది. భారతదేశపు పురాతన చరిత్ర తెలుసుకుంటేగాని, నేటి భారతదేశాన్ని అర్థంచేసుకోవడం కష్టం. పూర్వసంస్కృతి సాహిత్యంతోగూడా అనుబంధితమైఉన్న అభ్యుదయ భారతదేశ సంస్కృతి సాహిత్యాలపట్ల రష్యాలో కనపరుస్తున్న ప్రజాసందడిని గమనించి, భారతదేశం గురించిన పరిశోధనకు పరిశోధకులకు పోవియట్ ప్రభుత్వం సర్వవిధాల సహాయం అందించాలి."

"వెనుకబడిన జాతుల విద్యాభివృద్ధి సంఘం (ప్రయత్నమైనా కొంతకాలమైంది. అయినా వీళ్ళాశ్రమాలకు నిర్వహణ తీసుకోలేదు. రాష్ట్రాలతో సంప్రతింపులు జరుగుతున్నాయని తెలిపింది. ప్రధాని స్వయంగా కదిలితేగాని ఈ విషయమై ఏమీ జరగదని భావిస్తున్నాను."

ఉద్యోగులకు మంత్రులకు లేని ఆదాయ పరిమితి రైతుకెందుకు?

సహకార వ్యవసాయం, అధిక పన్నులు, రైతుకుదెబ్బని శ్రీరాజగోపాలరావు హెచ్చరిక

పెద్ద ఉద్యోగులకు, మంత్రులకు, వాణిజ్యసంస్థల నిర్వహణాధికారులకు లేని ఆదాయపరిమితులు రైతులకు మాత్రమే విధించడం అసమంజసమని, దీనివలన ఉత్పత్తి దెబ్బ తింటుందని శ్రీబి. రాజగోపాలరావు 17 తేదీన లోక్‌సభలో బడ్జెట్ చర్చల సందర్భంలో హెచ్చరిక చేశారు. సహకార వ్యవసాయం, అధికపన్నులు తగవని వారు విజ్ఞప్తి చేశారు. వారి ప్రసంగం పూర్తిపాఠాన్ని ఇక్కడ ప్రచురిస్తున్నాం.

స్వాతంత్ర్యం సాధించిన ఈపదేళ్ళలోను సామాన్య పౌరునిపై అదనపు పన్నులు విధించకుండా ఉన్నది. ఇదే మొదటి బడ్జెటు. కొద్దు పడుపుకుపోయేవారు తమ కొద్ది చేగం, తమపనిమాడా విడే చూసుకుంటాగుగాని కోడ్డుమీద జనం సంగతి చూడరు. కాని ఒకబాట పారి తినకోటిబాటసారులను గమనించి పోతూ ఉంటాడు. దేశ పునర్నిర్మాణ కృషిలో ఎదుర్కోవలసివచ్చే ఇబ్బందులను, బాధలను, సహించడానికి తగు శక్తిని, ఉత్సాహాన్ని, ప్రజలలో కలిగించడానికి క్రొత్త ఆర్థికమంత్రి పూనుకోవలసిన ఆశిస్తాను. ప్రణాళికను రక్షించే భారం ఇక ఆర్థిక మంత్రిదే. ప్రధానమంత్రి కృషిమీదలంగా అంతర్జాతీయం గా మన దేశానికి పేరు ప్రఖ్యాతులను సంపాదించుటకు నిలబడగలిగాం. ఇక క్రొత్త ఆర్థికమంత్రి సహాయ సహకారాలతో మన ఆర్థిక వ్యవస్థనుచక్కదిద్దేందుకుప్రధానమంత్రి తన ప్రయత్నం చేయవలసివున్నది.

దానధర్మాలపై పన్ను

దానధర్మాలపై పన్ను విధింపు ప్రపోజలు పెట్టడంతో ఆచార్య కృపలానీ సూచించినట్లు ఒక సమగ్రమైన పన్ను విధింపు వ్యవస్థకు తుదిరూపం ఇచ్చినట్లయింది. ఇందుకు ప్రధానమంత్రిని అభినందించాల్సి వున్నది. ఈ పన్నువిధింపు, లెఖ్ఖలు కట్టడం, వసూలు పనిచాలా ఎక్కువపని తీరాచూస్తే వచ్చేది తక్కువపని ఒక విమర్శ ఉన్నది. కాని అలా పరిశీలించడం సంకుచిత దృక్పథమే అవుతుంది. ఇంతవరకు ఇటువంటి పన్నులేకపోవడం ఆదాయం గుప్తంగా ఉండడానికి ఒకమార్గంగా ఉండేది. కనుక దీనిమీద రాబడి తక్కువే అయినా, మరణసుంకాలు, మొదలయిన వాటికి జోడిస్తే దీనిమొత్తం చెప్పుకోదగినట్లుగానే ఉంటుంది."

పరోక్షపు పన్నులు సవరించాలి

"అయితే ఈ సందర్భంలో రెండు అంశాలు గమనించాల్సి ఉన్నది. పన్నుకట్టే సంవత్సరాలలో పరోక్ష పన్నులు చాలా ఎక్కువ మొత్తాలలో విధించారు. వీటిని పునఃపరిశీలించి సరిచేయవలసి ఉన్నది. సుంకసుంకాల విషయంలో ముఖ్యతరగతులలో కొందరికి దెబ్బతగిలేట్లుగా మనహాయింపు పరిమితిని తగ్గించడం జరిగింది. ఇది కూడా క్రొత్త ఆర్థికమంత్రి గమనించాలి."

రైతుకు మాత్రమేనా ఆదాయపు పరిమితి

"దేశ ఆర్థికస్థితి మొత్తంమీద చూస్తే పురోభివృద్ధి చెందుతున్నా, వ్యవసాయకంగా ఉన్న ప్రాంతి మైన ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పరిస్థితి అంత తృప్తికరంగాలేదు. అన్నిటికంటే ఆహారసమస్య అతి ముఖ్యమయినదని అంతా అంగీకరించినదే. కాని ఆహారధాన్యాలను ఉత్పత్తిచేసే రైతుసంగతి చూడరు. రైతును ఒంటరివానిగా చేస్తున్నారు. అతనిపై అతని భూమిపై ఏవేవో భావాలను ప్రయోగాత్మకంగా అమలు జరుపుతున్నారు. భూములకు పరిమితులు విధిస్తున్నారు. పెద్దఉద్యోగులు, మంత్రులు, వ్యాపార సంస్థల అధికారులు, పటణాలలోను, నగరాలలోను వేలకొద్దీ రూపాయలు జీతాలు పుచ్చుకుంటూ, గ్రామాలలో రైతులుఆదాయాన్ని ఏడాదికి రు 3600 లకే పరిమితంచేయడం ఏమి న్యాయం? ఈపక్షపాతం దేనికి? పేదరైతును కనిపెట్టిఉంటేనే ఉత్పత్తి పెరిగి విదేశ ద్రవ్యం సంపాదించుకోగలిగేది. అధికోత్పత్తికి ప్రోత్సహించేబదులు పన్నుల భారంతో క్రుంగదీస్తే ఎలా? వ్యవసాయ పరికర ధరలు పెంచడం, సహకార వ్యవసాయం పెట్టడం, ఇవన్నీ సాగిస్తే రైతు సోమరిగా ఉండటమే మంచిదని తలుస్తాడు. కష్టించినా అర్థాకలితో అలమటించడంకంటే, పనిలేకుండా పస్తులుండటమే మంచిదని భావిస్తాడు. ఏప్రజాస్వామ్యదేశంలోనయినా, సహకార వ్యవసాయం జయప్రదమైనదా?

విజానికి ఈ సహకార వ్యవసాయం ఆచరణలో "రాజుగారు పాలు కోస్తే" కథలాగా ఉంటుంది. ఒక తెలుగాకు నిర్మించి దానినిండా పాలు గ్రుమ్మరిందమని ఆజ్ఞ నీ, అమ్మే ప్రతి ఒక్కడు 'ఎవరికివారు మనమెక్కెర మేగా!' అన్న ధోరణిలో నీళ్లు తీసుకొచ్చి పోశారట. తీరాచూస్తే తెలుగాకు నిండా నీరే. అలా ఉంటుంది ఈ సహకార వ్యవసాయంకూడా. ప్రభుత్వ కార్యాలయాలలోను, ఇతర జాతీయీకరణ జరిగిన కార్యాలయాలలోను, సిబ్బంది ప్రదర్శించే వైఖరికూడా ఇలాగే ఉంటుంది. జీవితి భీమా జాతీయం జరిగాక, పాలసీదారులు ప్రీమియం నోటీసులు, రసీదులు, పొందడంలేదు. కారు పడుపుకుపోయేవారు తమ కారు చేగం, తమపనిమాడా విడే చూసుకుంటాగుగాని రోడ్డుమీద జనం సంగతి చూడరు. కాని ఒకబాట పారి తినకోటిబాటసారులను గమనించి పోతూ ఉంటాడు. దేశ పునర్నిర్మాణ కృషిలో ఎదుర్కోవలసివచ్చే ఇబ్బందులను, బాధలను, సహించడానికి తగు శక్తిని, ఉత్సాహాన్ని, ప్రజలలో కలిగించడానికి క్రొత్త ఆర్థికమంత్రి పూనుకోవలసిన ఆశిస్తాను. ప్రణాళికను రక్షించే భారం ఇక ఆర్థిక మంత్రిదే. ప్రధానమంత్రి కృషిమీదలంగా అంతర్జాతీయం గా మన దేశానికి పేరు ప్రఖ్యాతులను సంపాదించుకుని నిలబడగలిగాం. ఇక క్రొత్త ఆర్థికమంత్రి సహాయ సహకారాలతో మన ఆర్థిక వ్యవస్థనుచక్కదిద్దేందుకుప్రధానమంత్రి తన ప్రయత్నం చేయవలసివున్నది.

దానధర్మాలపై పన్ను

దానధర్మాలపై పన్ను విధింపు ప్రపోజలు పెట్టడంతో ఆచార్య కృపలానీ సూచించినట్లు ఒక సమగ్రమైన పన్ను విధింపు వ్యవస్థకు తుదిరూపం ఇచ్చినట్లయింది. ఇందుకు ప్రధానమంత్రిని అభినందించాల్సి వున్నది. ఈ పన్నువిధింపు, లెఖ్ఖలు కట్టడం, వసూలు పనిచాలా ఎక్కువపని తీరాచూస్తే వచ్చేది తక్కువపని ఒక విమర్శ ఉన్నది. కాని అలా పరిశీలించడం సంకుచిత దృక్పథమే అవుతుంది. ఇంతవరకు ఇటువంటి పన్నులేకపోవడం ఆదాయం గుప్తంగా ఉండడానికి ఒకమార్గంగా ఉండేది. కనుక దీనిమీద రాబడి తక్కువే అయినా, మరణసుంకాలు, మొదలయిన వాటికి జోడిస్తే దీనిమొత్తం చెప్పుకోదగినట్లుగానే ఉంటుంది."

పరోక్షపు పన్నులు సవరించాలి

"అయితే ఈ సందర్భంలో రెండు అంశాలు గమనించాల్సి ఉన్నది. పన్నుకట్టే సంవత్సరాలలో పరోక్ష పన్నులు చాలా ఎక్కువ మొత్తాలలో విధించారు. వీటిని పునఃపరిశీలించి సరిచేయవలసి ఉన్నది. సుంకసుంకాల విషయంలో ముఖ్యతరగతులలో కొందరికి దెబ్బతగిలేట్లుగా మినహాయింపు పరిమితిని తగ్గించడం జరిగింది. ఇది కూడా క్రొత్త ఆర్థికమంత్రి గమనించాలి."

రైతుకు మాత్రమేనా ఆదాయపు పరిమితి

"దేశ ఆర్థికస్థితి మొత్తంమీద చూస్తే పురోభివృద్ధి చెందుతున్నా, వ్యవసాయకంగా ఉన్న ప్రాంతి మైన ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పరిస్థితి అంత తృప్తికరంగాలేదు. అన్నిటికంటే ఆహారసమస్య అతి ముఖ్యమయినదని అంతా అంగీకరించినదే. కాని ఆహారధాన్యాలను ఉత్పత్తిచేసే రైతుసంగతి చూడరు. రైతును ఒంటరివానిగా చేస్తున్నారు. అతనిపై అతని భూమిపై ఏవేవోభావాలను ప్రయోగాత్మకంగా అమలు జరుపుతున్నారు. భూములకు పరిమితులు విధిస్తున్నారు. పెద్దఉద్యోగులు, మంత్రులు, వ్యాపార సంస్థల అధికారులు, పటణాలలోను, నగరాలలోను వేలకొద్దీ రూపాయలు జీతాలు పుచ్చుకుంటూ, గ్రామాలలో రైతులుఆదాయాన్ని ఏడాదికి రు 3600 లకే పరిమితంచేయడం ఏమి న్యాయం? ఈపక్షపాతం దేనికి? పేదరైతును కనిపెట్టిఉంటేనే ఉత్పత్తి పెరిగి విదేశ ద్రవ్యం సంపాదించుకోగలిగేది. అధికోత్పత్తికి ప్రోత్సహించేబదులు పన్నుల భారంతో క్రుంగదీస్తే ఎలా? వ్యవసాయ పరికర ధరలు పెంచడం, సహకార వ్యవసాయం పెట్టడం, ఇవన్నీ సాగిస్తే రైతు సోమరిగా ఉండటమే మంచిదని తలుస్తాడు. కష్టించినా అర్థాకలితో అలమటించడంకంటే, పనిలేకుండా పస్తులుండటమే మంచిదని భావిస్తాడు. ఏప్రజాస్వామ్యదేశంలోనయినా, సహకార వ్యవసాయం జయప్రదమైనదా?

విజానికి ఈ సహకార వ్యవసాయం ఆచరణలో "రాజుగారు పాలు కోస్తే" కథలాగా ఉంటుంది. ఒక తెలుగాకు నిర్మించి దానినిండా పాలు గ్రుమ్మరిందమని ఆజ్ఞ నీ, అమ్మే ప్రతి ఒక్కడు 'ఎవరికివారు మనమెక్కెర మేగా!' అన్న ధోరణిలో నీళ్లు తీసుకొచ్చి పోశారట. తీరాచూస్తే తెలుగాకు నిండా నీరే. అలా ఉంటుంది ఈ సహకార వ్యవసాయంకూడా. ప్రభుత్వ కార్యాలయాలలోను, ఇతర జాతీయీకరణ జరిగిన కార్యాలయాలలోను, సిబ్బంది ప్రదర్శించే వైఖరికూడా ఇలాగే ఉంట

రాజ్యసభకు పంత్ ఎన్నిక

ఆంధ్రలో ఆరుస్థానాలకు నాలుగు కాంగ్రెస్ వశం

ఒక కమ్యూనిస్టు సోషలిస్టు గెల్పు

హైదరాబాదు, మార్చి 24: ఉత్తరప్రదేశ్ శాసన సభ నియోజకవర్గంనుండి, రాజ్యసభకు దేశీయాంగమంత్రి పండిత పంత్ ఇవాళ ఎన్నికైనారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభనుండి రాజ్యసభకు ఇవ్వాళ జరిగిన ఎన్నికలో ఆరు స్థానాలకు 4 స్థానాలను కాంగ్రెసు గెల్చుకుంది. మిగిలిన రెంటిలో ఒకటి కమ్యూనిస్టుపార్టీకి మరొకటి సోషలిస్టుపార్టీకి లభించాయి.

శ్రీమతి సీతాయోధీర్, శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, శ్రీ యం. హెచ్. శామ్యుయల్, శ్రీ ఎస్. చెన్నారెడ్డి (కాంగ్రెసు) శ్రీ కె. యల్. నరసింహం (కమ్యూనిస్టు) శ్రీ ఎ. చక్రధర్ (సోషలిస్టు) గెల్చినవారిలో వున్నారు.

ఎన్నికైన వారిలో శ్రీయుతులు శామ్యుల్, చన్నారెడ్డి కాంగ్రెస్ శ్రీ కె. యల్. నరసింహం ప్రస్తుతం రాజ్యసభ సభ్యులుగా వుంటున్నవారే.

ఇంతవరకు సభ్యులుగా వుంటూ స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసిన శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ, శ్రీ కిషన్‌చంద్ ఓడిపోయారు. మొత్తం 801 మంది సభ్యులలో 218 గురు వున్న కాంగ్రెసు పక్షం 4 గురుని మాత్రం అధికార సభ్యులుగా పెట్టి స్వతంత్రంగా పోటీ చేస్తున్న శ్రీ హోలామర్సీ సీతారామరెడ్డిని బలపరచింది. కాని సీతారామరెడ్డి ఓడిపోయారు.

కమ్యూనిస్టులు, సోషలిస్టులు చెరొక అభ్యర్థిని పెట్టి నెగ్గారు. స్వతంత్ర అభ్యర్థులందరూ ఓడిపోయారు.

శ్రీమతి సీతాయోధీర్, శ్రీ కె. యల్. నరసింహం మొదటి వరసలోనే నెగ్గారు. వారికి క్రమంగా 46, 43 ఓట్లు వచ్చాయి. మిగిలినవారు తరువాతి లెక్కింపులో నెగ్గారు.

మొత్తం 6 స్థానాలకు 12 మంది పోటీ చేశారు. అందులో 4 గురు అధికార కాంగ్రెసు అభ్యర్థులు, ఒక కమ్యూనిస్టు, ఒక సోషలిస్టు, 5 గురు స్వతంత్రులు వున్నారు. పోటీనుండి వైదొలంచుకున్నట్లు శ్రీ యం. కె. వి. రెడ్డి ప్రకటించారు.

మొత్తం 801 మందికి 294 గురు ఓటింగులో పాల్గొన్నారు. 8 ఓట్లు మురిగిపోయాయి.

మొదటి వరస లెక్కింపులో ఓటింగు ఇల్లా వుంది:

శ్రీమతి సీతాయోధీర్ (కాం) 46, శ్రీ కె. యల్. నరసింహం (కమ్యూనిస్టు) 43, శ్రీ నార్ల వెంకటేశ్వరరావు (కాం) 41, శ్రీ యం. హెచ్. శామ్యుల్ (కాం) 40, శ్రీ ఎ. చక్రధర్ (సో) 40, ఎస్. చన్నారెడ్డి (కాం) 33, శ్రీ సీతారామరెడ్డి (స్వ) 27, శ్రీ కె. హెచ్. సుబ్బయ్య (స్వ) 19, శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ (స్వ) 2, కిషన్‌చంద్, ఇస్కా రామయ్య, యం. కె. వి. రెడ్డికి ఏమీ పడలేదు.

పదవి విరమణ చేయబోయే సభ్యులు 6 గురిలో 4 గురు కాంగ్రెసువారు 2 ప్రజాసోషలిస్టులు వున్నారు. కాంగ్రెసు బలం యథాతథంగా వుండి కమ్యూనిస్టు, సోషలిస్టులకు చెరొక స్థానం లభించింది.

ఉత్తరప్రదేశ్

ఉత్తరప్రదేశ్ నుండి రాజ్యసభకు ఎన్నికైన 11 గురిలో దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ గోవిందవల్లభ పంత్ వున్నారు.

కాంగ్రెసుకు 8, ప్రజా సోషలిస్టు, కమ్యూనిస్టు, జనసంఘాలకు చెరొక స్థానం లభించాయి.

ఎన్నికైన వారు: 1. శ్రీ గోవింద వల్లభ పంత్ (కాంగ్రెసు) 2. శ్రీ తారకేశ్వర పాండే (కాంగ్రెసు) 3. శ్రీ నవాబ్‌సింగ్ చౌహాన్ (కాంగ్రెసు) 4. జగన్నాథ ప్రసాద్ (కాం) 5. ఎ. ధర్మదాస్ (కాం) 6. శ్రీ యం. ప్రసాద్ (కాం) 7. శ్రీ శ్యాం ధాన్ మిశ్రా 8. శ్రీ శ్యాంసుందర నారాయణ (కాం) 9. ఫిరోజుల్ హక్ (ప్ర. సో) 10. డాక్టరు జెడ్. ఎ. అహమ్మద్ (కమ్యూనిస్టు) 11. శ్రీ రాజా అజిత్ ప్రతాప్‌సింగ్ (జనసంఘం).

మదరాసు

మదరాసు శాసనసభ సభ్యులు ఇవ్వాళ జరిగిన ఎన్నికలో 6 గురుని రాజ్యసభకు ఎన్నుకున్నారు.

వారు 1. శ్రీ హెచ్. డి. రాజా, 2. శ్రీ జి. ఎస్. అవినాశిలింగం 3. శ్రీ కె. పరమేశ్వరన్, 4. శ్రీ జి. రాజగోపాల్, 5. శ్రీ ఎస్. పళనివాసకరయార్, 6. శ్రీ యన్. యం. లింగం.

కాంగ్రెసు నిలబెట్టిన 5 గురు అభ్యర్థులు నెగ్గారు. కాంగ్రెసేతరులలో ఇండియన్ నేషనల్ డెమొక్రాటిక్ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ హెచ్. డి. రాజా మాత్రం గెలిచారు. అందరి కంటె ఎక్కువ ఓట్లు తెచ్చిందికూడా ఈయనకే. శ్రీ రాజాకు 128 మొదటి ఓట్లు వచ్చాయి.

శ్రీయుతులు అవినాశిలింగం, కె. పరమేశ్వరన్‌లకు 29 ఓట్లు చొప్పున, రాజగోపాల్‌కు 28 వచ్చాయి.

మొత్తం 204 మంది సభ్యులకు 199 ఓటు చేశారు. అందులో 6 ఓట్లు చెల్లనివిగా ఎన్నికోద్యోగి నిర్ణయించారు. సరాసరి ఎన్నికటానికి 2772 కోటా నిర్ణయించారు. మొదటి వరసలో హెచ్. డి. రాజా, అవినాశిలింగం, పరమేశ్వరన్, రాజగోపాల్ నెగ్గారు. ఓట్లు మార్చిడిలో లింగం, కరయలార్‌కు గెలవటానికి అవసరమైన కోటా లభించినది.

మైసూరు

మైసూరుశాసనసభా సభ్యులు ముగ్గురు కాంగ్రెసువారిని, ఒక సోషలిస్టును రాజ్యసభకు ఎన్నుకున్నారు.

కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ బి. పి. బసప్పచెట్టి, శ్రీమతి అన్నపూర్ణాదేవి, మహమ్మద్ పలివుల్లా, సోషలిస్టుఅభ్యర్థి శ్రీ గోవిందరెడ్డి ఎన్నికైనారు.

నాలుగుస్థానాలకు 12 మంది పోటీ చేశారు. 209 సభ్యులకు 199 ఓటింగ్‌లో పాల్గొన్నారు. శ్రీయుతులు బసప్ప, పలివుల్లా ప్రస్తుతం రాజ్యసభ సభ్యులే.

కేరళ

శ్రీయుతులు సాలమన్, సుబ్బారావు (కమ్యూనిస్టులు) కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి భారతి ఉదయభాను కేరళ శాసనసభనుండి రాజ్యసభకు ఎన్నికైనారు. ముస్లింలీగు అభ్యర్థి పీడీ పాహెల్‌కు 27 ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థి మహ్మద్ బషీర్‌కు ఏమీ రాలేదు.

పాల్‌భో

మధ్యప్రదేశ్ నుండి రాజ్యసభకు జరిగిన ఎన్నికలో 5 కాంగ్రెసుకు ఒకటి ప్రతిపక్షానికి వెళ్లాయి. ఆ ఒక స్థానానికి రాష్ట్రసభలో పూర్వం ప్రతిపక్షం నాయకుడు ప్రజాసోషలిస్టు శ్రీ శాకూర్ నిరంజన్‌సింగ్ ఎన్నికైనారు.

గెలిచినవారిలో కాంగ్రెసు అభ్యర్థులు శ్రీయుతులు బజారీదాస్ బరువ్వేది, టి. డి. పుష్కర్, డాక్టరు శ్రీమతి సీతా పేమానంద్, శ్రీ దయాల్ దాస్ సుక్రే, శ్రీ వి. వి. సర్వాతే వున్నారు.

పంజాబ్

పంజాబ్ నుండి జరిగిన ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థులు శ్రీయుతులు పృథ్వీసింగ్ ఆజాద్, చాంద్‌రాం, యామ్, దేశ్‌రాజ్, సుల్తాన్ సింగ్, స్వతంత్ర అభ్యర్థి చౌదరి హుకుంసింగ్ రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైనారు. 6 స్థానాలకు 28 మంది పోటీ చేశారు.

రాజస్థాన్

రాజ్యసభకు ఎన్నుకోవలసిన 8 స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులే నెగ్గారు. వారు: శ్రీయుతులు హరిదేవ్ జోషీ, తిక్కారాం పల్లీవాల్, కేశవానంద్.

ఒరిస్సా

ఒరిస్సా శాసనసభనుండి జరిగిన ఎన్నికలో మూడుస్థానాలకు హరిహర ప్రసాద్ (గణతంత్ర) దివాకర పట్నాయక్ (ప్ర. సో) బిభుదందు మిశ్రా (కాంగ్రెసు) ఎన్నికైనారు. కాంగ్రెసు రెండుస్థానాలకు పోటీచేసింది.

ఢిల్లీ

ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతంనుండి రాజ్యసభకు కాంగ్రెసు అభ్యర్థిని బీగం సుచేతా ఎన్నికైనారు. మొత్తం 48 మందికి 88 మంది ఓటుచేశారు. ప్రత్యర్థి శ్రీ దనియార్ ఛద్దాకు ఒక్క ఓటు కూడా పడలేదు.

బెంగాల్ ప్రభుత్వ విధానాలు

రాజీనామా ఇచ్చిన మంత్రి విమర్శ

కలకత్తా, మార్చి 24: రుచ్చిలము, అవినీతికరమైన సంఘం నిర్మాణానికి కాంగ్రెసుపక్షమూ, ప్రభుత్వమూ తోడ్పడుతున్నారనిపక్షాన బెంగాల్ ప్రభుత్వ న్యాయశాఖమంత్రిగా రాజీనామా ఇచ్చిన శ్రీ సిద్ధార్థ శంకరరే ఇవ్వాళ శాసనసభలో ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించారు.

డాక్టరు బి. సి. రాయ్ మంత్రివర్గం నుండి రాజీనామా ఇవ్వటానికి కారణాలను వివరిస్తూ "నేను ప్రజలకు మంచి చేయాలనుకున్నాను. కాని విఫలుడనయ్యాను. నిస్పృహ, నిరాశ, భ్రమతో బయటపడ్డాను" అని శ్రీ రే చెప్పారు.

జేలుబంధు చిత్తరంజన్‌దాసు మనుమడు శ్రీ రే 88 పుటల ప్రకటనను చదవటం అయిన తరువాతి మంత్రులను సంబోధించి "మీరు ఇంకా కొనసాగుతున్నారు. ప్రజల ఎడల మీకు కర్తవ్యంవుంది. ఏమన్నా చేయగలరేమో ప్రయత్నించండి, చేయలేకపోతే మీరు కూడా బయటకు వచ్చేస్తారని ఆశిస్తున్నాను." అని అన్నారు.

పరిపాలనలో అవినీతి ఆశేది పుట్టపుపువలె అంతరితమైపోయి వుందని శ్రీ రే చెప్పారు.

"పార్టీ నాయకత్వం, అల్పభావాలు, ప్రతీప భావాలువున్న వారి చేతుల్లో వున్నందున యథార్థమైన సామ్యవాద సంస్థ స్థాపనకుగాని, అవినీతి నిర్మూలనమునకుగాని వీలులేదు" అని కూడా మాజీమంత్రి అన్నారు.

ఆహార విధానం

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆహార విధానం 'చాలా దుష్టంగా వుందని' శ్రీ రే ఆరోపణచేస్తూవుండగా ముఖ్యమంత్రి డాక్టరు రాయ్ కటువుగా "మీ ఆరోపణలకు సమాధానం చెప్తాను" అని అన్నారు.

'మీరు నిజం చెప్పాలని ఆశిస్తున్నాను' అని వెంటనే రే సమాధానం ఇచ్చారు.

"నేను చేస్తున్న ఆరోపణలను నిష్పక్షపాతమైన సంఘంద్వారా విచారణ జరిపించవర్చని" శ్రీ రే సవాలుచేశారు.

సభలో పోలీసు ఉద్యోగి

"కాంగ్రెసు శాసనసభాపక్షంనుండి కేవలం రాజీనామాచేసి మరల ఎన్నికలకు నిలబడతాను. అయితే మంత్రివర్గంపైన విశ్వాసరాహిత్య తీర్మానంపై చర్చ జరుగనున్నందున మార్చి 27 వరకు రాజీనామాఇవ్వటంలేదు. నామీద ఏమైనా ఆరోపణలువుంటే వానికి సంజాయిషీ చెప్పుకు సేందుకుగాను అంతవరకువుండదలచాను" అని శ్రీ రే చెప్పారు.

శ్రీ రే ప్రకటన వినవటానికి ప్రేక్షకుల స్థానాలన్నీ నిండిపోయాయి. బయట అనేకమంది వచ్చారు.

శ్రీ రే ప్రకటన చేస్తూవుండగా ప్రతిపక్షంనాయకుడు శ్రీ జ్యోతిబాసు కూర్చున్న స్థానంలోంచి ఒక్కసారి ఉరుటున లేచి సభామందిరంలో ప్రత్యేక శాఖ పోలీసు ఉద్యోగి వున్నందుకు సభాపతికి ఆపమ్మతి తెలిపినప్పుడు సభలో ఉద్రేకం ఉద్భవించి వెళ్ళింది.

ప్రతిపక్ష సభ్యుల స్థానాలకు దగ్గరగా సభాపతి ప్రక్కన పోలీసు ఉద్యోగి నిల్చొనివున్నట్లు శ్రీ బాసు చెప్పారు.

ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ సుధీన్ రాయ్‌చౌదరి లేచి "సభామందిరంలో ప్రత్యేక పోలీసు ఉద్యోగి వుండటం సిగ్గు సిగ్గు, తలవంపుపని" అని అన్నారు.

ఈ గందరగోళంలో "పోలీసు ఉద్యోగిని ఎవరినీ చూడలేదనీ, అయితే ఎరువసభ సభ్యుడు ఒకరు వున్నట్లు చెప్పారని" సభాపతి చెప్పారు.

శ్రీ జ్యోతిబాసు మళ్ళా అదే ఆరోపణ చేయగా ఆ విషయమై కనుక్కుంటానని సభాపతి అన్నారు.

శ్రీ శిద్ధార్థ రే తన ప్రకటనను కొనసాగించేముందు పూర్వం ప్రతిపక్ష సభ్యులు కొందరిపై పోలీసు నిఘా వుండేదనీ, ఇటీవల ఆ అనుభవం శాఖా కలిగిందనీ, స్వతంత్ర బెంగాల్‌లో దేశబంధు చిత్తరంజన్‌దాసు బతికి, ప్రస్తుతం వారిమనుమడు వుంటున్న జాగాను 25 గజాలలో పోలీసు నిఘా వుండి టెలిఫోను సంభాషణలను కూడా రహస్యంగా వింటున్నారని చెప్పారు.

అప్పుడు ప్రతిపక్షం సభ్యులు "సిగ్గు సిగ్గు"అని కేకలు వేశారు.

మాజీ న్యాయశాఖ మంత్రి శ్రీ రే శాసనసభా కాంగ్రెసు పక్షమునకు, శాసనసభా సభ్యత్వానికి రాజీనామా ఇవ్వనిశ్చయించినట్లు చెప్పారు.

"నేను కాంగ్రెసు టిక్కెట్టుతో భవానీపూర్ నియోజకవర్గం నుండి ఏడు వేల ఎక్కువ ఓట్లతో గెలిచాను. కాంగ్రెసు పక్షమునుండి రాజీనామా ఇచ్చినందున సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి మరల ప్రజాభిప్రాయం తీసుకోవటం న్యాయవిధి" అని శ్రీ శిద్ధార్థ రే వ్రాతిపత్రిలో తెలిపినట్లు శ్రీ బాసు చెప్పారు.

ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ సుధీన్ రాయ్‌చౌదరి లేచి "సభామందిరంలో ప్రత్యేక పోలీసు ఉద్యోగి వుండటం సిగ్గు సిగ్గు, తలవంపుపని" అని అన్నారు.

ఈ గందరగోళంలో "పోలీసు ఉద్యోగిని ఎవరినీ చూడలేదనీ, అయితే ఎరువసభ సభ్యుడు ఒకరు వున్నట్లు చెప్పారని" సభాపతి చెప్పారు.

శ్రీ జ్యోతిబాసు మళ్ళా అదే ఆరోపణ చేయగా ఆ విషయమై కనుక్కుంటానని సభాపతి అన్నారు.

శ్రీ శిద్ధార్థ రే తన ప్రకటనను కొనసాగించేముందు పూర్వం ప్రతిపక్ష సభ్యులు కొందరిపై పోలీసు నిఘా వుండేదనీ, ఇటీవల ఆ అనుభవం శాఖా కలిగిందనీ, స్వతంత్ర బెంగాల్‌లో దేశబంధు చిత్తరంజన్‌దాసు బతికి, ప్రస్తుతం వారిమనుమడు వుంటున్న జాగాను 25 గజాలలో పోలీసు నిఘా వుండి టెలిఫోను సంభాషణలను కూడా రహస్యంగా వింటున్నారని చెప్పారు.

అప్పుడు ప్రతిపక్షం సభ్యులు "సిగ్గు సిగ్గు"అని కేకలు వేశారు.

మాజీ న్యాయశాఖ మంత్రి శ్రీ రే శాసనసభా కాంగ్రెసు పక్షమునకు, శాసనసభా సభ్యత్వానికి రాజీనామా ఇవ్వనిశ్చయించినట్లు చెప్పారు.

"నేను కాంగ్రెసు టిక్కెట్టుతో భవానీపూర్ నియోజకవర్గం నుండి ఏడు వేల ఎక్కువ ఓట్లతో గెలిచాను. కాంగ్రెసు పక్షమునుండి రాజీనామా ఇచ్చినందున సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి మరల ప్రజాభిప్రాయం తీసుకోవటం న్యాయవిధి" అని శ్రీ శిద్ధార్థ రే వ్రాతిపత్రిలో తెలిపినట్లు శ్రీ బాసు చెప్పారు.

కాంగ్రెసు పక్షమునకు ఎడ్డవాకు వ్యక్తిగతంగా ద్వేషంలేదు. వారితో పోట్లాడి నేను బయటకు పోవటంలేదు. వారి విధానాలతో నాకు సంబంధించిన పోట్లాట. ఇంగులో వ్యక్తుల ప్రసక్తి ఏమీలేదు" అని శ్రీ రే చెప్పారు.

మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

కలకత్తా, మార్చి 24: శాసన సభలోని ప్రతిపక్షం నాయకులంతా కలిసి మార్చి 27 వ మంత్రివర్గ వ్యతిరేక దినం జరపాలని ప్రజలను కోరారు. ఆ రోజునే మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానంకూడా శాసనసభలో చర్చకు వస్తుంది.

ప్రతిపక్షం నాయకులు శ్రీ జ్యోతిబాసు (కమ్యూనిస్టుపార్టీ) డాక్టరు ప్రఫుల్ల చంద్రఘోష్ (ప్రజా సోషలిస్టు) హేమంతకుమారబాసు (ఫార్వర్డు బ్లాక్) శ్రీమతి లావణ్య ప్రభఘోష్ (లోక్ సేవక సంఘం) కలిసి జారీచేసిన విజ్ఞప్తిలో మార్చి 27 వ తేదీన సమ్మెలు, సభలు జరిపి మంత్రివర్గంమీద అవిశ్వాసం ప్రకటిస్తూ తీర్మానాలు చేయాలనివుంది.

వైద్యం విషయంలో శాస్త్రీయ దృష్టి అవసరం

లోక్‌సభలో నెహ్రూ సూచన

వైద్య విధానాలన్నిటికి సహాయం చేయ ప్రభుత్వం సిద్ధమని కర్మార్కర్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 24: "ఆయుర్వేదానికి, ఆధునిక వైద్య విధానానికి సంబంధించిన వివాదం విషయంలో 'శాస్త్రీయ దృక్పథం' అవలంబించడం అవసరమని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య శాఖ పద్దులపై చర్చలో తలవని తలంపుగా పాల్గొంటూ శ్రీ నెహ్రూ పై విధంగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా చెప్పారు: "మాకు సంబంధించినంతమట్టుకు వైద్యం అంతా ఒక్కటే. ఎవరు ఏ విధానాన్ని అనుసరించి రోగులకు చికిత్స చేసినా మేము ఆక్షేపించము. కాని దేనికి అయినా చికిత్స చేయగలిగేముందు చికిత్సకుడు శాస్త్రీయ విద్య అభ్యసించితీరాలని మాత్రం మేము భావిస్తున్నాము. శరీరంలో ఏమి ఉన్నదో తెలియని వ్యక్తికి, ఈనాడు ఆధునిక శాస్త్రానికి సుపరిచితమైన అనేకవిషయాలు తెలుసుకొనని వ్యక్తికి ఏ విధానాన్ని అనుసరించి అయినా చికిత్సచేయడానికి తగిన అర్హతలేదనే మా అభిప్రాయం."

కర్మార్కర్ ప్రసంగం

వైద్యవిధానాలన్నిటికి సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ చెప్పారు. ఆయుర్వేద ఔషధం ఏమైనా మంచిదని పరిశోధన వల్ల ఋజువుఅయితే అన్ని చికిత్సాలయాలలోను దానిని ఉపయోగించడానికి ప్రభుత్వం అంగీకరిస్తుంది. కాని ఈ సందర్భంలో స్వదేశీ సిద్ధాంతాన్ని అనుసరించడానికి మాత్రం ప్రభుత్వం సిద్ధంగా లేదని శ్రీ కర్మార్కర్ సూచించారు.

"ఆధునిక శాస్త్రం సాధించిన అభివృద్ధిని మనం కాదనలేమని" కూడా శ్రీ కర్మార్కర్ చెప్పారు.

దేశీయ వైద్యవిధానాలకు ఇతోధికమైన ప్రోత్సాహం ఇవ్వాలని చర్చలో పాల్గొన్న సభ్యులు పలువురు విజ్ఞప్తి చేశారు.

ఆరోగ్యశాఖ పద్దులను లోక్‌సభ ఆమోదించినది.

ఏ ప్రణాళిక సాఫల్యమైనా ఆరోగ్యంపై ఆధారపడిఉన్నదని గుర్తించి నప్పటికి ప్రణాళిక రచనలో దానికి తగు ప్రాధాన్యం ఇవ్వలేదని డాక్టర్ సుశీలానయ్యార్ విమర్శించారు. శిశువుల చికిత్సకు పదుపాయాలు కల్పించడానికి స్వల్పమైన మొత్తం కేటాయించడంకు విచారం వెలిబుచ్చుతూ, అన్ని దశలలో విద్యార్థుల ఆరోగ్యం కొపాడే బాధ్యత అంతా ప్రభుత్వమే వహించాలని డాక్టరు నయ్యార్ విజ్ఞప్తి చేశారు.

మందులు తయారుచేసే పరిశ్రమను ప్రభుత్వం స్వాధీనపరచుకోవాలని శ్రీ సి. సందప్పన్ సూచించారు. గ్రామాలలో వైద్య సౌకర్యాలు కల్పించడంలో ఇతోధికమైన శ్రద్ధ చూపాలని శ్రీ జగదీశ్ అవస్తీ కోరారు. ఆసవాలు, అరిష్టాలపై ఎక్సైజ్ పన్ను రద్దుచేయాలని శ్రీ రాధేలాల్ వ్యాస్ విజ్ఞప్తి చేశారు. శ్రీయుతులు పి. కె. కొడియన్, రాంతీర్థ, పురుషోత్తం ఆర్. పటేల్, బి. డి. మిశ్రా, ఎన్. సదశివ్, వి. పి. నాయర్, సర్దార్ అమర్ సింగ్ సైగల్, పండిత శాకూర్ దాస్ భార్గవ, డాక్టర్ పశుపతి మండల్, డాక్టర్ ఎన్. సి. హేమంతి నిశ్వార్, పండిత బ్రజ్ నారాయణ్ బ్రజేష్ కూడా చర్చలో పాల్గొన్నారు.

చర్చకు సమాధానమిస్తూ శ్రీ కర్మార్కర్ ఇలా చెప్పారు:

"ప్రస్తుతం అమలు పరుస్తున్న మలేరియా కంట్రోలు కార్యక్రమానికి బదులుగా ప్రభుత్వం ఏప్రిల్ నుంచి మలేరియా నిర్మూలన కార్యక్రమం ప్రారంభిస్తుంది. ఈ కార్యక్రమాన్ని దేశంలో అంతటా అమలుపరచి, మలేరియా పోకకుండా చేయడానికి ఇతోధికంగా కృషి చేయడం జరుగుతుంది.

"1947 లో దేశంలో 7,55,00,000 మంది మలేరియా వ్యాధికి గురి అయ్యారు. ఈ సంఖ్య క్రమంగా తగుతూ వచ్చినది. 1955-56 లో 193 లక్షలమంది మాత్రమే మలేరియా వ్యాధికి గురి అయ్యారు.

"క్షయ వ్యాధిగ్రస్తులకు ఉన్న మంచాలసంఖ్య పెంచడానికి, కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు పరచడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నది. అయినా క్షయ వ్యాధిగ్రస్తులలో ప్రతి ఒక్కరిని ఆస్పత్రులలో కాని, శానటోరియాలలో కాని ఉంచడం సాధ్యం కాదు. గృహాలలోనే వారికి చికిత్స చేయడం అవసరం."

క్షయవ్యాధి నిర్మూలనకు స్వచ్ఛంద సంస్థలు, రామకృష్ణమిషన్, ఇతర సంస్థలు చేస్తున్న కృషిని శ్రీ కర్మార్కర్ ప్రశంసించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు: "కుటుంబ నియంత్రణ ఉద్యమం విస్తరిస్తున్నది. గ్రామాలలోనివారు కాని నగరాలలోని ప్రజలు మాత్రమే కుటుంబ నియంత్రణాన్ని హర్షిస్తారనే అభిప్రాయం తప్పు అని అనుభవరీత్యా ధృవపడినది. సర్వత్రా ప్రజలు దీనిని అంగీకరించారు.

"మందులు విషయంలో దేశం స్వయంసమృద్ధం కావాలని ప్రభుత్వం కోరుతున్నది. ఈ సందర్భంలో రచ్చనులు ఒక ప్రణాళిక తయారుచేస్తున్నారు. ఇతర దేశాలతోకూడా చర్చలు జరుగుతున్నవి."

భారత విమాన అదృశ్యం

(1 వ పేజీ తరువాయి)

నికి కూడా కొందరు అన్వేషకులను పంపించారు.

విమానం కూలింది

నిన్న నేపాల్‌లో ప్రమాదానికి గురిఅయిన డకోటా విమానాన్ని వెదకడానికి కలింగ విమానసంస్థకు చెందిన ఒక హెలికాప్టర్ విమానాన్ని, భారతీ విమానబలగానికి చెందిన ఇంకొక డకోటా విమానాన్ని పంపించడం జరిగినదని భారతీప్రభుత్వ పౌర విమాన శాఖ మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ నేడు లోక్‌సభలో విజ్ఞప్తిచేశారు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఈ విషయంలో ఇంకా పూరి అయిన సమాచారం వచ్చేదాకా వేచి ఉండడం మంచిది. అంతేగాని ధృవపడని వార్తలవాద ఆధారపడడం మంచిదికాదు. ప్రమాదానికి గురిఅయిన డకోటా విమానంలో 4 గురు విమానోద్యోగులు, 16 గురు ప్రయాణీకులు ఉన్నారు. నిన్న ఈ విమానం పడినచోటు గుర్తించలేకపోయారు. విమానం కూలిపోయినదనీ, అది పడినచోటు గుర్తించారని ఈ వేళ ఉదయం వర్తమానం చేరింది. అయితే విమానం సరిగా ఎక్కడఉన్నదో ఇంకా తెలియలేదు. ఈ విమానం ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించాడనీ, 7 గురి సంగతి తెలియ లేదనీ ధృవపడని వార్తలు చేరాయి. అయితే ఈ వార్తలు నిజంకావనిబుజువుచేసే వర్తమానం ఏదీ ఇంతవరకు చేరలేదు. ఈ డకోటా విమానం భారతీ విమానసంస్థకు సంబంధించినది. అయితే భారతీ విమానసంస్థకు సంబంధించిన మరి ఒక విమాన సంస్థకు దీనిని కిరాయికి ఇచ్చారు. ఈ విమానంలో ప్రయాణంచేసే ప్రయాణీకుల పేరు లింతవరకు తెలియలేదు" అన్నారు శ్రీ హుమయూన్ కబీర్.

ఉపాధ్యాయుల వేతనాలు

(1వ పేజీ తరువాయి)

లోని ప్రభుత్వ ముద్రణాలయంలో అచ్చవుతున్నవి. వాటిని ప్రభుత్వమే ప్రచురించి, సహకార సంఘాలున్న పాఠశాలల్లోని విద్యార్థులకు వాటి ద్వారా సప్లయి చేయిస్తుంది. అటువంటి సహకార సంఘాలు లేని పాఠశాలల విద్యార్థులకు పాఠశాలల డెప్యూటీఇన్‌స్పెక్టర్లద్వారా ప్రభుత్వం సప్లయి చేయిస్తుంది.

ప్రభుత్వ పాఠ్యగ్రంథాల ముద్రణాలయం

హైదరాబాదులోని మింట్ భవనంలో ఆంధ్ర ప్రదేశ్ పాఠ్యగ్రంథాల ముద్రణాలయం ఏర్పాటైంది. ఇది ప్రభుత్వ నిర్వహణలోని వ్యాపారసంస్థ దానికి కొనవలసిన యంత్రాలు పంపించవలసినదిగా అందుకు సంబంధించిన సంస్థలను కోరాము. కొన్ని యంత్రాలు వచ్చినవి. వాటిని అమర్చుతున్నారు. పాఠ్యగ్రంథాలను వ్రాసేందుకు నియమించిన రచయితల సంఘాల పనిని సమన్వయం చెయ్యడానికి, పుస్తక ప్రచురణ వ్యవహారం నిర్వహణకూ పాఠ్యగ్రంథాల ప్రచురణ జాతీయీకరణ ప్రత్యేకాధికారి నియమితులైనారు."

"1958-59 నుంచీ సాలీనా ఆంధ్ర ప్రదేశ్ పాఠశాల విద్యా అకాడమికి రు50 వేలు, సంగీత నాటక అకాడమికి రు 35 వేలు, త్వరలో ఏర్పాటు చెయ్యాలని అనుకొంటున్న లలిత కళల అకాడమికి రు 15 వేలూ మూడు సంవత్సరాలు కేటాయించాలని సంకల్పించాము. లలితకళల అకాడమీ ఏర్పాటు సంగతి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది."

విద్యాశాఖ మంత్రి శ్రీ పట్టాభి రామారావు తన ప్రసంగం ప్రారంభంలో కేంద్ర విద్యామంత్రి శ్రీ కీర్తి శేషులు మౌలానా ఆజాద్‌కు జోహారు అర్పించారు."

విద్యకు ప్రాముఖ్యం

"మన ప్రణాళికలలో విద్యకు ప్రాముఖ్యం ఇవ్వవలసిన సంగతి ప్రభుత్వానికి తెలుసు. వివిధ దశలలో విద్యాసౌకర్యాల అభివృద్ధి సంగతిని దృష్టిలో పెట్టుకుని రెండవ పంచవర్ష ప్రణాళికను తయారుచేశాము. నీటి పారుదల సౌకర్యాలు, విద్యుచ్ఛక్తి, వ్యవసాయంవంటి కొన్ని పద్దులకు ఎక్కువ మొత్తాలను కేటాయించినా విద్యకు రెండవ పంచవర్ష ప్రణాళికలో కేటాయించినదు. 1280 లక్షలూ ఏమంత తక్కువకాదు. అన్నిశాఖలూ ముఖ్యమైనవే కనుక ముందు వెనుకల శ్రేణిని నిర్ణయించుకోడం అవసరమవుతుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యవసాయాభివృద్ధికి అధిక ప్రాముఖ్యం ఇచ్చారు కనుక విద్యవంటి వాటికి అంతకంటే కొంచెం తక్కువ ప్రాముఖ్యం లభిస్తుంది. అవన్నీ మూడవ పంచవర్ష ప్రణాళికలోనూ, ఆ తరువాతి ప్రణాళికలలోనూ ఇంతకంటే అధిక ప్రాముఖ్యానికి వస్తవి. ఈ సంగతులను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలో సమం విద్యకు ఇచ్చిన ప్రాముఖ్యాన్ని పరిశీలించడం అవసరం."

"ఆంధ్రప్రదేశ్ ఏర్పడినందున, ఈ ఉభయ ప్రాంతాలలో అమలులో ఉంటూవచ్చిన శాసనాలను సమన్వయం చేసేపని జరుగుతోంది. ధనసహాయ నిబంధనలనూ, అందుకు సంబంధించిన చట్టాలనూ సమన్వయం చేసేందుకు సంఘాలను ఏర్పాటుచేశాము. ఉభయ ప్రాంతాలకూ కలిసి ఒకేఒక వెకండరీ విద్యామండలినీ, పాఠ్యగ్రంథాల నిర్ణయానికి ఒకేఒక సంఘాన్నీ ఏర్పాటు చేశాము."

గ్రంథాలయాల చట్టాలు

"ఈ ఉభయప్రాంతాలలో ఇప్పుడు అమలులో ఉంటున్న గ్రంథాలయాల చట్టాలను సమన్వయంచేసేబిల్లును శాసన సభలో ప్రతిపాదించేయోచ్చాట్లు జరుగుతున్నవి. ఉస్మానియా విశ్వవిద్యాలయం నిబంధనావళినీ, ఆంధ్రవిశ్వవిద్యాలయం, శ్రీవెంకటేశ్వర విద్యాలయం చట్టాలూ, ఒకపద్ధతిలో ఒకదానికొకటి పోలి ఉండడానికి వీలుగా—వాటిని సవరించే ప్రయత్నంజరుగుతోంది. అందుకు అవసరమైన బిల్లును త్వరలో గెజెట్‌లో ప్రచురిస్తాము. మార్చి ఆఖరుకు ఈ సమావేశం బాయిదాపడి, మళ్ళీ సమావేశమైనప్పుడు

పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు

శ్రీ చౌదరి దేవీలాల్ ఎన్నిక

పాటియాలా, మార్చి 23: మాజీ ప్రధానపార్లమెంటరీ కార్యదర్శి శ్రీ చౌధరీదేవీలాల్ ఈ వేళపంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం అధ్యక్షులుగా ఎన్నిక అయ్యారు.

శ్రీ చౌధరీలాల్‌కు 116 ఓట్లుఆయన ప్రత్యర్థి శ్రీ ప్రబోధచంద్రకు, 81 ఓట్లు వచ్చాయి. రహస్య ఓటింగు పద్ధతి ద్వారా ఈ ఎన్నిక జరిగింది. పంజాబు ముఖ్యమంత్రి శ్రీ ప్రతాపసింగ్ కైరాన్ అధ్యక్షపదవికి శ్రీ చౌధరీదేవీలాల్ పేరు ప్రతిపాదించగానే మాజీ పెప్సూ శాసన సభ అధ్యక్షులు శ్రీ రామ్‌కిషన్ దండ్ మిత్రలే తమ అభ్యర్థిత్వం ఉపసంహరించుకొన్నారు. తమ ఎన్నిక ఏకగ్రీవంగా జరగగలదనే విశ్వాసం గౌరవించినపక్షంలోనే తాము అభ్యర్థులుగా ఉండగలమని తమ అభ్యర్థిత్వం ఉపసంహరించుకొంటూ శ్రీ మిత్రలే అన్నారు.

ఎన్నిక ప్రారంభంకాగానే పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ గయాసింగురుముఖ్ సింగ్ ముఖాఫీర్ సమావేశంనించి నిష్క్రమించారు. గత 9 నిర్లినించీ అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవంగా జరుగుతున్నదనీ, అవిధంగా జరగడం తమకు ఇష్టమనీ, ఆయన అన్నారు. ఈ కారణంమీదనే ఎన్నిక ప్రారంభంకాగానే ప్రణాళికల శాఖమంత్రి డాక్టరు గోపీచంద్ భార్గవా కూడా సమావేశంనించి నిష్క్రమించారు. పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఉపాధ్యక్షులుగా శ్రీ గయాదీ సైల్ సింగ్ ఎన్నికఅయ్యారు.

సంయుక్తమహారాష్ట్ర నిర్మాణలక్ష్యం

ఐకమత్యంద్వారానే సాధ్యమనిభావే హితవు

లింగసూరు, మార్చి 28: ప్రజలలో ఐకమత్యం పెంపొందిస్తే తప్ప సంయుక్తమహారాష్ట్ర నిర్మాణంకోరకు నిరాటాలు చేసినంత మాత్రాన ఆ లక్ష్యాన్ని సాధించడం సంభవంకాదని ఆచార్య వినోబా భావే ఈరోజున మహారాష్ట్రులకు హితవుచెప్పారు. మనుషులు ఒకటికాదంటికాలం భావదృష్ట్యాకాని ఇతర విధాలుగా కాని ఐకమత్యం పెంపొందించడం సాధ్యంకాదని ఆలాంటి ప్రయత్నాలు ఓటమికి పైకారణాలు జారితీసామని ఆచార్యభావే చెప్పారు.

భావ విషయంలో విభిన్నమైన అభిప్రాయాలు కలిగినవారుసమావేశమై ఏకాభిప్రాయానికి వచ్చి ఆ సమస్య పరిష్కరించడానికి ప్రయత్నించాలని, అలాంటి ప్రయత్నాలకు తన తోడ్పాటు ఎల్లప్పుడూ లభ్యం అవుతుందని ఆచార్యభావే చెప్పారు.

రాజకోటలో గాంధి స్మారక చిహ్న నిర్మాణం

రాజకోట, మార్చి 28: రాజకోట పురపాలక సంఘం గత రాత్రి సమావేశమై, మహాత్మాగాంధీ స్మారక చిహ్నం నిర్మించడానికి ఒక లక్ష రూపాయలు మంజూరుచేస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించినది.

గాంధీజీ చిన్నతనంలో నివసించిన పురాతనమైన గృహం, కబా గాంధీ పేరుతో సమీపంగా ఈస్మారక చిహ్నం నిర్మిస్తారు.

ప్రముఖ స్మారక చిహ్నం నిర్మించే నిమిత్తం గాంధీ చౌక్‌లోను, పంగ్వా చౌక్‌లోను రాజకోట సత్యాగ్రహంతో సంబంధం ఉన్న కొన్ని భవనాలను తనకు అప్పగించమని పురపాలక సంఘం ప్రజలకు విజ్ఞప్తిచేసినది.

బెంగుళూరు, మద్రాసు, హైదరాబాద్ పిలుపు ననుసరించి రాక!



కవిరాజ్ పండిత దుర్గాదత్త శర్మ వైద్య బాపట్ల ప్రపంచ ప్రఖ్యాత "నవరత్నకల్ప" కనిపెట్టినవారు మీ వారం తీర్చుటకు నిచ్చెదరు.

బెంగుళూరు: తిరుగుప్రయాణంలో ప్రతినెల 25(సా॥ 4—7-30) మద్రాసు ఉడ్‌లాండ్ హోటల్, నెం. 8 సంపంగిటాంక్ రోడ్, ఫోన్ : 2161.

మద్రాసు: తిరుగు ప్రయాణంలో ప్రతినెల 26వతేది ఉ॥7-30నుండి12-30 సా॥4నుండి 7-30 వరకు అంబాసిడర్ హోటల్, 151 మౌంట్‌రోడ్, ఫోన్ : 84291.

హైదరాబాదు: (తిరుగుప్రయాణం) 27 వ తేది (ఉ॥9-30-12-30; సా॥ 4—7-30) తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠీరోడ్, ఫోన్: 5591.

పై వేళల గమనించి విలువైన వైద్య సలహా పొందుడు వేళలు తప్పకుండుటకు వీలు విమానంలో వెళ్లుదురు.

"నవరత్న కల్ప వాడండి"

మూత్రాలు, మాజీక్యాలు ముత్యాలు పగడాలు, వజ్రాలు, గోమేదికములు, నీలమణులువగైరా కొమ్మిది విలువగల రాళ్లు కలిసినది.

అన్నివిధములైన దీర్ఘవ్యాధులు, మొండివ్యాధులు నివారణకు, ఆరోగ్యమును చేకూర్చుటకు ఆదర్శఔషధము ఇదిఒక్కటే

అడ్రసుకు ఉచిత లిటరేచరుకు :

NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)
Grams: 'Navratna"

ఇంగ్లీషు బహిష్కార వారం

ఏప్రిల్ 6నుంచి జరపాలని లోహియా సూచన

జయపురం, మార్చి 23: వచ్చే జాతీయవారం సందర్భంలో ఏప్రిల్ 6 నించి 13 వరకు ఇంగ్లీషు బహిష్కార వారం జరపాలని సోషలిస్టు నాయకులు డాక్టరు రామమనోహర్ లోహియా పిలుపునిచ్చారు.

తమ ప్రకటనలో డాక్టరు లోహియా ఇలాగ అన్నారు.

"ప్రజలు కోరనిదే ప్రజాస్వామ్యపాలనలో ఇంగ్లీషువాడ అలవాటు తొలగించడం సాధ్యపడదని అనిపిస్తున్నది. భారతప్రభుత్వం క్రమంగా ఇంగ్లీషు భాష వాడకం తొలగించాలనే విధానం అమలుచేస్తున్నదని అనుకోవడం లేదు. అయితే ప్రస్తుతం సమస్యలాలు ప్రమాదకరమయినవి. ఈపరిస్థితులలో ప్రజలు సరిఅయిన భాషావిధానం అవలంబించి, కాయకష్టులు అవిధానం అవలంబించడంచాలా అవసరం. ఇప్పుడు ఇంగ్లీషును తొలగించడమే ప్రధాన సమస్యగాని హిందీని పాటించడం ప్రధాన సమస్యకాదు. హిందీతర ప్రాంతాలవారు హిందీ వాడడానికిష్టపడకపోతే, వారికిష్టంవచ్చినట్లు వారివారి విధానాలు నిర్ణయించుకొంటూ, తమ తమ మాతృభాషలు వాడుతూ వచ్చును. కాని హిందీతర ప్రాంతాలవారి విదేశాల నుంచికూడా ఇంగ్లీషుభాష తొలగించి తీరాలి."

భారత ప్రభుత్వం వెంటనే హిందీ అధికార భాషగా ఉపయోగించాలనీ, అప్పటినుంచీ పది సంవత్సరాల వరకు కేంద్రప్రభుత్వం గజెటెడ్ ఉద్యోగాలు, హిందీతర ప్రాంతాలవారికే ప్రత్యేకించాలనీ, కేంద్రానికీ, రాష్ట్రాలకు మధ్యవినడిచేఉత్తరప్రత్యుత్తరాలు హిందీలోనే జరపాలనీ, హిందీలో ఉత్తరప్రత్యుత్తరాలు జరపలేని రాష్ట్రాలకు కొంతకాలం వరకు తమ తమ మాతృభాషల్లోనే కేంద్రంతో ఉత్తరప్రత్యుత్తరాలు జరిపే ఏర్పాటు చెయ్యాలని శ్రీ లోహియా తమ ప్రకటనలో అన్నారు.

హిందీలో ఉత్తమ గ్రంథాలకు బహుమతులు

న్యూఢిల్లీ, మార్చి 28: 1955 జనవరి మొదలుకొని డిసెంబరు నెలాఖరు లోగా హిందీలో ప్రకటించిన ఏడు ఉత్తమ గ్రంథాలకు భారతప్రభుత్వ విద్యాశాఖ పరిశోధనశాఖ ఒక్కొక్కటి పుస్తకానికి 2 వేల రూపాయల చొప్పున బహుమతులు ఇచ్చారని నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది. హిందీతర భాషలలోనుంచి హిందీలోనికి అనువదింపబడిన 2 ఉత్తమ గ్రంథాలకు ఈ బహుమానాలలో రెండు బహుమానాలు ఇచ్చారు. వీటిలో మొదటిది జయదేవుని గీతగోవిందం హిందీ కవితలోనికి అనువదించిన శ్రీ వినయమోహన శర్మకు ఇచ్చారు. రెండవది 'స్వారకస్' అనే ఆంగ్లనవల 'ఆదిలిద్రోహి' అనేమకుటంతో హిందీలోనికి అనువదించిన అలహాబాద్ నివాసి శ్రీ అమృతరాయికి ఇచ్చారు.

పర్వత నగరాలకు రాహితీగా రైలు టికెట్లు

న్యూఢిల్లీ, మార్చి 28: లోగడ వలెనే ఈ ఏడాదికూడా ఏప్రిల్ 1వ తేదీనుంచి మూడు తిరగతులకు ఒకసారి ప్రయాణం చారీకి ఒకటిన్నర రెట్లు చెల్లించే పర్వత నగరాలకు రిటర్న్ టికెట్లు ఇవ్వడానికి రైల్వేలోర్డు నిశ్చయించినది.

ఈ రితుక కూచించిన పర్వత నగరాలకు కన్సెషన్ రిటర్న్ టికెట్లుఇస్తారు. పహాన్‌కోట, సిమ్లా, పోలన్, ధరంపూర్ (పంజాబ్), డెహ్రాడూన్, కర్‌గోదామ్, డార్జిలింగ్, కుర్సియాంగ్, షిల్లాంగ్, ఆబూరోడ్, పిపరియా, ఉదకమండలం, కూనూరు, కొడైకెనాల్‌రోడ్, కోటగిరి అవుట్ ఏజెన్సీ.

ఈ రిటర్న్ టికెట్లపై మూడు నెలలలోగా తిరుగు ప్రయాణం ముగించవచ్చు. ఆయా పర్వత నగరాలకు 150 మైళ్ళకు మించిన దూరంలో ఉన్న అన్ని స్టేషన్ల నుంచి రిటర్న్ టిక్కెట్లు ఆక్టోబరు 31 వ తేదివరకు విక్రయిస్తారు.

రష్యన్ సైనికుని అంతిమ సందేశం

మాస్కో, మార్చి 28: ద్వితీయ ప్రపంచ యుద్ధంలో మృతిచెందిన ఒక రష్యన్ సైనికుని అంతిమ సందేశం ఇన్నాళ్ళకు దొరికినదని మాస్కో రేడియో ఈరోజున ప్రకటించినది.

ఆ రష్యన్ సైనికుని పేరు ఆలెగాండర్ విక్టోగ్రడోవ్. మాస్కోకు 160 కి॥మీ॥ దూరంలో మిన్‌స్క్ హైరోడ్ మీద జర్మన్ టాంకు దాడిని ప్రతిఘటించిన 12 మంది సైనికులలో ఒకడు. తతిమ్మా అందరు మరణించారు. తాను ఒక్కడే మిగిలినట్లు ఆతడు తన సందేశంలో పేర్కొన్నాడు. తరువాత ఆతడు కూడా మృతిచెందాడు. విక్టోగ్రడోవ్ తన సందేశాన్ని ఒక తోటాలో చుట్ట చెట్టె చెట్టుపట్టక్రింద దాచి ఉంచాడు.

కాందిశీకుల పునరావాసకృషి

ఈమార్చి ఆఖరునకు 304 కోటి వ్యయం

న్యూఢిల్లీ, మార్చి 23: 1958 మార్చి నెలాఖరుకు తూర్పు, పశ్చిమ పాకిస్తానులనించి వచ్చిన నిర్వాసితుల పునరావాసంకోసం 304 కోటి రూపాయలు ఖర్చు అవుతాయని భారత ప్రభుత్వపునరావాసశాఖ తమ 1957-58 నివేదికలో తెలియజేశారు.

ఈ మొత్తంలో ప్రత్యేకంగా తూర్పు పాకిస్తానునించివచ్చిన నిర్వాసితుల పునరావాసంకోసం 128 కోట్ల 86 లక్షలు ఖర్చు అవుతాయని ఈనివేదిక తెలియజేస్తున్నది. 1958-59 లో తూర్పు పాకిస్తానునించి వచ్చే నిర్వాసితుల పునరావాసంకోసం 20 కోట్ల 85 లక్షల రూపాయలు ప్రత్యేకించారు.

పశ్చిమ పాకిస్తానునించి వచ్చే నిర్వాసితులకోసం 1958-59 లో 8 కోట్ల 21 లక్షల రూపాయలు ప్రత్యేకించారు.

1958 జనవరి నెలాఖరు వరకు నిర్వాసితులకు సమపరిహారం కింద 76 కోట్ల 4 లక్షల రూపాయలు చెల్లించారు. ఈ పరిహారంలో 44 కోటి రెండులక్షల రూపాయలు కేవలం ద్రవ్యం రూపంలో చెల్లించారు. 19 కోట్ల 88 లక్షల రూపాయలు ఆస్తుల మార్పిడిరూపంలో చెల్లించారు.

కాశ్మీర్‌లో వినోదయాత్ర

తగు సదుపాయాలకు రాష్ట్ర ప్రభుత్వ కృషి

న్యూఢిల్లీ, మార్చి 13: ఈ తరుణంలో కాశ్మీర్‌కు వచ్చే వినోదయాత్రికులకు తగు సౌకర్యాలు కల్పించటానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయనవలసి లేకుండా కృషిచేస్తున్నదని ముఖ్యమంత్రి బక్షీ గులాం మహమ్మద్ చెప్పారు.

ఎక్కువమంది వినోదయాత్రీకులను ఆకర్షించే ఉద్దేశ్యంతో, వసతి, రవాణా పదుపాయాలకు అధికంగా ఏర్పాట్లు జరిగాయని వీరన్నారు.

కాశ్మీర్‌లో మే, సెప్టెంబర్ మాసాల్లో జరిగే రెండు ఉత్సవాల పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తాయన్నారు. ఇవికాక పాంస్కృతిక ప్రదర్శనాలు, జలక్రీడలు మొదలైనవి ఏర్పాటవుతాయి.

కాశ్మీర్‌కు వచ్చే యాత్రికులకోసం పర్మిట్ విధానాన్ని రద్దుచేయడమనీ, అవసరమైతే యింకా సులభం చేసామనీ బక్షీ గులాం మహమ్మద్ వివరించారు.

ప్రజలలో రసజ్ఞత

పెంపొందించాలని మొరార్జీ సూచన

కలకత్తా, మార్చి 28: ప్రజలలో రసజ్ఞతను పెంపొందించి ఇంకా వికసించేటట్లు చేయాలని భారత ప్రభుత్వ ఆర్థిక శాఖమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

భారతీయ పరిశ్రమలో కళకు సంబంధించిన పరిమత్తు ఏర్పాటు చేసినప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ "రసజ్ఞతను శక్తి పక్రమంగా అభివృద్ధి పరచితే అసభ్యత లేకుండా చేయడం సాధ్య"మని శ్రీ దేశాయ్ చెప్పారు.

"కళను యంత్రం అనుకరించలేదు. మానవుని శక్తి సామర్థ్యాలు అనవసరంచకుండా చేయడానికి చేతిపనులకు తగు ప్రోత్సాహం ఇవ్వడం అవశ్యకం. కేవలం కళల పునరుజ్జీవనం విశాలం చాలవు. కళలను పరిశ్రమలలో, చేతిపనులలో, మానవజీవిత విశాలంలో ఉపయోగించడం అవసరం" అని కూడా శ్రీ దేశాయ్ చెప్పారు.

అధినాయక సమావేశం

కోపన స్త్రీసమాజం సూచన

ఫ్యూర్‌బరో, (ఇంగ్లండు) మార్చి 24: కోపన పత్తిడిచేసి తమ భర్తలచేత అధినాయక సమావేశం ఏర్పాటు జరిపించేటట్లు చూడవలసిందిగా కోపన స్త్రీసమాజం శ్రీమతి మాక్సిలన్, శ్రీమతి విన్‌సెంహోవర్, శ్రీమతి కృష్చేవ్‌లకు ఉత్తరాలు వ్రాసింది.

పశ్చిమజర్మనీలో అణ్వస్త్రవ్యతిరేకోద్యమం

ఫ్రాంక్‌ఫర్ట్, మార్చి 28: పశ్చిమ జర్మనీలోకి అణ్వస్త్రాలను ఎక్కడనీయరాదనే ఉద్యమాన్ని సోమవారం మాంక్రాంట్లు ప్రారంభిస్తున్నారు. ఈ ఉద్యమం సందర్భంలో దేశవ్యాప్తంగా సమ్మె జరిపించడానికి కూడా ఆలోచనలు జరుగుతున్నాయి.

ఈ ఉద్యమంలో శాస్త్రవేత్తలు కూడా పాల్గొంటున్నారు.

టాంకు దాడిలో బ్రతికినవారు ఎవరైనా ఉంటే వారు యుద్ధానంతరం తమను ఎగుకపరచుకొని, మాస్కో యుద్ధపరిశీలకుడికి రాయడానికి తోడ్పడాలని విక్టోగ్రడోవ్ దానిలో విజ్ఞప్తి చేశాడు.

కెన్యాకు స్వాతంత్ర్యం

టాంబోయ ప్రసంగం

నైరోబీ, మార్చి 23: ఆఫ్రికనులు వెంటనే స్వాతంత్ర్యం కావాలని కోరుతున్నారని కెన్యా శాసనసభ సభ్యుడు శ్రీ టాంబోయ ఒక బహిరంగసభలో మాట్లాడుతూ అన్నారు.

కెన్యాలో అధికసంఖ్యాకులైన పరిపాలనం ఏర్పడాలని అయిన ఈ సభలో నిశ్చయం చేశారు.

కెన్యాలో 60 లక్షలజనం వున్నారు. అందులో 5800000 మంది ఆఫ్రికనులు.

శ్రీ కుంచేటి పద్మనాభ శాస్త్రికి సన్మానం

గద్వాల, మార్చి 20: శాసనసభ్యులు శ్రీ కుంచేటి పద్మనాభశాస్త్రికి నిన్న కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో సన్మానం జరిగింది.

సభకు ప్రముఖ పండితులు శ్రీయుతులు ఆనంతరాఘవాచార్యులు, జయతీర్థాచార్యులు, వేంకట నరసయ్య, లక్ష్మణాచార్యులు ప్రభృతులు హాజరయ్యారు. సన్మానసంఘం తరఫున శ్రీ జి. కృష్ణమూర్తి సభికులకు స్వాగతం చెప్పి, శ్రీ పద్మనాభశాస్త్రి పాండిత్య ప్రతిభలనుగూర్చి వివరించారు.

శ్రీ పద్మనాభశాస్త్రి తమ ఉపన్యాసంలో, చతుర్విధ పురుషార్థాల పాత్రకు వేదశాస్త్రాలు చూపిన మార్గాలను తెల్పారు. వేదాలు అపౌరుషేయములనీ రామాయణంలోని శ్రీరాముడు, గీతలో పరమేశ్వరుడు శ్రీ కృష్ణుడు వేదములలోని శిక్షణాన్యులేనని, యజ్ఞయాగాదిక్రతువుల పరమార్థం సకల తరిపాలను నివారించటమేనని ఆయన చెప్పారు. శ్రీ ఆనంతరాఘవాచార్యులు కూడా ప్రసంగించారు. శ్రీ జి. కృష్ణమూర్తి శ్రీ పద్మనాభశాస్త్రికి దుస్తులు సమర్పించారు. చేనేత సహకార సంఘ కార్యకర్తలు పట్టు ఉత్తరీయం, పట్టణ రచయితలు శ్రీ॥ శ్రీ॥ గాజేపల్లి వీరరాఘవశాస్త్రి గ్రంథాలు ఇచ్చి గౌరవించారు.

నిమ్నజాతుల సముద్ధరణకు కృషి

భూములు వగైరా ఇవ్వాలని పటాస్కర్ సూచన

సాంచి, మార్చి 23: దేశంలోని అసంఖ్యాకమైన యితర జనాభాలో నిమ్నజాతులను ఒక ఆరిక స్థాయికి తీసుకొని రావటానికి, వారికి భూములు, వ్యవసాయ సౌకర్యాలుసమకూర్చాలనీ, అప్పుడే యీసమస్య పరిష్కారం అవుతుందనీ మధ్య ప్రదేశ్ గవర్నరు శ్రీ హెచ్. వి. పటాస్కర్ చెప్పారు.

వారిలో ఎవరో కొద్ది మందికి, విద్య ఉద్యోగాలు యివ్వటంద్వారా, కొన్ని ప్రత్యేక సదుపాయాలు కల్పించినంతమాత్రంచేత మొత్తం పరిస్థితి చక్కబడదని, భారత దళిత జాతులసేవక సంఘం ఏర్పాటు చేసిన నిమ్నజాతి కార్మికుల గోష్ఠికి ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ పటాస్కర్ తెలియజేశారు.

ఈ మొత్తం సమస్యను సమగ్రంగా కాకుండా అందులోని ఆర్థిక విషయాన్ని మాత్రం ప్రజలంతా పరిశీలించటం అవసరమనీ, ప్రధానమైన ఈ అంశాన్ని సాంఘిక మత విషయాలతో కలగాపులగం చేయటంవల్ల ప్రజల్లో విభేదాలు, ఉద్రేకాలను రెచ్చగొట్టటం తప్ప, ఎవరికీ ప్రయోజనం ఉండదనీ వీరన్నారు.

బౌద్ధమతాన్ని, హిందూమతము అనేదానినుంచి ప్రత్యేకంగా భావించే పిలుపు లేదని శ్రీ పటాస్కర్ తెలిపారు.

రాష్ట్రప్రభుత్వ సిబ్బంది జీతాలు

కేంద్రం తోడ్పడాలని అభ్యర్థన

కాకినాడ, మార్చి 20: కేంద్రరాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీతభత్యాలలో ఉన్న తేడాలను తొలగించటానికి రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఆర్థిక సహాయం చెయ్యాలని నిన్న ఇక్కడ జరిగిన నాన్ గజెటెడ్ ఉద్యోగుల సభ విజ్ఞప్తి చేసింది.

జిల్లా, పట్టణ నాన్ గజెటెడ్ ఉద్యోగి సంఘాలు సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఈ సభకు న్యాయవాది శ్రీ యం. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. దాదాపు 1000 మంది ఉద్యోగులు హాజరయ్యారు.

శ్రీ కృష్ణారావు తమ ఉపన్యాసంలో రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీతాల విషయమై విచారణ జరిపేందుకు వేతన నిర్ణయ సంఘాన్ని నియమించగలమని ముఖ్య మంత్రి చాలా కాలం క్రితమే మాట ఇచ్చారనీ, కాని ఇంతవరకూ ఆ సంఘం ఏర్పాటుకాలేదనీ అన్నారు. దక్షిణ రాష్ట్రాల నాన్ గజెటెడ్ ఉద్యోగుల ప్రతినిధులు గత ఆక్టోబరు మాసంలో ప్రధాని శ్రీ నెహ్రూను సందర్శించినప్పుడు కేంద్ర ప్రభుత్వం నియమించిన ద్వితీయ వేతన నిర్ణయ సంఘానికి రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సేవా పరిస్థితులను కూడా నివేదించటానికి సుముఖత వెల్లడించారనీ, కానీ ఈ నాటి వరకూ ఏలాంటి ప్రకటన చేయలేదనీ ఆయన చెప్పారు. ఈ పరిస్థితులలో ఉద్యోగులు నిరసన వారాన్ని పాటించవలసివచ్చిందని వివరించారు. శ్రీయుతులు డి. శ్రీరామమూర్తి, ఎం. వి. శాస్త్రి, ఏ భాగ్యతులు కూడా ప్రసంగించారు. (స్వ. వి.)

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే మండలం

ఏర్పాటు చేయవలసినదిగా మళ్లీ కోరుతామని మంత్రి హామీ

హైదరాబాదు, మార్చి 25: ఆంధ్రప్రదేశ్ అంతటికీ కలిపి ప్రత్యేక రైల్వే మండలం ఏర్పాటుచేయవలసినదిగా రైల్వేశాఖకు మళ్ళీ విజ్ఞప్తి చేస్తామని సివిల్ పనుల పద్దుపై జరిగిన చర్చకు సమాధానంగా శాసనసభలో రహదార్లు శాఖమంత్రి శ్రీ మందుముల నరసింగరావు నిన్న హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా రైల్వే మండలాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం నచ్చచెప్ప లేకపోయినదంటూ ఈ పద్దుకు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఒక కోతి తీర్మానం తెచ్చారు. రైల్వే శాఖకు ఈ సంగతిని నచ్చచెప్పేందుకు అవసరమైన దంతా చేస్తానని మంత్రి హామీ ఇస్తే తన కోతి తీర్మానాన్ని ఉపసంహరించుకుంటానని శ్రీ గోపాలకృష్ణయ్య అనగా పెద్ద వివరించినట్లు మంత్రి శ్రీ మందుముల నరసింగరావు హామీ ఇచ్చారు. ఆ తరువాత సభ అనుమతితో కోతి తీర్మానాన్ని శ్రీ గోపాలకృష్ణయ్య ఉపసంహరించుకున్నారు.

కొత్త రైలు మార్గాలు అసాధ్యమట

రెండవపంచవర్ష ప్రణాళికాకాలంలో నాగార్జున సాగరం - సింగరేణి బొగ్గగనుల మధ్యగానీ, కోతిగూడెం నుంచి విశాఖపట్టణానికి గానీ కొత్త రైలు మార్గాలను వేసే ఆలోచనే లేదనీ - వ్యాయం కాదనీ తన ప్రసంగంలో మంత్రి శ్రీ మందుముల నరసింగరావు వివరించారు. ఈ రెండు రైలు మార్గాలనూ వేయించవలసిన అవసరాన్ని హైదరాబాదు ప్రభుత్వమూ, ఆంధ్ర ప్రభుత్వమూ కేంద్రానికివివరించినవి. ఒక ప్రాంతంలో పరిశ్రమలఅభివృద్ధికారణంగా అత్యవసరమని తోస్తేప్పుడో తప్ప రైలు మార్గాలను వేయించే సంగతిని ఆలోచించబోమని కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పింది.

సభాపాదం లేకుండా చేస్తున్న ఖర్చులు

మంత్రి ప్రసంగిస్తూండగా ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య కలిపించుకుని వాస్తవానికి సభ ఆమోదించవలసిన కొన్ని ఖర్చులను అవసర ఖర్చుల నిధిలో చేర్చుతున్నారన్నారు. అందుకు ఉదాహరణగా రాజధానిలో గవర్నరు రాజభవనం మరమ్మతు ఖర్చులను చెప్పారు.

"దీనిని ఛార్జిడ్ ఖర్చుగా చూపించరాదని పదే పదే చెప్పాము. రాష్ట్రపతి ఉత్తరువుకు వ్యతిరేకంగా దీనిని ఛార్జిడ్ ఖర్చుగా చూపించారు. దీనికి కారణం ఏమిటో అని అడుగుతున్నాను." అని అన్నారు శ్రీ సుందరయ్య.

ముఖ్యమంత్రి: ప్రతి సంవత్సరమూ మామూలుగా చేసే మరమ్మతుల కోసం నిర్దేశించిన మొత్తాలను "ఛార్జిడ్ గా" చేసి చూపిస్తున్నాము. భవనాలను విస్తృతం చెయ్యడానికి చేసే ఖర్చు ప్రతియేడూ వచ్చేదికాదు. దీనికి మాత్రం...

శ్రీ సుందరయ్య: కిందటి సంవత్సరం బడ్జెట్‌లో ఈ ఖర్చును ఛార్జిడ్ గానే చూపించారు.

ముఖ్యమంత్రి: కిందటి సంవత్సరం ఖర్చేమీ చెయ్యలేదు.

శ్రీ సుందరయ్య: కొంత ఖర్చు పెట్టారు. కొంత ఈ సంవత్సరం ఖర్చు పెడుతున్నారు. ఇది "ఛార్జిడ్" ఖర్చు కాదు. అందుకే నేను కోతి తీర్మానం పంపిస్తే సభాపతి అంగీకరించారు.

చర్చ కొంతసేపు జరిగిన తరువాత సభాపతి శ్రీ కాళేశ్వరరావు ఇట్లా చెప్పారు. "గవర్నరు తోటాఖర్చులు "ఛార్జిబుల్" ఖర్చుల క్రిందకే వస్తవి. గవర్నరు పదవికి సంబంధించిన యితర ఖర్చులు అనే వాటిలోకి ఇవి వస్తవా రావా అనే దానిపైనే అంతా ఆధారపడి ఉన్నది."

చర్చకు మంత్రి సమాధానం చెప్పిన తరువాత పద్దు ఖర్చును సభ ఆమోదించింది.

జిలాబోర్డుల రోడ్లు

జిల్లాబోర్డుల నిర్వహణలోని రోడ్లను అందులవారీగా ప్రభుత్వం తన నిర్వహణలోకి తీసుకొంటున్నదనీ, ఇంకా 2000 మైళ్ళ రోడ్లను తీసుకోవలసి ఉన్నదనీ మంత్రి వివరం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ అంతటికీ ప్రత్యేక రైల్వే మండలము ఏర్పాటు చేయడం సాధ్యం కాకపోతే కేంద్ర రైల్వే ప్రధాన కార్యాలయాన్నిగానీ, లేదా ఆ రైల్వేశాఖ కార్యాలయాలలో కొన్నింటిని హైదరాబాదుకు తరలించ వలసినదిగా కేంద్ర ప్రభుత్వానికి సూచించామని కూడా మంత్రి చెప్పారు.

నేర నిరోధకచట్టం సలహా మండలి

హైదరాబాదు, మార్చి 24: నేర నిరోధక చట్టం ప్రకారం ప్రభుత్వం నిర్బంధంలో వుంచే వ్యక్తుల సంగతి సందర్భాలను సమీక్షించేందుకు యీ నెలలు - సమావేశాలు

కృష్ణా జిల్లా ఉపాధ్యాయ సంఘపరిషత్తు కార్యవర్గ సమావేశం ఈ నెల 30 వ తేదీనాడు జరుగుతుందని కార్యదర్శి శ్రీ వి. రామచంద్రరావు ప్రకటిస్తున్నారు.

కృష్ణా జిల్లాలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల సంఘ ఆస్థాన ఏప్రిల్ ఆఖరువారంలో బందరులో సభ జరుగుతుంది. విద్యావిషయిక ప్రదర్శన ఏర్పాటు చేస్తారు.

చోడే అప్పారావు ఇంటర్‌మీడియట్ కాలేజీ, జమ్మాపురం, కాకినాడ. 22-3-58 లగాయతు 31-3-58 వరకు పదవ తరగతి ఉత్తీర్ణులకు మాపు కార్యక్రమం పై ఆవరణములో Demonstration జరుపబడును. గాన ఈ పరిశ్రమలో ఆసక్తి కలవారు వచ్చి చూడవలయునని కోరుచున్నాము.

అధికముగా పండించి రెండు కార్యముల సాధించండి

అధికంగా పండించి, మన దేశపు ఆహార ధాన్యాల దిగుమతి చేసి కొనేందుకు ఖర్చు అయ్యే ధనమును పొదుపు చేయండి.

యంత్రాలపై ఆధారపడి, పారిశ్రమిక పట్టణాలు కాకండి. ఇవే ప్రస్తుత "నినాదం" ప్రజాభిప్రాయం. పల్లె సీమలు, పట్టణాలలో గ్రామీణ వ్యాపారి, తన వస్తువులను అమ్మి వర్తకస్థితిగా మన్నవి.

THE INDIAN BANK LTD. GOLDEN JUBILEE 1957

ది ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్,

హెడ్ ఆఫీసు: కార్నర్ బీచ్ రోడ్, మద్రాసు-1.
సెక్రటరీ
డి. పి. పార్థసారథి.

ప్రపంచ మంతటా అన్ని ప్రాంతాలలోను కరస్పాండెంట్లు గలరు.

Grams: "BRAHMAPODI" Post Box No. 3 Phone: 2061

వాడకానికి అయ్యే ఖర్చు నీమీ లేదు!

రాత రాబిన్‌హుడ్

తయారుచేసినవారు: సెన్-రాలే

SRC—46 TS

ఆరోగ్యమునందు ప్రీతిగలవారు, ఎల్లప్పుడూ

లైఫ్‌బాయ్‌తో స్నానముచేయుదురు

గృహమంతా పరిమళించుచూ వారందరూ, పిల్లలుగాని, పెద్దవారుగాని మనోల్లాసంగావుండువారే నిజంగా ఆనందయుతమైన గృహము. ఆరోగ్యవంతులనుండియే మనోల్లాసము వెలువడును. ఎటులైనా, మురికి ఆరోగ్యానికి విరుద్ధము. మనమెంత జాగ్రత్తగానున్నప్పటికీ మురికినుండి తప్పించుకోలేము - మురికిలో వ్యాధికారక క్రిములుండును. లైఫ్‌బాయ్ సబ్బు మురికియందలి ఆ క్రిములను కడిగివేసి మీ ఆరోగ్యమును కాపాడును.

ప్రతిరోజూ లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానముచేసి మురికిలోని క్రిములనుండి మీ ఆరోగ్యమును కాపాడుకోండి. అది మిమ్మల్ని ఎంతో హాయిగానుంచును!

L 273-X 52 TL

లండన్‌లోని హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారిచే తయారు చేయబడినది.